జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

రంగారెడ్డి | బుధవారం 10 డిసెంబర్ 2025 | సంపుటి : 15 | సంచిక : 281 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జిలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు 9440231967, 7989694528




# ప్రతి జిల్లాలో మాక్ అసెంబ్లీ


- ప్రభుత్వంతో చర్చిస్తామన్న మంత్రి కందుల దుర్గేష్
- డిసెంబర్ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ అమరావతి బాలోత్సవం విజయవంతం అవ్వాలని
- నిత్యం తరగతి గదిలో సిలబస్, పరీక్షలు, మార్కులు ఇలా ఒత్తిడితో ఉండే విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అంశాల్లో వారి ప్రతిభను పరీక్షించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం మంచి నిర్ణయం

**విజయవాడ**

ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మాక్ అసెంబ్లీ జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరిగిన 'అమరావతి బాలోత్సవం'లో సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వ, నత్య, నాట్య, డ్రాయింగ్ - మిగతా3లో

# రెవెన్యూ సేవలు మరింత సులభతరం

- రిజిస్ట్రేషన్ల శాఖ రెవెన్యూ లక్ష్యం రూ.10,169 కోట్లు
- 10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం వెంటనే ఇవ్వాలి
- 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలి
- రెవెన్యూ శాఖ సమీక్షలో సీఎం చంద్రబాబు అధికారులకు ఆదేశం



**అమరావతి**

రాష్ట్రంలో రెవెన్యూ సేవలు మరింత సులభతరం కావాలని, చిక్కుముడులు లేకుండా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలు సహా అన్నింటా రియల్ టైమ్‌లో ఆటో మ్యుటేషన్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటోమ్యుటేషన్ జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని స్పష్టం చేశారు. దీనిపై ప్రతీనెలా సమీక్షిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. సచివాలయంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. పీజీఆర్ఎస్‌లో మ్యుటేషన్, పట్టాదారు పాస్ పుస్తకాలకు - మిగతా3లో



# 'ఈసీ'ని కేంద్రం కబ్జా చేసింది

- ఆరెస్సెస్ ఆధిపత్యం చెలాయిస్తోంది
- ఆరెస్సెస్ వాదులకు సమానత్వంపై నమ్మకం లేదు
- దేశంలోని వైవిధ్యాన్ని నాశనం చేస్తున్నారు
- లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై జరిగిన రాహుల్ గాంధీ కీలక వ్యాఖ్యలు



# అమిత్ షా వర్సెస్ ఖర్గే

- వందేమాతరంపై రాజ్యసభలో మాటల యుద్ధం
- పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో వందే మాతరంపై చర్చ
- వందే మాతరం ప్రభావం ఒక్క రాష్ట్రానికే పరిమితం కాదు!
- దేశభక్తి భావనకు ప్రతీక, జాతీయ సంస్కృతి, జాతీయ స్ఫూర్తిని ప్రతిబింబించే అమర సృజన
- "ఈ రోజు కూడా సరిహద్దుల్లో దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసే సైనికుల చివరి మాట వందే మాతరమే"

# ఎస్ఐఆర్ ప్రక్రియ ప్రతి రాష్ట్రంలో కొనసాగాల్సిందే



- బెంగాల్‌లో బీఎల్ఓలకు బెదిరింపులు... ఎస్ఐఆర్‌పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- అధికారులకు బెదిరింపులు రావడాన్ని తీవ్రంగా పరిగణించిన సుప్రీంకోర్టు
- బీఎల్ఓలు ఒత్తిడికి గురైతే వారి స్థానంలో వేరే వారిని తీసుకోవడం వంటి మార్గాలు చూడాలని సూచన

# మిమ్మల్ని నిరాశపరిచాం... క్షమాపణలు కోరుతున్నా

- ఎక్స్ వేదికగా వీడియోను విడుదల చేసిన సీఈవో
- సర్వీసుల రద్దు కొనసాగుతున్నప్పటికీ పరిస్థితులు గాడిన పడుతున్నాయని వెల్లడి
- సంక్షోభం కారణంగా వేలాదిమంది ప్రయాణాలు కొనసాగించలేకపోయారని ఆవేదన



# సోనియా గాంధీకి ఢిల్లీ కోర్టు నోటీసులు

- 1983లో భారత పౌరసత్వం పొందడానికి మూడేండ్ల ముందే అంటే 1980లో సోనియా గాంధీ ఓటు హక్కు
- మోసం, ఫోర్జరీ ద్వారా ఓటు హక్కు పొందిందని ఆమెపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కోరుతూ పిటిషన్



# స్క్రబ్ టైఫస్‌పై ప్రత్యేక టాస్క్‌ఫోర్స్

- కట్టడికి సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు
- స్క్రబ్ టైఫస్ వ్యాప్తిపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి
- అధ్యయనం కోసం జాతీయ స్థాయి నిపుణులతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటుకు సీఎం ఆదేశం
- రాష్ట్రంలో 1,592 స్క్రబ్ టైఫస్ కేసులు, చిత్తూరులో అత్యధికం
- సీజనల్ వ్యాధులు 48 శాతం తగ్గుముఖం పట్టాయని తెలిపిన అధికారులు
- అపరిశుభ్రతే అసలు జబ్బని, ప్రజల్లో చైతన్యం పెంచాలని సీఎం సూచన



**అమరావతి**

రాష్ట్రంలో ఆందోళన కలిగిస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధి నియంత్రణకు, దానిపై సమగ్ర అధ్యయనం చేసేందుకు జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారులను ఆదేశించారు. అపరిశుభ్రతే అనేక వ్యాధులకు మూలకారణమని, ప్రజల్లో పరిశుభ్రతపై విస్తృత చైతన్యం తీసుకురావడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించవచ్చని ఆయన స్పష్టం చేశారు. మంగళవారం సచివాలయంలో వైద్యారోగ్య శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పలు కీలక సూచనలు చేశారు. రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి తీవ్రతపై అధికారులు ముఖ్యమంత్రికి వివరాలు అందించారు. - మిగతా3లో




# నిబంధనలు జనజీవితాలకు భారంగా కాకూడదు

- కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలి
- మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదు
- ఎన్‌డీఏ కూటమి ఎంపీల సమావేశంలో ప్రధాని మోదీ కీలక వ్యాఖ్యలు

# రాష్ట్రంలో పరిపాలనను మరింత వేగవంతం

- ఏపీకి 8 మంది ఐఏఎస్‌ల కేటాయింపు
- ఏపీకి 8 మంది కొత్త ఐఏఎస్ అధికారుల కేటాయింపు
- కొత్త జాబితాలో తెలుగు రాష్ట్రాల నుంచి నలుగురు అధికారులు
- ఏపీకి చెందిన ఇద్దరు అధికారులకు ఇతర క్యాడర్ల కేటాయింపు
- రాష్ట్ర పరిపాలనను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం




**అమరావతి**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిపాలనను బలోపేతం చేసే దిశగా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. 2024 బ్యాచ్‌కు చెందిన 8 మంది ఐఏఎస్ అధికారులను ఆంధ్రప్రదేశ్ క్యాడర్‌కు కేటాయిస్తూ కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి అధికారికంగా లేఖ ద్వారా సమాచారం అందించింది. దేశవ్యాప్తంగా ఈ బ్యాచ్‌లో మొత్తం 179 మంది ఐఏఎస్‌లుగా ఎంపిక - మిగతా3లో

# ప్రతి జిల్లాలో మాక్ అసెంబ్లీకి చర్యలు

-మొదటిపేజీ తరువాయి

పోటీలను స్వయంగా పరిశీలించారు. కాంతార, భరతమాత, రాణి రుద్రమదేవి, రైతు వేషంలోని చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులను ఉత్సాహపరిచేలా ప్రసంగించారు. ఈ సందర్భంగా వేలాది మంది విద్యార్థులతో అమరావతి బాలోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా బాలోత్సవ కార్యక్రమాలకు ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందించేందుకు వారధిగా పని చేస్తానని మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. 'మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం"అనే నినాదంతో ఈ ఏడాది అమరావతి బాలోత్సవం.. 8వ పిల్లల పండుగ నిర్వహించడం శుభ పరిణామమన్నారు. డిసెంబర్ 9 నుండి 11వ తేదీ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ అమరావతి బాలోత్సవం విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. అమరావతి బాలోత్సవం అద్భుత కార్యక్రమమని, ఇందులో పాల్గొనడం తన అదష్టంగా భావిస్తున్నాను అన్నారు. పిల్లల ఆకాంక్షలకు ఆంక్షలు విధిస్తున్న ప్రస్తుత పరిస్థితుల్లో చిన్నారుల్లో సజనాత్మకత, వ్యక్తిత్వ వికాసానికి, విద్యా ప్రగతికి, విద్యార్థుల్లో ప్రతిభా పాటవాలను వెలికితీసేందుకు, నైతికత పెంపొందించేందుకు బాలోత్సవాలు దోహదపడుతాయని తెలిపారు. నిత్యం తరగతి గదిలో సిలబస్, పరీక్షలు, మార్కులు ఇలా ఒత్తిడితో ఉండే విద్యార్థులకు చదువుతో పాటు ఇతర అంశాల్లో వారి ప్రతిభను పరీక్షించేందుకు ఇలాంటి వేడుకలు నిర్వహించడం మంచి నిర్ణయం అని పేర్కొన్నారు. వారి శక్తి సామర్థ్యాలు, ప్రతిభను పరీక్షించే వేదికగా బాలోత్సవ వేడుకలు నిలుస్తాయనడంలో అతిశయోక్తి లేదన్నారు. విజేతలుగా నిలవడం ముఖ్యం కాదు ముందు ప్రయత్నం చేయడం ముఖ్యమని ఈ సందర్భంగా అకడమిక్, కల్చరల్ అంశాల్లో పాల్గొన్న విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కేవలం చదువొక్కటే కాదు ఆటపాటల్లో సైతం విద్యార్థులు పాల్గొనాలని, అప్పుడే తమలో నిగూఢంగా దాగున్న శక్తిసామర్థ్యాలు బయటపడతాయన్నారు. పిల్లల అభిరుచులు తెలుసుకొని తదనుగుణంగా ఉపాధ్యాయులు సైతం తమ బోధనా శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. పిల్లల్లోని ఆసక్తిని



తల్లిదండ్రులు గుర్తించి ప్రోత్సహించాలని కోరారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ విద్యార్థులను ఒకచోట చేర్చి వారి మధ్య ఆట పాటలు నిర్వహించడం, బంద చర్చలు నిర్వహించడం వల్ల వారిలో స్నేహభావం, ఐకమత్యం, సమానత్వ విలువలు మెరుగుపడుతాయన్నారు. ప్రతి విద్యార్థికి చదువులతో పాటు కళలు, క్రీడలు, ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉంటుందని, తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దకుండా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు. విద్యార్థుల్లో పట్టుదల, తపన ఉంటే వంద శాతం విజయం సాధించవచ్చని విద్యార్థుల్లో ఉత్సాహం నింపారు. విద్యార్థులు లక్ష్యం వైపు పయనించాలని, విద్యతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే పరిపూర్ణమైన విద్యార్థిగా ఎదుగుతారని మంత్రి దుర్గేష్ సూచించారు. ఈ సందర్భంగా విద్యార్థుల నడవడికను, వ్యవహార శైలిని, ఆలోచన ధోరణిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు నిరంతరం గమనించాలని పేర్కొన్నారు. పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం బయట పడుతుందని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే అందరి లక్ష్యం కావాలన్నారు. ఈ సందర్భంగా బాలల హక్కుల పరిరక్షణకు పాటుపడదామని పిలుపునిచ్చారు. చాగంటి కోటేశ్వరావు లాంటి మహానుభావుడితో నైతిక విలువలపై పాఠ్యాంశాలు నేర్పిస్తుండటం గర్వించే అంశమన్నారు.. అంతేకాదు మెగా డీఎస్సీ నిర్వహించి 16,347 పోస్టులను భర్తీ చేశాం. గ్రంథాలయ వ్యవస్థను బలోపేతం చేస్తున్నామని తెలిపారు.అదే విధంగా విద్యాశాఖకు వన్నె తెచ్చే విధంగా బాలోత్సవం కార్యక్రమాలు నిర్వహించడం మంచి నిర్ణయమని, ప్రభుత్వం తరపున ప్రోత్సాహం అందే విధంగా చర్యలు తీసుకుంటామని మంత్రి దుర్గేష్ అన్నారు. దేశంలోనే విద్యా రంగాన్ని నెంబర్ వన్ గా చేయాలన్న సత్సంకల్పంతో సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పనిచేస్తున్నారని తెలిపారు. ఏ రంగంలోనైనా నాయకత్వ లక్షణాలు అంది పుచ్చుకునేలా విద్యార్థులను తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు.

# కర్నూలు చుట్టూ ఓఆర్ఆర్


**కర్నూలు :** ర్నూలు నగరంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్ పెట్టేందుకు ప్రభుత్వం రంగం సిద్ధం చేస్తోంది. భారీ వాహనాలు, బస్సులు నగరంలోకి రాకుండా బైపాస్ రోడ్డు మీదుగా మళ్లించేందుకు 17 కిలోమీటర్ల ఔటర్ రింగ్ రోడ్డు ప్లాన్ చేస్తున్నారు. దీనివల్ల కూడళ్ల వద్ద ఇబ్బందులు తగ్గి, ప్రయాణం సులభతరం అవుతుందని అధికారులు ఆశిస్తున్నారు. భవిష్యత్ అవసరా లకు తగ్గట్టుగా ఈ కర్నూలు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ప్రధాన నగరాల్లో ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. అవసరమైన చోట్ల రింగ్ రోడ్డును ప్లాన్ చేస్తోంది. ఈ మేరకు అధికారులు నివేదికలు సిద్ధం చేసే పనిలో ఉన్నారు. కర్నూలులో ట్రాఫిక్ సమస్య రోజురోజుకు తీవ్రమవుతోంది. ముఖ్యంగా కూడళ్ల వద్ద వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితిని చక్కదిద్దేందుకు అధికారులు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. భారీ వాహనాలు, బస్సులు నగరంలోకి ప్రవేశించకుండా మళ్లించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. బస్సులు, భారీ వాహనాలు నగరంలోకి రాకుండా నేరుగా బైపాస్ రోడ్డు మీదుగా వెళ్లేలా రింగ్ రోడ్డు ప్లాన్ చేస్తున్నారు. ఈ ప్రణాళికతో కూడళ్ల వద్ద వాహనదారులకు ఎదురవుతున్న ఇబ్బందులు తగ్గుతాయని భావిస్తున్నారు. ఇప్పటికే నగరపాలక సంస్థ, ఆర్అండ్బీ అధికారులు రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతున్న ప్రాంతాలను పరిశీలించారు. ఈ పనులు పూర్తయితే, నగరంలో ట్రాఫిక్ సమస్యలు కొంతవరకు తగ్గుతాయని అధికారులు తెలిపారు.కర్నూలు నగరం భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని.. అధికారులు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నారు. మాస్టర్ ప్లాన్ ప్రకారం, 200 అడుగుల వెడల్పుతో 17 కిలోమీటర్ల మేర ఈ రింగ్ రోడ్డును నిర్మించాలని ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. రింగ్ రోడ్డు ఏర్పాటు చేయాల్సిన ప్రాంతాన్ని




నగరపాలక, ఆర్అండ్బీ అధికారులు ఇప్పటికే పరిశీలించారు. మూడు నెలల్లో డీపీఆర్ తయారు చేయాలని భావిస్తున్నారు. ఈ ప్రతిపాదిత రింగ్ రోడ్డు నిర్మాణానికి గల ముఖ్య కారణం, నగరంలో పెరుగుతున్న వాహనాల రద్దీని తగ్గించడం. భవిష్యత్తులో కర్నూలు నగరం మరింత అభివృద్ధి చెందుతుందని, అందుకు అనుగుణంగా మౌలిక సదుపాయాలు మెరుగుపరచాలని అధికారులు భావిస్తున్నారు.ఈ రింగ్ రోడ్డు వల్ల నగరంలోకి ప్రవేశించే వాహనాలు నేరుగా తమ గమ్యస్థానాలకు చేరుకునే అవకాశం ఉంటుంది. దీనివల్ల నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ భారం తగ్గుతుంది. ప్రస్తుతం, రింగ్ రోడ్డు ఏర్పాటు చేయనున్న ప్రాంతంలో ఎంత ట్రాఫిక్ ఉందో అధికారులు అంచనా వేయనున్నారు. ఈ అంచనా ఆధారంగానే రింగ్ రోడ్డు డిజైన్, ఇతర సాంకేతిక అంశాలు ఖరారు చేయబడతాయి. డీపీఆర్ తయారీ పూర్తయిన తర్వాత, ప్రభుత్వానికి నిధుల కోసం ప్రతిపాదనలు పంపనున్నారు. నిధులు మంజూరైతే, రింగ్ రోడ్డు నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమవుతాయి. ఈ ప్రాజెక్ట్ పూర్తయితే, కర్నూలు నగరం మరింత సుందరంగా, సులభంగా ప్రయాణించే వీలు కలుగుతుంది.ఈ కొత్త రింగ్ రోడ్డు కల్లూరు పట్టణంలో ట్రాఫిక్ సమస్యను గణనీయంగా తగ్గిస్తుంది. వాహనాలు పట్టణంలోకి రాకుండా బయటి నుంచే వెళ్లేలా ఈ రోడ్డును నిర్మిస్తున్నారు. దీనివల్ల ప్రయాణ సమయం ఆదా అవుతుంది. లక్ష్మీపురం బైపాస్ నుంచి కోడుమూరు రోడ్డులోని పెద్దపాడు వరకు 7.2 కిలోమీటర్ల మేర మొదటి దశ నిర్మాణం ఉంటుంది. ఆ తర్వాత, పెద్దపాడు సమీపంలోని కోడుమూరు రోడ్డు నుంచి హైదరాబాద్ రహదారి అయిన ఎన్హెచ్-44 వద్ద మునగాలపాడు రోడ్డు వరకు మరో 9.9 కిలోమీటర్ల మేర రింగ్ రోడ్డును అనుసంధానం చేస్తారు. ఈ రింగ్ రోడ్డు నిర్మాణం వల్ల సూరత్ హైవేపై వెళ్లే వాహనాలు కల్లూరు పట్టణంలోకి రాకుండా, కోడుమూరు మార్గాన్ని ఉపయోగించుకునేలా అధికారులు చర్యలు తీసుకుంటారు. ఇది పట్టణంలో ట్రాఫిక్ రద్దీని తగ్గిస్తుంది.ప్రజలకు ఇబ్బంది కలగకుండా, భవనాలు లేదా ప్రైవేటు భూములు కోల్పోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. రింగ్ రోడ్డు నిర్మాణం ఎక్కువగా ప్రభుత్వ భూమిలోనే జరిగేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. ఈ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం పూర్తయితే, ప్రజలకు ప్రయాణం చాలా సులభతరం అవుతుందని, సమయం ఆదా అవుతుందని నగరపాలక కమిషనర్ పి. విశ్వనాథ పేర్కొన్నారు. ఇది పట్టణ అభివృద్ధికి కూడా దోహదపడుతుంది

# జనవరి 1 నుంచి మదనపల్లి జిల్లా...

**తిరుపతి :** ప్రజలకు మెరుగైన పరిపాలన అందించాలని ప్రభుత్వం కొత్త జిల్లాలను ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ఈ కొత్త జిల్లాల్లో పారిపాలన ప్రారంభించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. ఈ క్రమంలో కొత్తగా ఏర్పాటు చేసిన మదనపల్లె జిల్లాలో పరిపాలన షురూ చేసేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలుస్తోంది. 2026 జనవరి 1 నుంచి పరిపాలన ప్రారంభం కాబోతున్నట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ కార్యాలయాల ఎంపికపై కలెక్టర్ ప్రత్యేకంగా దృష్టి సారించినట్లు తెలుస్తోంది.ఏపీలో పాలనా వికేంద్రీకరణ, ప్రజలకు మెరుగైన పరిపాలన అందించే లక్ష్యంతో కొత్త జిల్లాలను ఏర్పాటు చేసింది కూటమి ప్రభుత్వం. కొత్త జిల్లాలకు సంబంధించి ఇటీవలే ప్రభుత్వం నోటిఫికేషన్ కూడా జారీ చేసింది. ఈ నేపథ్యంలోనే కొత్త జిల్లాల్లో పరిపాలన ప్రారంభించేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగా మదనపల్లె కేంద్రంగా కొత్తగా ఏర్పాటైన జిల్లాలో.. 2026 జనవరి 1 పరిపాలన ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు సమాచారం. ఈ మేరకు ప్రభుత్వం నుంచి ఆదేశాలు వచ్చినట్లు తెలుస్తోంది.కొత్త జిల్లాలో పారిపాలనకు సంబంధించి ఏర్పాట్లు చేయాలని ప్రభుత్వం నుంచి స్పష్టమైన సంకేతాలు అందినట్లు సమాచారం. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు ఎంపిక చేయడంపై కలెక్టర్ నిషాంత్ కుమార్ దృష్టి సారించారు. ఇప్పటికే మదనపల్లెలో ఉన్న సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని.. నూతన జిల్లా కలెక్టర్ కార్యాలయంగా ఎంపిక చేయాలని భావిస్తున్నారు. ఇటీవల ప్రారంభించిన డీఎల్డీవో కార్యాలయంలో.. సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఇక ఇతర విభాగాల కార్యాలయాల కోసం కలెక్టర్తో పాటు ఉన్నతాధికారులు కసరత్తు ముమ్మరం చేశారు.మదనపల్లెలోని బీటీ కాలేజీలో కొన్ని విభాగాలను, జీఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలను స్వాధీనం చేసుకుని ప్రభుత్వ కార్యాలయాలకు తాత్కాలికంగా వినియోగించుకోవాలని అధికారులు భావిస్తున్నారు. ఒకవేళ ఇవి సరిపోకపోతే.. ప్రైవేటు భవనాల ను అద్దెకు తీసుకునే అంశాన్ని కూడా పరిశీలిస్తున్నారు. జిల్లా కేంద్రంలో పరిపాలనకు సంబంధించి దాదాపు 60 విభాగాలుంటాయి. వీటికి తాత్కాలిక కార్యాలయాలు అవసరం. అయితే అందులో 50 శాతం



కార్యాలయాలను ప్రభుత్వ భవనాల్లోనే ఏర్పాటు చేయొచ్చనే అభిప్రాయానికి వచ్చారు అధికారులు. మిగతా కార్యాలయాలను.. ప్రైవేటు భవనాల్లో ఏర్పాటు చేయాలని భావిస్తున్నారు.మరికొన్ని రోజుల్లో కార్యాలయాలను ఎంపిక చేసి.. ఆ నివేదికను ప్రభుత్వానికి పంపించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆఫీస్ ఏర్పాటుకు భవనం ఇంకా దొరకలేదని తెలుస్తోంది. జనవరి 26న జరిగే గణతంత్ర వేడుకలు కొత్త జిల్లాలోని బీటీ కాలేజీ గ్రౌండ్లో నిర్వహించాలని అధికారులు భావిస్తున్నట్లు సమాచారం. కాగా, మదనపల్లె, తంబళ్లపల్లె, పుంగనూరు, పీలేరు నియోజకవర్గాలతో మదనపల్లె జిల్లా ఏర్పాటు అయింది. మదనపల్లె, పీలేరు రెవెన్యూ డివిజన్లు ఈ కొత్త జిల్లాలో ఉన్నాయి. కాగా, పుంగనూరు నియోజకవర్గంలో రొంపిచెర్ల మండలం మదనపల్లె జిల్లాలో ఉండనుంది. కానీ చిత్తూరు రెవెన్యూ డివిజన్ కిందికి వస్తోంది. గెజిట్ నోటిఫికేషన్లో కూడా ఇలాగే ఉంది. అందుకే ఆ మండలాన్ని పీలేరు రెవెన్యూ డివిజన్లో చేర్చాలనే డిమాండ్ వినిపిస్తోంది.

## స్క్రబ్ టైఫస్పై ప్రత్యేక టాస్క్ఫోర్స్

-మొదటిపేజీ తరువాయి

ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 1,592 స్క్రబ్ టైఫస్ కేసులు నమోదయ్యాయని, అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు ఉన్నాయని తెలిపారు. అయితే, ఈ వ్యాధి కారణంగానే మరణాలు సంభవించినట్లు ఇప్పటివరకు ఎక్కడా నిర్ధారణ కాలేదని అధికారులు స్పష్టం చేశారు. అనుమానిత మరణాలుగా నమోదైన 9 కేసులను పరిశీలించగా, ఇతర ఆరోగ్య సమస్యలు, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగానే వారు మరణించినట్లు తేలిందని వివరించారు. స్క్రబ్ టైఫస్పై ప్రజలకు అవగాహన కల్పించేందుకు విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నామని, ప్రభావిత ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలతో పరీక్షలు చేస్తున్నామని తెలిపారు. దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే కేసుల సంఖ్యలో ఆంధ్రప్రదేశ్ 8వ స్థానంలో ఉందని, తమిళనాడు, ఒడిశాలలో ఏకంగా 7 వేలకు పైగా కేసులు ఉన్నాయని అధికారులు పేర్కొన్నారు. ఈ నివేదికపై స్పందించిన ముఖ్యమంత్రి, స్క్రబ్ టైఫస్ను తేలికగా తీసుకోవద్దని హెచ్చరించారు. తక్షణమే జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ఒక టాస్క్ఫోర్స్ను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఈ బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి, వ్యాధి వ్యాప్తికి గల కారణాలను విశ్లేషించి, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని సూచించారు. ఆ నివేదిక ఆధారంగా పటిష్ఠమైన కార్యాచరణ అమలు చేయాలని దిశానిర్దేశం చేశారు.

**సీజనల్ వ్యాధులు 48 శాతం తగ్గుముఖం**

గత ఏడాదితో పోలిస్తే రాష్ట్రంలో సీజనల్ వ్యాధులు గణనీయంగా తగ్గుముఖం పట్టాయని అధికారులు సమావేశంలో వెల్లడించారు. ప్రభుత్వం చేపట్టిన ముందస్తు జాగ్రత్త చర్యలు, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రజల్లో అవగాహన పెంచడం వంటి కారణాలతో మొత్తం సీజనల్ వ్యాధులు 48 శాతం తగ్గాయని తెలిపారు. ముఖ్యంగా డెంగ్యూ కేసులు 56 శాతం, చికున్గున్యా 46.5 శాతం, మలేరియా 11 శాతం మేర తగ్గాయని వివరించారు. పరిశుభ్రతను పెంచడం ద్వారా సీజనల్ వ్యాధులను సున్నా స్థాయికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు లక్ష్యంగా నిర్దేశించారు. సమాజంలో అతిపెద్ద జబ్బు అపరిశుభ్రతేనని, దానిపై యుద్ధం ప్రకటించాలని పిలుపునిచ్చారు. ఈ సమీక్షా సమావేశంలో వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, కమిషనర్ వీరపాండ్యన్, ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవో దినేష్ కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ గిరీశా తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ సేవలు మరింత సులభతరం

-మొదటిపేజీ తరువాయి

సంబంధించి 1,97,915 ఫిర్యాదులు వచ్చాయని సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ల్యాండ్ నేచర్, క్లాసిఫికేషన్ సంబంధిత వివాదాల దరఖాస్తులు 1,00,835, రీసర్వే అనంతరం భూమి తగ్గిందని వచ్చిన పీజీఆర్ఎస్ దరఖాస్తులు 1,00,295, జాయింట్ ఎల్పీఎంలపై 2,40,479 ఫిర్యాదులు నమోదైనట్టు వివరించారు. ప్రస్తుతం 6,693 గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా, ఇంకా 10,123 గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే 2027 డిసెంబరు నాటికి రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ప్రతీ నెలా రీసర్వే పురోగతిపై నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. జాయింట్ లాండ్ పార్శెల్ మ్యాప్స్ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, భూమి వివరాలు డేటా బేస్ ఆన్లైన్లో ఉంటే ఈసీ జారీ చేయడం సులభమవుతుందని సీఎం అన్నారు. అలాగే 22ఏ జాబితా నుంచి తొలగించాలని వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని సీఎం సూచించారు. 22ఏ ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూముల వివరాలు అన్నీ పారదర్శకంగా ఆన్లైన్లో ఉంచితే వివాదాలు తలెత్తవని సూచించారు. డిస్ప్యూటెడ్ ల్యాండ్స్గా పరిగణించడం, వాటిని తొలగించడం వంటి అధికారం ఇన్నాళ్లూ జాయింట్ కలెక్టర్కు ఉండగా... ఇకపై డిస్ప్యూటెడ్ ల్యాండ్స్ పరిష్కరించే అధికారం ఆర్డీవోలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. చుక్కల భూములను 22ఏ జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. 1999 వరకూ ప్రాథమిక సహకార సంఘాల వద్ద తాకట్టు పెట్టిన అసైన్డ్ భూములు కూడా 22ఏ జాబితా నుంచి తొలిగించాలన్నారు. బంజరు భూములు 1954 కంటే ముందు సేల్ డీడ్స్ రిజిస్టర్ ఆఫ్ హోల్డింగ్స్ను 22ఏ నుంచి తొలగించాలని చెప్పారు. మున్సిపల్ పరిధిలో ఉన్న అసైన్డ్ భూములు మంత్రుల కమిటీ సిఫార్సు మేరకు 250 చదరపు గజాల లోపు స్థలాల్ని 50 శాతం బేస్ వాల్యూతో రెగ్యులరైజ్ చేయండి. అలాగే ఆక్వా కల్చర్ చేస్తున్న అసైన్డ్ భూముల్ని సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి. అలాగే...10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కుల ధవీకరణ పత్రం వెంటనే పొందేలా కార్యాచరణ రూపొందించాలి. ఆర్టీజీఎస్తో అనుసంధానించిన సమాచారం ద్వారా ఆదాయ ధవపత్రం ఇవ్వాలి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్షంగా పెట్టుకున్నాం. మార్కెట్ విలువలతో భూమి విలువలు అప్ గ్రేడ్ చేయండి.' అని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు. గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ వరకు రెవెన్యూ శాఖకు 5,28,217 గ్రీవెన్సులు రాగా, వాటిలో 4,55,189 అంటే 86 శాతం గ్రీవెన్సులు పరిష్కారమయ్యాయని అధికారులు తెలిపారు. పరిశీలనలో మరో 73 వేల వరకు గ్రీవెన్సులు ఉన్నాయని, ఎవరైనా అర్జీల పరిష్కారంపై అసంతప్తి వ్యక్తం చేస్తే... ఆ ఫిర్యాదులను తిరిగి ఓపెన్ చేస్తున్నట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 22ఏ జాబితా నుంచి తమ భూముల వివరాలు తప్పించాలని కోరుతూ 6,846 దరఖాస్తులు దాఖలు కాగా... ఎక్స్ సర్వీస్మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954 కంటే ముందు అసైన్డ్ భూములు కలిగిన వాళ్ల భూములు మాత్రం 22ఏ నుంచి తొలిగించనున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో పరిపాలనను మరింత వేగవంతం

-మొదటిపేజీ తరువాయి

కాగా, వారిలో 8 మందిని ఏపీకి కేటాయించారు. రాష్ట్రంలో పరిపాలనను మరింత వేగవంతం చేసి, ప్రభుత్వ కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసేందుకు ఈ కొత్త అధికారులు దోహదపడనున్నారు. త్వరలోనే వీరంతా రాష్ట్ర ప్రభుత్వంలో విధుల్లో చేరనున్నారు. ఏపీ క్యాడర్కు కేటాయించిన వారిలో తెలుగు రాష్ట్రాలకు చెందిన వారు కూడా ఉన్నారు. బన్నా వెంకటేశ్, ఏఆర్ పవన్ తేజ (ఆంధ్రప్రదేశ్), కె. ఆదిత్య శర్మ, చింతకింది శ్రవణ్ కుమార్ రెడ్డి (తెలంగాణ)లకు ఏపీ క్యాడర్ లభించింది. వీరితో పాటు హరి ఓం పాండియా (రాజస్థాన్), నమ్రతా అగర్వాల్ (హరియాణా), ప్రియ (ఢిల్లీ), సుయష్ కుమార్ (ఉత్తరప్రదేశ్) కూడా ఏపీకి రానున్నారు. అదే సమయంలో, ఆంధ్రప్రదేశ్కు చెందిన ఇద్దరు అధికారులను ఇతర క్యాడర్లకు కేటాయించినట్లు డీవోపీటీ తన లేఖలో స్పష్టం చేసింది. చెన్నంరెడ్డి శివగణేష్రెడ్డిని ఏజీఎంయూటీ (అరుణాచల్ ప్రదేశ్, గోవా, మిజోరం, కేంద్ర పాలిత ప్రాంతాలు) క్యాడర్కు, పి.సురేశ్ ను తెలంగాణ క్యాడర్కు కేటాయించారు.

## కిలారీ కిం... కర్తవ్యం..

**గుంటూరు :** కిలారి రోశయ్య జనసేనలో చేరాక కనిపించకుండా పోయారు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు అల్లుడు కిలారి రోశయ్యకు 2019 ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్ పొన్నూరు టిక్కెట్ ఇచ్చారు. అక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. సీనియర్ నేత ధూళిపాళ్ల నరేంద్ర పై కిలారి రోశయ్య గెలవడంతో ఉమ్మారెడ్డి లెగసీని అందిపుచ్చుకుంటారని భావించారు. 2024 ఎన్నికల వరకూ కిలారి రోశయ్య వైసీపీలోనే కొనసాగారు. ధూళిపాళ్ల నరేంద్ర కు వ్యతిరేకంగా అనేక విమర్శలు చేశారు. అయితే ఆయన 2014 ఎన్నికల తర్వాత తన రాజకీయ ప్రయాణం వైసీపీలో సాఫీగా సాగే అవకాశం లేదని భావించి ఆ పార్టీకి గుడ్ బై చెప్పారు. జనసేన కండువా కప్పుకున్నారు. పవన్ కల్యాణ్ సమక్షంలో ఆయన జనసేనలో చేరారు.వ్యక్తిగత కారణాల వల్ల తాను పార్టీని వీడుతున్నట్లు నాడు జగన్ కు రాసిన లేఖలో కిలారు రోశయ్య పేర్కొన్నారు. వైసీపీ వీడి జనసేనలో చేరిన తర్వాత కిలారి రోశయ్య ఎక్కడా కనిపించడం లేదు. ఆయన పొన్నూరుకు వెళ్లినా పెద్దగా పట్టించుకునే వారు లేరు. అలాగే జనసేన స్థానిక నేతలు కూడా కిలారి రోశయ్యను దరిదాపుల్లోకి కూడా రానివ్వడం లేదు. అస్సలు పొన్నూరు జనసేన నేతలు కిలారి రోశయ్యను తమ నేతగా కూడా గుర్తించడం లేదు. కేవలం పొన్నూరు మాత్రమే కాదు.. గుంటూరు జిల్లాలోని ఏ నియోజకవర్గంలోనూ ఆయనకు జనసేన నేతగా గుర్తింపు ఇంత వరకూ దొరకలేదు. వైసీపీని వీడటానికి ప్రధాన కారణం తన మామ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లుకు శాసనమండలిలో ప్రతిపక్ష నాయకుడిగా ఇవ్వలేదని ఆయన పార్టీనివదిలి వెళ్లారని అప్పట్లో ప్రచారం జరిగింది.

# కోటి సంతకాల సేకరణకు అనూహ్య స్పందన..!

## ఉదయగిరి నియోజకవర్గం వైఎస్సార్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి...

## విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు..

## బుధవారం జిల్లా కేంద్రానికి సంతకాల సేకరణ పత్రాలు...



**ఉదయగిరి డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్) :** మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ఉదయగిరి నియోజకవర్గంలో చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్య స్పందన లభించిందని, ప్రజల మద్దతుతో సంతకాల సేకరణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందని ఉదయగిరి నియోజకవర్గం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జ్ మేకపాటి రాజగోపాల్ రెడ్డి గారు పేర్కొన్నారు.మంగళవారం ఆయన మాటాడుతూ రాష్ట్రంలో పేదలకు వైద్యం, విద్యార్థులకు వైద్యవిద్య అందించాలనే మహోన్నత సంకల్పంతో గత వైఎస్సార్సీపీ ప్రభుత్వంలో వైఎస్ జగన్ మోహన్ రెడ్డి 17 మెడికల్ కళాశాలలను రాష్ట్రంలో ఏర్పాటు చేసేలా ప్రణాళిక సిద్ధం చేశారని, వాటిలో 7 కళాశాలలు పూర్తి కాగా మిగిలినవి నిర్మాణ దశలో ఉన్నాయన్నారు. ఈ ప్రభుత్వ వైద్యశాలలు పూర్తయితే ఆ ప్రాంతంలో వైద్యంతో పాటు అన్ని విధాలుగా అభివృద్ధి చెందుతుందని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం వీటిని పీపీపీ విధానంలో ప్రైవేటికరణ చేసి తమ వాళ్లకు దోచి పెట్టాలని చూస్తోందని, ప్రైవేటికరణ చేస్తే వైద్య విద్యార్థులపై ఫీజుల భారంతో పాటు పేదలకు వైద్యం కూడా అందుబాటులోకి రాదని, దీని వల్ల అన్ని విధాలుగా నష్టపోతామని పేర్కొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా మెడికల్ కళాశాలల ప్రైవేటికరణను నిరసిస్తూ వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన కార్యక్రమాలకు ప్రజల నుండి పూర్తిస్థాయి మద్దతు లభించిందని, దీంతో కోటి సంతకాల సేకరణ ప్రతి నియోజకవర్గంలో విజయవంతమైందని పేర్కొన్నారు. పార్టీ ఆదేశాల మేరకు బుధవారం (10వతేది) వాటిని నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరి నుండి జిల్లా పార్టీ కార్యాలయానికి ప్రత్యేక వాహనం ద్వారా పంపే ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఉదయగిరి నియోజకవర్గ వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ చేసిన ముమ్మరంగా చేపట్టి విజయవంతం చేసిన నాయకులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.అదే విధంగా ఈ నెల 15వ తేది జిల్లా కేంద్రంలో భారీ ర్యాలిలు నిర్వహించి సంతకాల సేకరణ పత్రాలు జిల్లా కేంద్రాల నుంచి కేంద్ర కార్యాలయానికి పంపించే, కార్యక్రమం జరుగుతుందని, జిల్లా కేంద్రంలో జరిగే ర్యాలీ కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి అత్యధిక సంఖ్యలో వైఎస్సార్సీపీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అఖిల భారత మహాసభలను జయప్రదం చేయాలని ఆశ వర్కర్లకు పిలుపునిచ్చారు.






**ప్యాపి డిసెంబర్ 09 ప్రజా జ్యోతి:** గత మూడు సంవత్సరాల కాలంలో పోరాటాలను సమీక్షించుకొని రాబోవు కాలంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక కర్షక ఉద్యోగ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సమాయత్తం అయ్యేందుకు విశాఖపట్నంలో డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు జరిగే సిఐటియు అఖిలభారత మహాసభలలో చర్చించి భవిష్యత్ కార్యాచరణకు కార్మికులను ఉద్యోగులను ప్రజలను ఐక్యం చేయడం జరుగుతుందని కావున మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ సిఐటియు ప్యాపిలి మండల ప్రధాన కార్యదర్శి . చిన్న రహిమాన్ సహాయ కార్యదర్శి పద్మశాలి. శ్రీనివాసులు,భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్ష కార్యదర్శులు హుస్సేన్, వడ్డే శ్రీనివాసులు,%జ%. మధు మంగళవారం నాడు జలదుర్గం పిహెచ్సి సెంటర్ నందు భాగ్యలక్ష్మి అధ్యక్షతన జరిగిన సమావే శంలో వారు మాట్లాడుతూ భారత ప్రభుత్వం ప్రకటించిన కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ ను కేరళ రాష్ట్రంలో అమలు చేయబోమని కార్మిక మంత్రి మరియు కేరళ ముఖ్యమంత్రి బహిరంగంగా ప్రకటించడం సంతోషకరమని సిపిఎం నాయకత్వం లోని కేరళ రాష్ట్ర ప్రభుత్వానికి కార్మిక వర్గం తరఫున ధన్యవా దాలు తెలిపా రు.కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 12 సంవత్స రాల కాలంగా కార్మికులను నయా బానిసలుగా చేసే విధానా లను అమలు చేస్తున్నదని దానికి మన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం వంత పాడడం తప్ప కార్మికుల ప్రయోజనాలను ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు.ముఖ్యంగా బ్రిటిష్ కాలం నాటి నుండి కార్మికులు పోరాడి ప్రాణత్యాగాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాలను కాలరాసి కేవలం పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు ప్రయోజ నాలు కలిగే విధంగా చట్టాలలో మార్పులు చేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చారని అదేవిధంగా ప్రపంచ దేశాలన్నీ అమలు చేస్తున్నటువంటి 8 గంటల పని విధానాన్ని తుంగలో తొక్కి మన దేశంలో మాత్రం 13 గంటల పని విధానాన్ని అమలు చేయడానికి సిద్ధపడడం చూస్తుంటే మోడీ బాబు కార్మిక వర్గ ద్రోహులుగా చరిత్రలో నిలిచిపోతారని వారు అన్నారు.లేబర్ కోడ్ ల అమలుకు నోటిఫికేషన్ జారీ చేసిన "నవంబర్ 21 కార్మిక వర్గానికి బ్లాక్ డే" గా వారు అభివర్ణించారు. అభివృద్ధి మాటున కార్మికుల యొక్క శ్రమను అధికారికంగా పెట్టుబడిదారులకు కార్పొరేట్లకు దోచిపెట్టడం తప్ప మరొకటి కాదన్నారు.మరో ప్రక్క బిఎస్ఎన్ఎల్, రైల్వే,రక్షణ,ఎల్ఐసి, పోస్టల్,బ్యాంకులు తదితర ప్రభుత్వ రంగ సంస్థలను అధాని అంబానీలకు కారుచౌకగా అప్పజెప్పడం ఉద్యోగులకు ఉద్యోగ భద్రత లేకుండా చేయడం దుర్మార్గం అన్నారు.కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఏకపక్ష నిరంకుశ విధానాలతో కార్మికులకు ఉద్యోగులకు ప్రజలకు అనేక ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. వారు చేసే దుర్మార్గమైన విధానాలకు వ్యతిరేకంగా కార్మికులను ఉద్యోగులను ప్రజలను చైతన్యపరిచి కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు కనువిప్పు కలిగే విధంగా పోరాటాలను ఉధృతం చేస్తామని వారు అన్నారు .నాలుగవ తేదీ మహాసభల అనంతరం విశాఖపట్నంలో లక్షలాది మంది కార్మికులు ఉద్యోగులతో భారీ బహిరంగ సభ జరిపి ప్రభుత్వానికి ఒక హెచ్చరిక పంపించేలా కార్మిక వర్గం సత్తా చాటుతామన్నారు. ఈ సమావేశంలో లక్ష్మీదేవి, కృష్ణవేణి ,రామలక్ష్మి, దేవమ్మ, నాగలక్ష్మి, కవిత ,లక్ష్మీబాయి గుర్రమ్మ ,కమల ,సుబ్బలక్ష్మి, సునీత ,తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సెస్సీ విజయానికి విద్యార్థుల కృషి అవసరం

## ఎం.ఇ.ఓ ప్రసాద్ రెడ్డి



**గుడిబండ, (ప్రజా జ్యోతి) డిసెంబర్ 9 :** గుడిబండ :మండలంలోని జమ్మలబండ పంచాయతీలో ఉన్న జెడ్పీ హెచ్ హైస్కూల్‌ను ఈరోజు మండల విద్యాశాఖ అధికారి (ఎం.ఇ.ఓ) ఎం. ప్రసాద్ రెడ్డి సందర్శించారు. ఎస్సెస్సీ పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా ఈ పర్యటన జరిగింది.ఈ సందర్భంగా ఆయన పాఠశాలలో నిర్వహిస్తున్న స్టడీ హావర్స్‌ను పరిశీలించారు. విద్యార్థుల హాజరు, అధ్యయన పద్ధతులు, ఉపాధ్యాయుల పర్యవేక్షణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ "ప్రతి ఒక్కరూ స్టడీ హావర్స్‌కు తప్పనిసరిగా హాజరై, 100 శాతం ఉత్తీర్ణత లక్ష్యంగా కృషి చేయాలి" అని సూచించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుదల కోసం ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యాచరణ పాఠశాల స్థాయిలో చురుకుగా అమలవుతోందని ఎం.ఇ.ఓ తెలిపారు.

# రైతులకు అండగా కూటమి ప్రభుత్వం




**పోడూరు, డిసెంబర్ 9,ప్రజా జ్యోతి న్యూస్ (రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్).:** రాష్ట్రంలో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నంరాజు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై 55 బస్తాల పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో భాగంగా రైతులకు మంగళవారం పశువుల దానా అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వం లో రైతులను గాలికి వదిలేసి పట్టించుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అధిక ప్రాధాన్యతని ఇస్తుందని రత్నం రాజు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం లో మంత్రి రామానాయుడు కృషి వల్లనే పాడి రైతులకు ప్రభుత్వ 50 శాతం సబ్సిడీపై పశువుల దాన పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు దేవళ్ళ ప్రసాద్, పాలవలస తులసి రావు, కుక్కల సత్యనారాయణ, యెల్లమిల్లి వెంకటరావు, రైతులకు అండగా కూటమి ప్రభుత్వం..... రాష్ట్రంలో రైతులకు అండగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పాలకొల్లు ఏఎంసీ వైస్ చైర్మన్ దాసరి రత్నంరాజు అన్నారు. పోడూరు మండలం జిన్నూరు గ్రామంలో పాడి రైతులకు 50 శాతం సబ్సిడీపై 55 బస్తాల పశువుల దాణా పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత వైసిపి ప్రభుత్వం లో రైతులను గాలికి వదిలేసి పట్టించుకోలేదని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే రైతుల అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా అధిక ప్రాధాన్యతని ఇస్తుందని రత్నం రాజు తెలిపారు. పాలకొల్లు నియోజకవర్గం లో మంత్రి రామానాయుడు కృషి వల్లనే పాడి రైతులకు ప్రభుత్వ 50 శాతం సబ్సిడీపై పశువుల దాన పంపిణీ జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో దేవళ్ళ ప్రసాద్, పాలవలస తులసి రావు, కుక్కల సత్యనారాయణ, యెల్లమిల్లి వెంకటరావు, మేడిశెట్టి బుజ్జి, పెనుమత్స కాశిరాజు, వల్లూరి ప్రసాద్, గిరిగి గోపాల కృష్ణ, గుబ్బల శ్రీరామ్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారుమేడిశెట్టి బుజ్జి, పెనుమత్స కాశిరాజు, వల్లూరి ప్రసాద్, గిరిగి గోపాల కృష్ణ, గుబ్బల శ్రీరామ్ తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కలెక్టర్ ని కలసిన డోన్ ఎమ్మెల్యే కోట్ల సూర్య



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజ కుమారి గణియ ని మర్యాదపూర్వకంగా కలిసి డోన్ నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి చర్చించారు.డోన్ నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, నీటి సరఫరా, విద్యుత్ సదుపాయాలు, ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మెరుగుదలతో పాటు పలు ప్రజావసరాల సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కోరారు .అభివృద్ధికి ప్రభుత్వం అందిస్తున్న వనరులు సమర్థంగా వినియోగించబడేలా నిరంతరం పర్యవేక్షణ చేస్తామని కలెక్టర్ ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారు.

# స్థానిక వెలుగు కార్యాలయంలో "విజన్-1" శిక్షణ కార్యక్రమం




**చింతకొమ్మదిన్నె ప్రజాజ్యోతి :**స్థానిక వెలుగు కార్యాలయంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు శ్రీమతి బుస. కల్పన ఆధ్వర్యంలో మండల సమాఖ్య కార్యవర్గ సభ్యులకు "విజన్-1" పై శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి డా. రాజ్యలక్ష్మి మాట్లాడుతూ, సంఘాలు మరియు గ్రామ సంఘాలు నిర్దిష్ట లక్ష్యాలను ఏర్పరచుకుని ఆ దిశగా క్రమపద్ధతిలో ముందుకు సాగాలన్నారు. అందుబాటులో ఉన్న వనరులను సద్వినియోగం చేసుకుని సభ్యులు తమ జీవనోపాధిని మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.ప్రతి సంఘ సభ్యురాలు ప్రభుత్వ పథకాలైన పిఎంఎఫ్ఎంఇ, పిఎంఇజిపి వంటి అవకాశాలను వినియోగించుకుని మంచి వ్యాపారవేత్తగా వ్యవస్థాపకుడు ఎదగాలని ఆమె ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో ఏపీఎం వెంకటరమణ రాజు, సీసీలు, (వి.ఓ.ఎ)లు, అకౌంటెంట్ తదితరులు పాల్గొన్నారు.

# లారీ డ్రైవర్ మృతి నివాళులు అర్పించిన యూనియన్ నాయకులు



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్:** డోన్ మండల పరిధిలోని ఉడుములపాడు గ్రామానికి చెందిన యు.కృష్ణ 41 గుండెపోటుతో మృతి చెందాడు.ఆయన మృతికి డోన్ మోటార్ వర్కర్స్ యూనియన్ అధ్యక్ష కార్యదర్శులు ఏవి.భాస్కర్ రెడ్డి,టి.శివరాం సంతాపం వ్యక్తం చేశారు .మంగళవారం ఉడుములపాడు గ్రామంలోని మృతుని స్వగృహం నందు శివరాం, ఉడుములపాడు గ్రామ మాజీ సర్పంచ్ ఆదినారాయణ లారీ డ్రైవర్ భాస్కర్ తదితరులు మృతుని భౌతిక కాయానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.కుటుంబ సభ్యులను పరామర్శించారు.అనంతరం నాయకులు మాట్లాడుతూ మృతునికి భార్య ఆదిలక్ష్మి ఒక కుమారుడు ఒక కుమార్తె ఉన్నట్లు వారు తెలిపారు.అతి చిన్న వయసులో కృష్ణ గుండెపోటుకు గురై మరణించడం బాధాకరమని వారి కుటుంబానికి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు.

# హాస్పిటల్ ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కోట్ల సూర్య



**డోన్ ప్రజా జ్యోతి న్యూస్ :** డోన్ మండలం చిన్న మల్కాపురం గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని మంగళవారం ఉదయం గౌరవనీయులు డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా సందర్శించి పరిశీలించారు. ఆరోగ్య కేంద్రంలో అందిస్తున్న సేవలు, సిబ్బంది హాజరు, వైద్య సౌకర్యాల లభ్యత వంటి అంశాలను వివరంగా పరిశీలించిన ఎమ్మెల్యే, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా తగిన సూచనలు జారీ చేశారు.

# విలేజ్ విజిటింగ్ లో భాగంగా సైబర్ క్రైమ్ చట్టాల గురించి అవగాహన కార్యక్రమం




**రామాపురం డిసెంబర్ 09 ప్రజా జ్యోతి :** విలేజ్ విజిటింగ్ లో భాగంగా సైబర్ క్రైమ్ చట్టాల గురించి అవగాహన తెస్తూ రామాపురం మండలం రాచపల్లి సచివాలయం దగ్గర మీటింగ్ ప్రజలు తెలియని వ్యక్తులకు షూరిటీ ఇచ్చి మోసపోకూడదని సిఐ కొండారెడ్డి గారు మరియు రామాపురం ఎస్సై కేబీశివకుమార్ వివరించి అలానే కోడి పందేలు జూదమాడి డబ్బులు పోగొట్టుకోకూడదని ప్రజలకు చెప్పడమైనది.

# అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం చేస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి



**రామాపురం డిసెంబర్ 09 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా రామాపురం మండలం రామాపురం నందుగల హరిహరాలయం నందు శ్రీ అయ్యప్ప భక్తులకు అన్నదాన కార్యక్రమం చేసిన శ్రీ మద్దిరేవుల రమేష్ రెడ్డి గారి కుమారుడు చరణ్ రెడ్డి. అయ్యప్ప స్వామి భక్తులకు ఈరోజు అన్నదాన కార్యక్రమం చేయడం జరిగినదికార్యక్రమంలో ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దిరేవుల రమేష్ రెడ్డి మరియు మాజీ ఎంపిటిసి మద్దిరేవుల రవికుమార్ రెడ్డి . మద్దిరేవుల జగన్ రెడ్డి చరణ్ రెడ్డి వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# మండల సర్వ సభ్య సమావేశం లో పాల్గొన్న ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ..!




**జి.కొండూరు:( డిసెంబర్ 09, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరు గ్రామానికి చెందిన జి.కొండూరు మండల ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ ఆధ్వర్యంలో మండల సర్వ సభ్య సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో జి.కొండూరు మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశపు మందిరం లో పలు శాఖల అధికారులు పాల్గొని గతంలో చేసిన పనుల పై సమీక్షా నిర్వహించారు.ఈ సందర్బంగానే ఎంపీపీ వేములకొండ లక్ష్మి తిరుపతమ్మ మాట్లాడుతూ.....గతంలో చేసిన పనులకుగాను మండల పరిషత్ నిధులు 32 లక్షలు మంజూరు చెయ్యడం జరిగింది.గ్రామాల్లోన్ని సమస్యలను మా దృష్టికి తీసుకొస్తే నిధులు కేటాఇస్తామని తెలిపారు.అలాగే అధికారులు,ప్రజా ప్రతినిధులు సమన్వయం తో సమస్యలు పరిష్కారానికి కృషి చెయ్యాలని తెలిపారు..ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ రామకృష్ణ నాయక్ ,ఏం ఎంసీ చైర్మన్ నవ్య శ్రీ, ఎమ్మార్వో చాట్ల వెంకటేశ్వర్లు, వైస్ ఎంపీపీ పుప్పాల సుబ్బారావు, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీ లు, సర్పంచ్ లు, పంచాయతీ కార్యదర్సులు పాల్గొన్నారు.

# ఆదోని జిల్ల ఏర్పాటు చేయాలి

– మద్దతు తెలపాలని బిజెపి నేత గురురాజ్ దేశాయ్



**నందవరం డిసెంబర్ 09 (ప్రజాజ్యోతి ):** ఆదోని జిల్లా గా చేయాలిని నందవరం మండల బిజెపి నాయకులు దేశాయ్ గురు రాజారావు డిమాండ్ చేశారు. జిల్లా సాధన కమిటీకి వినతిపత్రం అందించారు. అదోని జిల్లా సాధన కమిటి జేఏసీ నాయకులు మరియు జిల్లా విద్యాసంఘ నాయకులు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మన ప్రాంతం అభివృద్ధి చెందడానికి ఉన్న ఎకైక మార్గం అదోని జిల్లాగా ప్రకటించటం తప్ప వేరే మార్గంలేదని తెలిపారు. మన ప్రాంతంలో వలసలు నివారించాలన్నా, నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నా కేంద్రబిందువు అదోని కాబట్టి ఆదోని జిల్లాగా ఏర్పడడానికి అన్ని సదుపాయాలు కలిగి ఉంది కాబట్టి కచ్చితంగా మా సంపూర్ణ మద్దతు అలాగే మా బిజెపి పార్టీ యెక్క మద్దతుకూడా సంపూర్ణగా ఉంటుంది అని తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ఎల్ఎల్సీ కాలువ చైర్మన్ రామన్న గౌడ్, ఆదోని జిల్లా సాధన జేఏసీ నాయకులు ఆఫ్రిది, కృష్ణ, శేఖర్, రఘు, ఉదయ్, ఖాజా, అజిత్, ఆర్యన్, బిజెపి నాయకులు కె శివ, డానియల్ మరియు సొషల్ మీడియ కన్వినర్ దండు వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

# పీలేరులోని ఏపీఐఐసీ-1 కాలనీలో గృహ నిర్మాణ పనులను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్



**పీలేరు, డిసెంబర్ 09 ప్రజా జ్యోతి :** పీలేరులోని ఏపీఐఐసీ-1 కాలనీలో జరుగుతున్న గృహనిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా హౌసింగ్ శాఖ అధికారులతో సమీక్ష జరిపి, వివిధ దశలలో ఉన్న గృహ నిర్మాణాల పై సమగ్రంగా వివరాలు సేకరించారు. హౌసింగ్ శాఖ అధికారులు జిల్లా కలెక్టర్కు గృహ నిర్మాణాల ప్రస్తుత స్థితిపై వివరిస్తూ మొత్తం ప్లాట్లు 1118 అని, మంజూరు చేసిన గృహాలు 662 అని, పూర్తి అయిన గృహాలు 144 అని మిగిలిన గృహాలు వివిధ దశలలో ఉన్నాయని కలెక్టర్కు వివరించారు.ఈ తనిఖీ లో భాగంగా జిల్లా కలెక్టర్ నిర్మాణంలో ఉన్న గృహాల లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి, దశల వారీగా నిర్మాణానికి అయ్యే ఖర్చు ముడి సరుకు లభ్యత, మేస్త్రీలు, ఎలక్ట్రీషియన్లు, ప్లంబర్ల అందుబాటు, ప్రభుత్వ నిధుల మంజూరు, అధికారుల స్పందనవంటి అంశాలపై తెలుసుకున్నారు. ఇప్పటికే గృహాలు పూర్తిచేసుకుని నివాసం ఉన్న లబ్ధిదారుల అనుభవాలు, అవసరాలు, ఖర్చుల వివరాలు గూర్చి తెలుసుకున్నారు.గృహ నిర్మాణ శాఖ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ గృహ నిర్మాణంలో సిమెంట్, ఇనుము వంటి నిర్మాణ సామగ్రి అవసరం మేరకు మరియు నాణ్యత తో వినియోగించేలా లబ్ధిదారులకు ఇంజనీరింగ్ అసిస్టెంట్లు అవగాహన కల్పించేలా చర్యలు తీసుకోవాలన్నారు. త్వరలో ప్రారంభం కానున్న ఆవాస్ ప్లస్ గృహనిర్మాణానికి అవసరమైన ఇటుకలు, సెంట్రింగ్ మెటీరియల్, ఇసుక లభ్యతను ముందుగానే నిర్ధారించాలని, భారీ స్థాయిలో గృహనిర్మాణం ఒకేసారి ప్రారంభమైనప్పుడు సమస్యలు రాకుండా ఇటుక తయారీని విస్తరించి, అవసరమైన పరిమాణంలో నిల్వలను సిద్ధం చేయాలన్నారు. నిర్మాణం పూర్తయి నివాసం ఉన్న లబ్ధిదారులకు మౌలిక వసతులను త్వరితగతిన అందించ వల సిందిగా మండల అభివృద్ధి అధికారిని ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ పీడీ రమేష్ రెడ్డి, మండల తాసిల్దార్, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు అండగా కూటమి ప్రభుత్వం






## ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్.

**జి.కొండూరు:( డిసెంబర్ 09, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** మైలవరం నియోజవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ మంగళవారం వికలాంగుల పోరాట సమితి (%ఎ.న్రా.నా%.) మరియు ది అక్షర వికలాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో పవిత్ర సంగమం రోడ్, రింగ్ సెంటర్, ఇబ్రహీంపట్నంలో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్నారు.అలాగే అంతర్జాతీ య విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని పురస్కరించుకొని ముందుగా దివ్యంగుల మధ్యన కేకును కట్ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత మాట్లాడతూ..దివ్యాంగులను అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం ప్రోత్సహిస్తున్నదని, ఇటీవల రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు విభిన్న ప్రతిభావం తులకు ఇంద్రధనుస్సు పేరుతో ఏడు వరాలు ప్రకటించారని ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాద్ తెలిపారు. అలాగే శారీరకంగా, మానసికంగా, కొన్ని పరిమితులు ఎదుర్కొంటున్న దివ్యంగుల ప్రతిభ, పట్టుదల, నిబద్ధత మాత్రం అసాధారణంగా ఉంటుందన్నారు. వారు సాధించిన విజయాలు ప్రపంచానికి స్ఫూర్తిగా నిలుసాయన్నారు. వారిని ప్రోత్సహించడం మనందరి బాధ్యత న్నారు. విభిన్న ప్రతిభావంతుల అభివృద్ధి, సంక్షేమం, రాజకీయ ఎదుగుదలను దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబు ఏడు వరాలు ప్రకటించడం జరిగిందని,ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం, స్థానిక సంస్థల్లో, కార్పొరేషన్స్- పబ్లిక్ సెక్టార్ ఎంటర్ప్రైజెస్లో కనీసం ఒక దివ్యాంగ ప్రతినిధి నామినేట్, ఆర్థిక సబ్సిడీ పథకాన్ని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీల తరహాలోనే దివ్యాంగులకు వర్తింపు, శాప్ ద్వారా అన్ని క్రీడా కార్యక్రమాలు, టాలెంట్ డెవలప్మెంట్ స్కీములు దివ్యాంగులకు అందుబాటులో ఉండేలా చర్యలు, బహుళ అంతస్తులు కలిగిన ప్రభుత్వ హౌసింగ్ ప్రాజెక్టుల్లో దివ్యాంగులకు గ్రౌండ్ ఫ్లోర్ లో కేటాయింపు, బాపట్లలో ప్రస్తుతం ఉన్న ప్రభుత్వ పాఠశాల, జూనియర్ కాలేజ్తో పాటు వినికిడి లోపం ఉన్న విద్యార్థుల కోసం ప్రత్యేక డిగ్రీ కాలేజీ ఏర్పాటు, రెసిడెన్షియల్ స్కూల్స్, కాలేజీలు, హాస్టల్స్లో చదివే దివ్యాంగ విద్యార్థులకు అదే చోట సామాజిక భద్రతా పెన్షన్ పంపిణీ, ప్రజా రాజధాని అమరావతిలో దివ్యాంగ్ భవన్ నిర్మిస్తామని సీఎం ప్రకటించారన్నారు.అలాగే కూటమి ప్రభుత్వం దివ్యాంగులకు అన్ని విధాలా అండగా నిలిచిందన్నారు. దివ్యాంగులకు మొదటిసారి రూ.30 పింఛను ఇచ్చింది అన్న ఎన్టీఆర్ గారు అన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత దివ్యాంగ పింఛన్ ను రూ.6,000 చేశారన్నారు. తీవ్ర వైకల్యం ఉంటే రూ.15,000 వరకు పింఛన్ అందిస్తున్నట్లు పేర్కొన్నారు. దేశంలో మరే రాష్ట్రంలోనూ విభిన్న ప్రతిభావంతులకు ఇంత పెద్ద మొత్తంలో పింఛను ఇవ్వడం లేదన్నారు. ఇది దివ్యంగులపై కూటమి ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. దివ్యాంగులకు మోటార్ వాహనాలను, ట్రై సైకిళ్లు, వినికిడి పరికరాలు, వీల్ చైర్లు పంపిణీ చేస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం అన్న వితరణ కార్యక్రమం ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# జి.కొండూరును వణికిస్తున్న చలి పులి...!!





## రాత్రే కాదు.. పగలూ ఇగమే...!!

**జి.కొండూరు:( డిసెంబర్ 09, ప్రజా జ్యోతి ఎన్టీఆర్ జిల్లా బ్యూరో బి.నాగేశ్వరరావు):** ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి. కొండూరులో....చలి పులి ప్రజలను వణికిస్తోంది. జి. కొండూరు మండలంలో వారం రోజులుగా చలి తీవ్రత పెరుగుతోంది. ఉష్ణోగ్రతలు రోజురోజుకు పడిపో తు న్నాయి. దీనితో ప్రజలు చలితీవ్రతను తట్టుకోలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారుడిసెంబర్ మొదటి వారంలోనే మొదలైన శీతాకాలం ఈసారి అంచనాలను మించి ప్రజలను వణికిస్తోంది.సాయంత్రం ఐదు గంటలకే చలి తన పంజా విసురుతూ వీధులన్నీ పొగమంచుతో కప్పేస్తోంది.రాత్రి పది గంటల తర్వాత అయితే బయట అడుగు పెట్టడం కష్టంగా మారింది. ఉదయం 7 గంటల వరకూ చలి దెబ్బకు చేతులు కాళ్లు నిస్సత్తువగా మారిపోతున్నాయని పలు వాహనదా రులు, గ్రామస్తులు చెబుతున్నారు. పలుచని దుప్పటులతో చలి నుంచి రక్షించుకోవడం అసాధ్యమైపోతోందని వృద్ధులు వాపోతున్నారు. “మంటలు వేసుకుని రాత్రంతా మెలకువగా కూర్చోవాల్సిందే” అన్నట్టుగా ఉండటం విశేషం..!! కొంతమంది రైతులు అలాగే ఉదయం పాఠశాలకు వెళ్లే చిన్నారులు, ఉద్యోగానికి బయల్దేరే ప్రజలు చలి దెబ్బతో వణుకుతూ ప్రయాణిస్తున్నారు.చలి తీవ్రత కారణంగా రోడ్లపై సాధారణ రద్దీ తగ్గిపోగా, వ్యాపార కేంద్రాలు కూడా తొందరగా మూత పడుతున్నాయి.అలాగే మంచు ధూళి కప్పుకున్న రహదారులు, పొగమంచులో మాయం అవుతున్న వాహన దీపాలు, హొటళ్ల ముందు వేడి టీ కప్పుల కోసం క్యూలు, అన్నీ కలిపి నిజంగా చలికాలం పులి పంజా చూపిస్తోంది అన్నట్లుగా కనిపిస్తోంది.చలి ప్రభావం రాను...రాను మరింత పెరుగుతుందని అధికారులు తెలియచేస్తున్నారు.రాత్రిపూట వృద్ధులు, చిన్నారులు జాగ్రత్తలు పాటించాలని వైద్యులు సూచిస్తున్నారు.“చలి పులి వణికిస్తోంది... కానీ వేడి మంటలు, వేడి టీలు, మరియు ముసుగు దుప్పట్లు మాత్రమే ప్రజలకు ఆధారం అవుతుండడం విశేషం...!!

# ఎమ్మెల్యే కూన రవికుమార్ దాతృత్వం

- పొందూరు కేజీబీవి విద్యార్థినికి ఎమ్మెల్యే కూన రవికుమార్ వ్యక్తిగత ఆర్థిక సహాయం
- గాయపడిన పేద విద్యార్థినికి సహాయం చేసి అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించిన ఎమ్మెల్యే కూన
- సర్జరీ అనంతరం క్షేమంగా ఇంటికి తిరిగి వెళ్లిన విద్యార్థిని
- విద్యార్థిని ఇంటికి వెళ్లి పరామర్శించిన రవికుమార్
- రూ. 50 వేలు విద్యార్థినికి అందజేత

**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ఆమదాలవలస నియోజకవర్గం ఎమ్మెల్యే , రాష్ట్ర పి.యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ మరోసారి తమ దాతృత్యాన్ని చాటుకున్నారు. ఇటీవల పొందూరు మండలం లోలుగు కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న లోలుగు గ్రామానికి చెందిన చిత్తరపు వందన అనే విద్యార్థిని పాఠశాలలో ప్రమాదవశాత్తు మెడపై నుంచి జారి పడడంతో తీవ్రంగా గాయపడి కాళ్లు విరిగిన ఘటనపై పాఠశాల అధ్యాపక బృందం,స్థానికప్రజాప్రతినిధులు నుండి సమాచారం తెలు సుకున్న ఎమ్మెల్యే రవికుమార్ ప్రత్యేక చొరవ కనబరిచారు. ప్రభుత్వం తరపున అత్యవసర వైద్య సదుపాయాలు కల్పించేలా చర్యలుతీసుకున్నారు.అవసరమైన సర్జరీలు నిర్వర్తిం చి, చికిత్స అనంతరం విద్యార్థినిని ఇంటికి క్షేమంగా తరలించా రు. అనంతరం విద్యార్థిని ఇం టికి చేరిన తరువాత ఎమ్మెల్యే స్వయంగా విద్యార్థిని ఇంటికి వెళ్లి పరామర్శిం చారు. వ్యక్తి గతంగా ముందుకొచ్చి తన సొం త డబ్బులు 50,000 రూపాయలను విద్యార్థిని వందనకి అం దజేశారు.ఎమ్మెల్యే ఆదేశాల మేరకు పొందూరు కేజీబీవీ ప్రిన్సి పాల్, సిబ్బంది ద్వారా ఈ ఆర్థిక సహాయం అందిం చా రు.ఈ సందర్భంగా విద్యార్థిని త్వరగా కోలుకోవాలని రవికు మార్ ఆశాభావం వ్యక్తం చేశారు., భవిష్యత్తులో కూడా విద్యా ర్థుల భద్రత కోసం పాఠశాలలు సిబ్బందితో మాట్లాడి తగిన జాగ్రత్తలు తీసుకుంటామని తెలి యజేశారు. ఎమ్మెల్యే చేసిన ఈ సహాయంపట్ల విద్యార్థిని తల్లి, గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.



# ఆలమూరులో గర్భిణులకు వైద్య పరీక్షలు



**రుద్రవరం డిసెంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభియాన్ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు డాక్టర్ అమర్నాథరెడ్డి, డాక్టర్ నాగశ్రీజా రెడ్డిఆరోగ్య కేంద్రం పరిధిలోని 28 మంది గర్భిణులకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. గర్భిణుల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ప్రభుత్వం చేపట్టిన ఈ కార్యక్రమంలో భాగంగా.. వారికి రక్త, బిపి, షుగర్, రక్తంలో హిమోగ్లోబిన్ శాతం, రక్త వర్గ నిర్ధారణ, హెచ్ఐవి, హెచ్‌బిఎస్ఎజి తదితర పరీక్షలను ప్రయోగశాలలో ఉచితంగా నిర్వహించారు. తల్లి, బిడ్డ క్షేమం కోసం ప్రతినెలా 9వ తేదీన నిర్వహించే ఈ వైద్య శిబిరాలను గర్భిణులు సద్వినియోగం చేసుకోవాలని వైద్య సిబ్బంది కోరారు.

# విశాఖలో జరిగే సిఐటియు జాతీయ మహాసభలు జయప్రదం చేయండి

**బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో మహాసభలు కరపత్రాల ఆవిష్కరణ.**

**బద్వేల్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్) :** మంగళవారం నాడు స్థానిక నాలుగు రోడ్ల కూడలి బిల్డింగ్ కార్మికుల అడ్డా వద్ద డిసెంబర్ 31 తేదీ నుంచి జనవరి 4 తేదీ వరకు విశాఖపట్నంలో జరిగే సిఐటియు 18వ జాతీయ మహాసభలు జయప్రదం చేయాలని ఏపీ బిల్డింగ్ఏ అదర్ కన్స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో జాతీయ మహాసభల కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ పట్టణ కన్వీనర్ యం.చిన్ని మాట్లాడుతూ 2025 డిసెంబర్ 31 తేదీ నుంచి 2026 జనవరి 4 వరకు జాతీయ మహాసభలు విశాఖపట్నంలో జరగనున్నాయన్నారు. ఈ మహాసభలకు దేశ వ్యాప్తంగా 2 వేల మంది ప్రతినిధులు, 10 దేశాలు నుంచి కార్మిక సంఘాల నాయకులు హాజరు కానున్నారన్నారన్నారు. జనవరి 4 తేదీన లక్ష మందితో బహిరంగ సభ జరగనుందని తెలిపారు. డిసెంబర్ 27 నుంచి జనవరి 2 తేదీ వరకు సాంస్కృతిక ఉత్సవాలు జరగనున్నాయని తెలిపారు. సాంస్కృతిక ఉత్సవాలకు ప్రముఖ సినీ నటులు ప్రకాశ రాజ్, సుద్దాల అశోక్ తేజ్, సింగర్ మంగ్లీ మరి కొంతమంది హాజరు కానున్నారని తెలిపారు. బద్వేలు పట్టణంలో ఉన్న భవన నిర్మాణ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జనవరి 4 తేదీన జరగనున్న బహిరంగ సభను, సాంస్కృతిక ఉత్సవాలను విజయవంతం చేయాలని కోరారు. మహాసభల్లో కార్మికులను బానిసలుగా చేసే లేబర్ కోడ్లు రద్దు కోసం, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలనీ, కనీస వేతనం నెలకు రూ.26,000/-లు ఇవ్వాలనీ, స్కీం వర్కర్లను, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్, డైలీవేజ్ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలనీ,బిల్డింగ్ సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలనీ, బిల్డింగ్ కార్మికుల పెండింగ్ క్లైమ్ లను పరిష్కరించాలని, హమాలీ, ఆటో, ప్రైవేట్ ట్రాన్స్పోర్ట్ తదితర అసంఘటిత రంగ కార్మికులందరికీ సంక్షేమ పథకాలు అమలు చేయాలనీ, విద్యా, వైద్యం ప్రభుత్వ రంగంలో కొనసాగించాలనీ, కనీస పెన్షన్ నెలకు రూ.9 వేలు ఇవ్వాలనీ, ఓపిఎస్‌ను అమలు చెయ్యాలనీ, విద్యుత్ సవరణ చట్టాన్ని రద్దు చెయ్యాలనీ మహాసభల్లో తీర్మానం చేయనున్నట్లు తెలిపారు. మహాసభలకు అన్ని వర్గాలు ప్రజలు,కార్మికులు సహాయ సహకారాలు అందించి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ నాయకులు విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




# భక్తిశ్రద్ధలతో సెమీ క్రిస్మస్ వేడుకలు




**ఆళ్లగడ్డ డిసెంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని పలు చర్చిలు రానున్న క్రిస్మస్ పండుగ సందర్భంగా ముస్తాబు అయ్యాయి. స్థానిక లింగందిన్నె రోడ్డులోనిగాస్పల్ సెంటర్ ప్రార్థన మందిరంలో మంగళవారం సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. ఏపీపీటీడీ బిలీవర్స్ కాన్ఫరెన్స్ వారి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థన కూటమిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# పదోన్నతి పై బదిలీ అయిన ఉద్యోగికి ఘన సన్మానం



**ఆళ్లగడ్డ డిసెంబర్ 09 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణంలోని ఆర్టీసీ గ్యారేజ్ లో ఆయిల్ సెక్షన్ డీసీ గా పనిచేస్తున్న కేవీ ప్రసాద్ ఎమ్మిగనూరు డిపోకు ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ గా పదోన్నతి పై బదిలీ అయిన సందర్భంగా మంగళవారం ఆర్టీసీ ఉద్యోగులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సుబ్రమణ్యం, ఎన్ ఎం యు కార్మిక సంఘ నాయకుడు కె.ఆర్ శేఖర్ మాట్లాడుతూ.. డిపోలో సుదీర్ఘకాలం పాటు ప్రసాద్ అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ముగింపుఉత్సవాల సందర్భంగా ప్రొద్దుటూరులో జరిగే జిల్లా సదస్సును జయప్రదం చేయండి




**బద్వేల్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్):** భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఈనెల 12వ తేదీన ప్రొద్దుటూరు పట్టణంలో జిల్లా స్థాయి సదస్సు జరుగుతున్నదని ఈ సదస్సుకు బద్వేల్ ప్రాంతంలోని పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్ కోరారు. మంగళవారం స్థానిక జె వి భవనం నందు జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ..... భారతదేశంలో పేదల పెన్నిధిగా పురుడు పోసుకున్న సిపిఐ ఎన్నో త్యాగాలు పోరాటాలు చేసి అనునిత్యం ప్రజల పక్షాన నిలబడుతున్న కమ్యూనిస్టు పార్టీ ఎర్రజెండా డిసెంబర్ 26 నాటికి 100 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నటువంటి తరుణంలో ఈ దేశ ఆర్థిక రాజకీయ అభివృద్ధిలో పాలకులు చేస్తున్న పాపాలను ఎండగడుతూ ప్రజా బహుళయానికి తెలిసే విధంగా ఈ సదస్సు జరుగుతున్నదని దేశంలో నరేంద్ర మోడీ అధికారం నేర్పించిన తర్వాత అన్ని వ్యవస్థలు నాశనం చేసి నేడు అర్బన్ నక్సలైట్ల పేరుతో కమ్యూనిస్టులపై కాలు దువ్వడం సరికాదని దేశ సమగ్రతకు రక్షణకు ఎంతోమంది త్యాగదనులు పోరాటం చేసి నిలబెట్టుతున్న ఎర్రజెండాను ఈ దేశంలో లేకుండా చేయాలని చూస్తే అది పగటి కలలు తప్ప మరొకటి కాదని ప్రజా వ్యతిరేక విధానాల అవలంబించే ఏ పార్టీలు ఈ దేశంలో బ్రతికి బట్టకట్టిన దాఖలాలు లేవని ప్రభుత్వాలు ఆ విధమైనటువంటి ఆలోచనతో చేస్తే వారికే ముప్పు తప్పదని మానవ శరీరంలో ఎరుపు రక్తం ఉన్నంతవరకు ఈ దేశంలో ఎర్రజెండాకు తిరిగే లేదన్నారు ఈ సదస్సుకు సిపిఐ జాతీయ కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే కే రామకృష్ణ ఉద్యమాల ముద్దుబిడ్డ వెనుకబడిన రాయలసీమ అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్న గుజ్జుల ఈశ్వరయ్య హాజరవుతున్నారని ఈ సదస్సులో ప్రతి పార్టీ సభ్యుడు ప్రజాసంఘాల నాయకులు క్రమం తప్పకుండా పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ పట్టణ కార్యదర్శి బాలు ఏరియా సహాయ కార్యదర్శిలు పివి రమణ ఇమ్మానుయేల్ పట్టణ సహాయ కార్యదర్శి కొంగూరు నాగరాజు ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ పట్టణ నాయకులు తిరుమల కొండయ్య పాల్గొన్నారు.

# ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలి -ఎంపిజే



**డిసెంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** ప్రొద్దుటూరులో ట్రాఫిక్ సమస్యను పరిష్కరించాలని మూమెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ రాయలసీమ ఇంచార్జ్ ఎండి అయూబ్ ఖాన్ ఆధ్వర్యంలో ప్రతినిధులు కోరారు. మంగళవారం వారు ఈ విషయమై ట్రాఫిక్ ఎస్సై భాస్కర్ కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మాట్లాడుతూ పట్టణంలో ట్రాఫిక్ పరిస్థితి రోజురోజుకు దిగజారుతోందని, ముఖ్యంగా బివిఎస్ థియేటర్, పాత బస్టాండ్, అన్వర్ థియేటర్ ప్రాంతాల్లో వాహనాల రద్దీ తీవ్ర ఇబ్బందులకు దారితీస్తోందని తెలిపారు. స్థానిక బివిఎస్ థియేటర్ దగ్గర భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడి వాహన దారులు ఆగిపోయే పరిస్థితి వచ్చిందన్నారు. బస్సులు ఒకేసారి స్టాండ్ వద్ద నిలిపివేయడం, బస్సుల పక్కనే ఆటోలను అడ్డం పెట్టడం కారణంగా పూర్తి రహదారి నిర్బంధమై ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అదేవిధంగా త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కూడలిలో సిగ్నల్ లేకపోవడం మదూరు రోడ్, కొర్రపాడు రోడ్, బస్టాండ్ వైపు వెళ్తున్న వాహనదారులను పూర్తిగా గందరగోళానికి గురి చేస్తోందని తెలిపారు. అన్వర్ థియేటర్ వద్ద కూడా ఎప్పుడూ ట్రాఫిక్ రద్దీ తీవ్రంగా ఉండడం ప్రజలలో ఆందోళనకు కారణమవుతోందన్నారు. ఈ సమస్యపై వెంటనే ట్రాఫిక్ పోలీసులు స్పందించాలని కోరారు. ఈ నేపథ్యంలో ట్రాఫిక్ సమస్యలను వెంటనే పరిష్కరించి మూడు కీలక సెంటర్లలో ట్రాఫిక్ కానిస్టేబుల్ విధులు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపిజే పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ భాష, నాయకులు ఎస్పీ ముక్తియార్, ఫరాన్ తదితరులు పాల్గొన్నారు.

# నాటు సారా తయారు చేస్తే ఉపేక్షించేది లేదు ఎస్సై రామకృష్ణ



**తాళ్లపూడి, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం తుపాకులగూడెం సరిహద్దు ప్రాంతాలలో రాబడిన సమాచారం మేరకు.నాటుసారా స్థావరంపై ఎస్ఐ రామకృష్ణ ఆధ్వర్యంలో మంగళవారం పోలీసులు దాడి చేశారు. సారా తయారీకి వినియోగిస్తున్న 400 లీటర్ల బెల్లపు ఊటను, డ్రమ్ములను స్వాధీనం చేసుకుని ధ్వంసం చేసినట్లు ఎస్ఐ తెలిపారు. నాటు సారా తయారుచేసిన లేదా అమ్మినా ఉపేక్షించేది లేదన్నారు. ఈ దాడుల్లో కానిస్టేబుల్ సురేష్ , ఫణి ఉన్నారు

# కడపలో పబ్లిక్ టాయిలెట్ల పరిశీలన - కమిషనర్ మనోజ్ రెడ్డి



**కడప జిల్లా ప్రజాజ్యోతి న్యూస్ :** కడప నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్. మనోజ్ రెడ్డి నగరంలోని పబ్లిక్ టాయిలెట్లను శనివారం ఇంజనీరింగ్ మరియు సానిటేషన్ విభాగం అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ పర్యటనలో భాగంగా ఆయన మహవీర్ సర్కిల్, మునిసిపల్ గ్రౌండ్, సంజన్న సర్కిల్ ప్రాంతాల్లో ఉన్న పబ్లిక్ టాయిలెట్లను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.తనిఖీ సందర్భంగా కమిషనర్ పాడై ఉన్న వస్తువులను వెంటనే తొలగించి కొత్తవాటిని అమర్చాలని ఇంజనీరింగ్ విభాగానికి ఆదేశించారు. అలాగే పబ్లిక్ టాయిలెట్ల పరిసరాలు ఎల్లప్పుడూ శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సానిటేషన్ అధికారులకు సూచించారు.ఈ పర్యటనలో మునిసిపల్ హెల్త్ ఆఫీసర్ (ఎంహెచ్ఓ) డా. రమేష్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విజయ్ కుమార్‌తో పాటు సంబంధిత సానిటేషన్, ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# 106 రోజులకు కసాపురం అంజన్న హుండీ కోటి రూపాయల ఆదాయం



**గుంతకల్లు డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** శ్రీ నెట్టికంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలో మంగళవారం హుండీలు లెక్కింపు కార్యక్రమం అనంతపురం దేవదాయ ధర్మదాయ శాఖ అసిస్టెంట్ కమీషనరు పర్యవేక్షణలో హుండీలు తెరిచి లెక్కింపు చేయగా,గత 106 రోజులకు గాను రూ. 1, 07,33,695/- ఆదాయం వచ్చియున్నది. దేవస్థానం చరిత్రలో హుండీ లెక్కుంపు ద్వారా కోటి రూపాయలు ఆదాయం రావడం ఇదే మొదటి సారి అని ఆలయ ఈవో మేడేపల్లి విజయరాజు తెలిపారు. 000. 24. 200 గ్రాముల బంగారం, వెండి 1 కిలో 450 గ్రాములు, విదేశ కరెన్సీ 13 డాలర్లు, 5 దినామ్స్ హుండీ ద్వారా వచ్చినవి. ఇట్టి హుండీ లెక్కింపు కార్యక్రమంలో డిప్యూటీ కమీషనరు మరియు దేవస్థానం కార్యనిర్వాహణ ధికారి మేడేపల్లి విజయరాజు , అనంతపురం జిల్లా అసిస్టెంట్ కమీషనరు సుధా రాణి,ఆలయ అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఓ. వెంకటేశ్వరుడు, ఆలయ సూపరిం టెండెంట్ లు వెంకటేశులు, రామ్మోహన్ రావు, ఇతర ఆలయ సిబ్బంది, స్టేట్ బ్యాంకు అఫ్ ఇండియా కసాపురం బ్రాంచ్ సిబ్బంది, పోలీసులు,గ్రామ ప్రజలు, బళ్లారి,నంద్యాల ప్రాంతాల నుండి ఆలయ సేవకులు ఈ హుండీ లెక్కింపు కార్యక్రమం లో పాల్గొన్నారు.

# గాయపడ్డ గొర్రెలకు వైద్య సేవలు:



డాక్టర్ దస్తగిరి

**శిరివెళ్ళ :- డిసెంబర్ 9- ప్రజా జ్యోతి న్యూస్ :** యర్రగుంట్ల-గ్రామం మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామాల ఎల్లమ్మపేట రాత్రి గొర్రెల మందలపై పశు వైద్య కారి దస్తగిరి తెలిపారు. ఐదు పొట్టేలు మృతిచెందగా రెండు ఆసుపత్రికి గురైనట్లు పేర్కొన్నారు. గాయపడ్డ గొర్రెలకు వైద్య సేవలు అందించి యాంటీబయోటిక్, పెయిన్ కిల్లర్ మరియు డే బిన్ వ్యాక్సిన్ సైతం ఇచ్చామని తెలిపారు. గొర్రెల యజమాని మల్లికార్జున ఇన్సూరెన్స్ చేసుకోకపోవడం వల్ల భీమా సౌకర్యం లేదని ఈ సందర్భంగా పశు వైద్య కారు లో దస్తగిరి, ప్రతాప్ స్పష్టం చేశారు.

# భారత రాజ్యాంగాన్ని కించపరిచిన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలి

- సామాజిక మాధ్యమాల ద్వారా షెడ్యూల్ కులాల వారికి బెదిరింపులు
- బెదిరింపులకు గురి చేసిన వ్యక్తిపై పిర్యాదు చేసిన దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సాకేటి నాగరాజు

**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :** భారత రాజ్యాంగాన్ని కించపరుస్తూ తప్పుడు వ్యాఖ్యలు చేసిన వ్యక్తిపై తగిన చర్యలు తీసుకోవాలని దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సాకేటి నాగరాజు డిమాండ్ చేశారు. జి సిగడాం మండలం చంద్రయ్య పేట గ్రామానికి చెందిన నక్కాన సంతోష్ అనే వ్యక్తి సామాజిక మాధ్యమం అయిన వాట్సప్ వేదికగా భారత రాజ్యాంగాన్ని కించపరుస్తూ షెడ్యూల్ కులాల వారిని బెదిరింపులకు గురి చేశాడు. తక్కువ కులం వారని , జాగ్రత్తగా ఉండకపోతే మీ తీగలు తెగుతాయి అంటూ షెడ్యూల్ కులాలకు చెందినవారిపై అనుచిత పోస్టులు పెట్టారు. దీంతో ఈ విషయం పై విచారణ జరిపి, రాజ్యాంగాన్ని దుర్భాషలాడిన సంతోష్ పై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుకుంటూ దళిత ఐక్య వేదిక జిల్లా అధ్యక్షులు సాకేటి నాగరాజు స్థానిక పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేశారు. నాగరాజు తో పాటు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శీర రాము , సతీష్ , కుమిలి రాజేష్ , పోతయ్య , చందక ఆదినారాయణ ఉన్నారు.

# మానవ హక్కుల నేర నిరోధకసంఘం అధ్యక్షుడిగా వంతల రాజు.






**అనంతగిరి మండలం. డిసెంబర్ 9. ప్రజా జ్యోతి న్యూస్.** రిపోర్టర్ శంకర్. అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరిమండల కమిటీ మానవ హక్కుల నేర నిరోధక సంఘం అధ్యక్షుడిగా వంతల రాజు నియమింపబడ్డారు. అదేవిధంగా ఉపాధ్యక్షుడిగా సోమేల సోమేస్. ట్రెజరర్ కొర్ర రాజు. జాయింట్ సెక్రెటరీ పాంగి అప్పలస్వామి. కమిటీ మెంబర్లు చిట్టం కామేష్. మోహన్ దాస్. చిట్టం సురేష్ లను నియమించారు.

# వి పి ఆర్ ఉచిత కంటి పరీక్షల కార్యక్రమంలో..మట్ల బ్రదర్స్

## ఆది దంపతుల సేవలు మరువలేని.






**ఉదయగిరి డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్) :** మండల కేంద్రమైన ఉదయగిరి గొల్లపాలెం లో ఏర్పాటుచేసిన విపిఆర్ ఉచిత నేత్ర శిబిరం కార్యక్రమంలో.. పాల్గొన్న మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి మాట్లాడుతూ....నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి కోవూరు శాసనసభ్యులు వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి తమ విపిఆర్ ట్రస్టు ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని బిపిఆర్ ట్రస్ట్ ద్వారా వికలాంగులకు సైకిళ్ళు మెట్ట ప్రాంతాలలో శ్రేష్టమైన తాగునీరు అందించిన వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మరో విన్నుత కార్యక్రమం చేపట్టడం జరిగింది రాష్ట్ర ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని విపిఆర్ ట్రస్టు ద్వారా ఉచిత కంటి పరీక్షలు ఉచిత కంటి అద్దాలు పేదలకు అందించే గొప్ప కార్యక్రమానికి ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ అన్న కృషితో ఇంత గొప్ప కార్యక్రమాన్ని ఉదయగిరి నియోజకవర్గ ప్రజలు మీద ఎమ్మెల్యే సురేష్ అన్నకి మెట్ట ప్రాంత ప్రజల మీద ఆయనకు ఉన్న ప్రేమాభిమానాలకు గుర్తుగా నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సహకారంతో ఇంత మంచి కార్యక్రమాన్ని మన నియోజకవర్గానికి తీసుకురావడం జరిగిందిని ఆమె అన్నారు అలాగే మన పౌండేషన్ అధినేత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకటరెడ్డి కూడా పేద ప్రజలను దృష్టిలో ఉంచుకొని మన ఫౌండేషన్ ద్వారా అనేకమంది పేదవారికి తన వంతు తాను సహాయ సహకారాలు అందిస్తున్నాడని ఆమె అన్నారు. ఉదయగిరి మెట్ట ప్రాంత ప్రజలను మనసులో ఉంచుకొని మెట్ట ప్రాంత ప్రజల మీద విపిఆర్ ఫౌండేషన్ అధినేత నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఇటీవల వరికుంటపాడు మండలంలోని ఉచిత కంటి వైద్య పరీక్షలు మరియు ఉచిత కంటి అద్దాల పంపిణీ కార్యక్రమం ఉదయగిరి నియోజకవర్గంలోని గ్రామీణి ప్రాంతాల ప్రజలకు కంటి సంబంధిత సమస్య లేకుండా ఆరోగ్యకరమైన జీవనానికి దోహదపడే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమం ఉదయగిరి నియోజకవర్గం లో పలు గ్రామీణీ ప్రాంతాలలో వరుసగా కార్యక్రమాలు జరుగుతున్నాయి అని ఆమె అన్నారు అందులో భాగంగా మండల కేంద్రమైన ఉదయగిలోనీ గొల్లపాలెంలో విపిఆర్ నేత్ర ఉచిత కంటి వైద్య పరీక్షలు మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ఎంతోమంది పేద ప్రజలు ఉచిత కంటి వైద్యం నిమిత్తం ఉచిత కంటి అద్దాలు నిమిత్తం వచ్చి ఈ కార్యక్రమంలో ఎంతోమంది ఉచిత అద్దాలు తీసుకున్నారు ఎంతో మంది ఉచిత కంటి వైద్య పరీక్షలు నిమిత్తం ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని ఉచిత కంటి అద్దాలు తీసుకొని ఉచిత కంటి పరీక్షలు చేయించుకొని ఇంత గొప్ప మంచి కార్యక్రమాన్ని ఏర్పాటుచేసిన మండల ఉపాధ్యక్షురాలు మట్ల శాంతిని వారు అభినందించారు ఇంత గొప్ప మంచి ఆలోచనతో మంచి కార్యక్రమాన్ని విపిఆర్ ట్రస్టు ద్వారా ఎంతోమంది బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి గా నిలిచిన నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి సతీమణి వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి నీ ఆ దేవుడు చల్లగా చూడాలని కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు వారిని దీవించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిహెచ్ బయన్న మట్ల లక్ష్మయ్య మట్ల రామయ్య సయ్యద్ జాఫర్ మొహిద్దిన్ బొజ్జ శ్రీనివాసులు యస్ కే బాబు నారాయణ అల్లూరు అంకయ్య గట్టు బోయిన కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వం పై నిప్పులు చెరిగిన ప్రొద్దుటూరు మాజీ ఎమ్మెల్యే



**డిసెంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** మాజీ ఎమ్మెల్యే వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి రాచమల్లు శివప్రసాద్ రెడ్డి మంగళవారం దొరసానిపల్లె లోని ఆయన నివాసంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ దేశంలో దేశీ విమానయానం ఇండిగో సంస్థకు అనుమతులు ఇవ్వడంతోనే ప్రజలకు ఈ దుస్థితి ఏర్పడిందన్నారు. ఇది ప్రభుత్వంలోని పెద్దలందరికి సంబంధించిన అంశమని చెప్పారు. ఇంతటి ఘోర తప్పిదానికి కారణమైన విమానయాన శాఖమంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత సంఘటనతో దేశానికి సంబంధించి మర్యాద, పరువు ప్రపంచ వ్యాప్తంగా పోయాయన్నారు. కేవలం ఇండిగో సంస్థకు 60 నుంచి 70 శాతం విమానాలను అప్పగించడం, మిగతా 30 నుంచి 40 శాతం మాత్రమే ఇతర సంస్థలకు అప్పగించడం వల్ల ఈ సంఘటన జరిగిందన్నారు. ప్రభుత్వమే విమానాలను నడిపితే ఏ సమస్య లేదని, ప్రభుత్వం నడపకుండా ప్రైవేట్ సంస్థలకు అప్పగించడం, అది కూడా ఒకే సంస్థకు ఎక్కువ శాతం అప్పగించడం వల్ల ఈ పరిస్థితి దాపురించిందన్నారు. గత పది రోజులుగా హైదరాబాద్ నుంచి ఢిల్లీ, ముంబై లాంటి ప్రాంతాలకు వెళ్లడానికి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఎయిర్ పోర్టులు ప్రొద్దుటూరు బస్టాండ్, ఎర్రగుంట్ల, రేణిగుంట రైల్వే స్టేషన్లలా మారిపోయాయని తెలిపారు. రోజుల తరబడి ఎయిర్పోర్టులలో కాపలా ఉండాల్సిన పరిస్థితి దాపురించిందన్నారు. మరో దేశంలో మరణించిన తన భర్త మృతదేహాన్ని ఇండియాకు తీసుకురావడానికి ఓ మహిళ పడిన ఆవేదనను ప్రజలంతా తిలకించారన్నారు. దిక్కుతోచని పరిస్థితిలో రెండు రోజులు శవపేటికతో ఎయిరోపోర్టులో రెండు రోజులు గడిపిందన్నారు. వ్యాపారం ద్రోహ చింతన అన్న చందాన ప్రైవేట్ సంస్థలకు అప్పగిస్తే పరిస్థితి ఇలానే ఉంటుందన్నారు. ఇండిగో సంస్థ ఇంకా 2వేల మంది పైలెట్లను అదనంగా నియమించాల్సి ఉండగా కేవలం 9 వందల మందితో నడుపుతూ కాలం నెట్టు కొస్తోందన్నారు. ఈ కారణంగానే ప్రయాణికుల ప్రాణాలకు భద్రత లేకుండా పోయిందన్నారు. కేంద్ర ప్రభు త్వం సిబ్బందిని పెం చాలని ఆదేశించినా ఇండిగో ఏమాత్రం పట్టించుకో లేదన్నా రు. రాష్ట్రంలో కూడా ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్పరం చేస్తే భవిష్యత్తులో పరిస్థితి ఇండిగో సంస్థలాగే ఉంటుందని రాచమల్లు శివప్రసాదరెడ్డి తెలిపారు. మెడికల్ కళాశాలలను ప్రైవేట్ పరం చేయొద్దని, అలా చేస్తే విద్యలో నాణ్యత ఉండదని, విద్యార్థులపై ఫీజుల భారం పడుతుందని, సరైన వైద్య సేవలు అందించలేరని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రాష్ట్ర వ్యాప్తంగా కోటి సంతకాల ఉద్యమాన్ని చేపట్టడం జరిగిందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో వైద్య సేవలు అందించాల్సి వస్తే ప్రజలు లక్షల రూపాయలు చెల్లించాల్సి ఉంటుందని, మెడికల్ సీట్లకు కోట్ల రూపాయలు వెచ్చించాల్సి ఉంటుందని తెలిపారు. ప్రొద్దుటూరు నియోజకవర్గానికి సంబంధించి ఇప్పటి వరకు లక్షా 4 వందల సంతకాలను పూర్తి చేయడం జరిగిందని, బుధవారం ఈ పుస్తకాలను ర్యాలీగా వెళ్లి జిల్లా పార్టీ కార్యాలయానికి అందజేస్తామన్నారు. వాటిని ఈనెల 15వ తేదీన అమరావతికి తీసుకెళ్లి 16, 17 తేదీల్లో అపాయింట్మెంట్తీసుకుని జగన్ గవర్నర్ను కలుస్తారన్నారు. అప్పటికైనా చంద్రబాబు బుద్ధి మారి ప్రైవేట్ మెడికల్ కాలేజీల నిర్ణయాన్ని ఉపసంహరించుకుంటారని ఆశిస్తున్నామన్నారు. ఇది ఇలా ఉండగా జాతీయ మీడియా విమానయాన శాఖకు సంబంధించిన అంశంపై అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేష్ పరిశీలిస్తున్నారని చెప్పడాన్ని రాచమల్లు ఎద్దేవా చేశారు. ఉట్టికి ఎగరలేనమ్మ స్వర్గానికి ఎగిరిన చందంగా రాష్ట్రంలో విద్యాశాఖకు సంబంధించిన సమస్యలను పరిష్కరించలేకపో వడంతో విద్యార్థులు, యాజమాన్యాలు ఇబ్బందులు పడుతున్నారన్నారు. రాష్ట్రానికి సంబంధించిన మంత్రివిమాన యాన శాఖ మంత్రి ఎలా పరిశీలిస్తారని జాతీయ మీడియా అడిగిన ప్రశ్నకు టీడీపీ అన్ని మూసుకుని కూర్చోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. పూర్వం లాల్ బహు దూర్ శాస్త్రి లాంటివారిని స్ఫూర్తిగా తీసుకుని విమానయాన శాఖలో జరిగిన నష్టానికి మంత్రి కింజారపు రామ్మోహన్నా యుడు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. వెంటనే ఈ సమస్యను సరిదిద్దాలని కోరారు. అదేవిధంగా తక్షణమే ముఖ్యమంత్రి చంద్రబాబు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గోపవరం మాజీ సర్పంచ్ కె. దేవీప్రసాదరెడ్డి, మాజీ కౌన్సిలర్ పిట్టా భద్రమ్మ, మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు మార్తల ఓబుళరెడ్డి, కోఆపరేటివ్ స్టోర్స్ అధ్యక్షురాలు గజ్జల కళావతి, మాజీ వార్డు మెంబర్ గోకుల మేరి పాల్గొన్నారు.

# మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో గెలుపు మాదే ఎమ్మెల్యే సురేంద్ర బాబు.

## వైసీపీ మాజీ ఎంపీ రంగయ్య కు షాక్.

## వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణీంద్ర.

## వైసీపీ సీనియర్ నేత జయం ఫణీంద్ర టీడీపీ లో చేరిక.

## రంగయ్య కి పోలీసులు నోటీసులు ఇస్తే తప్పించుకు తిరుగుతున్నారు.



**కళ్యాణదుర్గం ప్రతినిధి మంజునాథ్ : డిసెంబర్ 8,(ప్రజా జ్యోతి).** నేడు కళ్యాణదుర్గం పట్టణంలోని ఎమ్మెల్యే సురేంద్ర బాబు ఆధ్వర్యంలో మీడియా సమావేశాన్ని నిర్వహించడం జరిగింది. ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో భాగంగా వైసీపీ పార్టీ సమన్వయ కర్త మాజీ ఎంపీ తలారి రంగయ్యకి మరో షాక్ తగిలింది. మున్సిపల్ వైస్ చైర్మన్ జయం ఫణీంద్ర నేడు వైసీపీ పార్టీకి రాజీనామా చేసిన ఫణీంద్ర. ఎమ్మెల్యే సురేంద్ర బాబు సమక్షంలో తెలుగుదేశం పార్టీ కండువా కప్పుకున్న జయం ఫణీంద్ర. మీడియా సమావేశంలో ఫణీంద్ర వివరిస్తూ వైసీపీకి నేను సాయం చేస్తే నా జీవితం నాశనం చేశారంటూ ఇష్ట పూర్వకంగా రాజీనామా చేశానని. వైసీపీ నేత రంగయ్య ఒంటెద్దు పోకడలతో నాకు ఎంతగానో విసుగు చెందిందని,రంగయ్య వల్లే నేను పార్టీ మారుతున్నానని,పట్టణ అభివృద్ది చూసి,జరుగుతున్న అభివృద్ధికి సహకారం అందించడానికే పార్టీలోకి చేరుతున్నానని,ఎన్నికలు జరిగిన నాటి నుంచి ఎక్కడా కూడా ఎమ్మెల్యే నాపై కక్ష్య సాధింపు ధోరణి చేయలేదు. శాసన సభ్యులు ఎమ్మెల్యే సురేంద్ర బాబు తోనే అభివృద్ధి సాధ్యమవుతుందని వైస్ చైర్మన్ జయం ఫణీంద్ర వివరించారు. మరియు ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ ఎన్నికల వేళ మాజీ ఎంపీ తలారి రంగయ్య నాపై అనవసర ఆరోపణలు చాలా చేస్తున్నారని,చౌకబారు ఆరోపణలు చేస్తూ తన ఉనికిని కాపాడుకోవడానికి ఎంతగానో ప్రయత్నిస్తున్నారు అని అదే విధంగా బోయ ఆనంద్ హత్యపై అగ్రవర్ణాలు వారు చంపారని ప్రజలకు మాపై అపద్దాల చిచ్చు రేపుతున్నారు. చేతనైతే రుజువు చెయ్యి హత్యపై ఆధారాలు ఉంటే ఇవ్వమని పోలీసులు రంగయ్య ను అడుగుతున్నా ఉలుకు పలుకు ఏ మాత్రం లేదని పోలీసులు రంగయ్య కు నోటీసులు ఇస్తే తప్పించుకు తిరుగుతున్నారు అని గతంలో మాదిరిగానే నీచ రాజకీయాలు చేస్తున్నావని భవిష్యత్తులో ఇలాంటివి సాగనివ్వమని,మా టీడీపీ పార్టీలో క్యాంపు రాజకీయాలు లేవు,ముఖ్యంగా మున్సిపల్ చైర్మన్ ఎన్నికల్లో గెలుపుకు సాధ్యమైనంత బలం మా వైపు ఉందని మా పార్టీ గెలుపు కోసమే కార్యకర్తలు,పార్టీ నేతలు,సీనియర్ నాయకులు అందరూ కూడా పనిచేస్తారని ఎమ్మెల్యే సురేంద్ర బాబు మాజీ ఎంపీ తలారి రంగయ్య పై విమర్శలు కురిపించారు. ఈ కార్యక్రమంలో వైపి. రమేష్, జయం ఫణీంద్ర,టీడీపీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బద్దే నాయక్ ఆదర్శంగా తీసుకున్న గ్రామస్తులు.


**ఉపాధ్యాయుడిగా పని చేసిన కైరేవు గ్రామంపై మమకారాన్ని చాటుకున్న బద్దే నాయక్.**

**కైరేవు పాఠశాలలో వేసిన బోర్ కు 40వేలు విలువ చేసే మోటరు,పలు సామాగ్రి అందించిన బద్దే నాయక్.**

**బోయ రామాంజినేయులు,మనోహర్ లను సత్కరించిన మండల విద్యాధికారి వాణి, ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్,ఉపాధ్యాయులు.**

**నేను ఉపాధ్యాయుడిగా మొదటి ప్రయాణం కైరేవులోనే ప్రారంభించానన్న బద్దే నాయక్.**







**కళ్యాణదుర్గం : డిసెంబర్ 8,(ప్రజా జ్యోతి).డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** శెట్టూరు మండలం కైరేవు గ్రామానికి చెందిన బోర్ వెల్ బోయ రామాంజినేయులు,మనోహర్ లు పాఠశాలలో బోర్ వేయించి మంచినీటి సౌకర్యం కల్పించిన సంగతి తెల్సిందే.ఇందులో భాగంగా నేడు శెట్టూరు మండలం ఖైరేవు ప్రాథమికోన్నత పాఠశాలలో బద్దేనాయక్ ను ఆదర్శంగా తీసుకొని విద్యార్థుల కోసం బోరు వేయించిన గ్రామస్థులు బోయ రామాంజినేయు లు,గాజుల మనోహర్ లను మండల విద్యాధికారి వాణి, ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ తో కలిసి పాఠ శాల ఉపాధ్యాయులు మంగళవారం వారిని సత్కరించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ,కళ్యాణదుర్గం నియోజకవర్గం లో ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్ చేస్తున్న సామాజిక సేవా కార్యక్రమాలను చూసి వారిని ఆదర్శంగా తీసుకున్నామని వారు అన్నారు. అనంతరం ఇన్ఫినిటీ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ బద్దేనాయక్ గారు, మండల విద్యాశాఖాధికారి వాణిదేవి గారు,పాఠశాల ఉపాధ్యాయులు మరియు గ్రామప్రజలతో కలసి శాలువా, మెమోంటోలతో ఘనంగా సత్కరించారు.నేను మొదటి సారి ఉపాధ్యాయుడిగా పని చేసిన కైరేవు గ్రామం పై మమకారాన్ని చాటుకున్న ట్రస్ట్ చైర్మన్ బద్దే నాయక్.బోరు వేసిన పెద్దలతో కలిసి బద్దేనాయక్ ఉపాధ్యాయ వృత్తి చేపట్టిన మొదటి గ్రామాన్ని మర్చిపోకుండా ఈ యొక్క కైరేవులో విద్యార్థుల కోసం ముందుకు వచ్చి 40వేలు విలువ గల మోటరు అందించారు.గతంలో ఇదే పాఠశాలలో స్కూల్ నేమ్ బోర్డ్,పిల్లలు ఆడుకునే జారుడు బండ,కంప్యూటర్,టీవీ,ప్రధాన గేట్లు అందించి విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ఇలా పాఠశాల అభివృద్ధి లో తన వంతు సహకారం అందిస్తూ మార్పు తీసుకు రావడం జరిగింది. ఇంచార్జ్ ప్రధానో పాధ్యాయులు మంజు వాణి,ఉపాధ్యాయులు, ఉమాదేవి, ప్రభావతి,గీత, ప్రభావతి, వనజ,భువనేశ్వరి,మురళి తిప్పేస్వామి గ్రామస్తులు మహేష్, తిమ్మరాజు,ప్రతాప్,మహలింగ తదిత రులు పాల్గొన్నారు.

# స్టేట్ కాజ్ సి ఎమ్ ఆర్ సెట్ సృజనాత్మక సేవా కార్యక్రమాలు

## పర్యావరణం, విద్యా సదుపాయాలు & నైపుణ్యాభివృద్ధికి పెద్దపీట



**తాళ్లపూడి, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి న్యూస్:** స్టేట్ కాజ్ సి ఎమ్ ఆర్ సెట్ ఆధ్వర్యంలో రావూరుపాడు పాఠశాలలో ఐదు విభిన్న రంగాల్లో అర్థవంతమైన సేవా కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి.పర్యావరణ పరిరక్షణ, నైపుణ్యాభివృద్ధి, విద్యా వనరుల బలోపేతం వంటి అంశాలను కేంద్రీకరించి రూపొందించిన ఈ ప్రాజెక్టులు పాఠశాల సమాజంలో ఎంతో మంచి స్పందన పొందాయిహరిత బీజం కార్యక్రమంలో విద్యార్థులతో కలిసి విత్తనాల నాటడం నిర్వహించారు. పర్యావరణ పరిరక్షణ, పచ్చదనం పెంపుదల మరియు చెట్ల ప్రాముఖ్యతపై అవగాహన కల్పిస్తూ, విద్యార్థుల్లో ప్రకృతిపట్ల ప్రేమను పెంచారు.విద్యార్థుల సమస్య పరిష్కార నైపుణ్యం, టిమ్‌వర్క్ మరియు క్రియా శీలతను పెంపొందించేందుకు పజిల్స్, హింట్లు, లాజికల్ ఆలోచనలతో సాగిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.పాఠశాల విద్యా సదుపాయాలను మెరుగుపరచడానికి విద్య ప్రింట్స్ కార్యక్రమం ద్వారా పాఠశాలకు ఒక ప్రింటర్ అందజేశారు. ఇది విద్యార్థుల పనులు, నోట్స్, పరీక్ష పేపర్లు, అధ్యయన పదార్థాలను సులభంగా అందించడానికి ఎంతో ఉపయోగపడుతుంది.శుద్ధజల కార్యక్రమం ద్వారా పాఠశాలకు ఒక వాటర్ ప్యూరిఫైర్ అందించి విద్యార్థులు స్వచ్ఛమైన తాగునీటిని పొందేలా చేశారు. ఇది ఆరోగ్య పరిరక్షణలో ముఖ్యమైన అడుగుగా నిలిచింది.చదువుపై ఆసక్తి పెంచేందుకు వింగ్స్‌ఆఫ్ వర్డ్స్ కార్యక్రమంలో బుక్ డొనేషన్ డ్రైవ్ నిర్వహించబడింది. పాఠశాల లైబ్రరీకి పలు పుస్తకాలు అందజేసి, విద్యార్థుల్లో చదువు అలవాటు మరియు జ్ఞానాభివృద్ధి పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమంచేపట్టారు.రావూరుపాడులో నిర్వహించిన ఈ ఐదు ప్రత్యేక కార్యక్రమాలు పాఠశాల అభివృద్ధి, విద్యార్థుల వ్యక్తిత్వ వికాసం మరియు పర్యావరణ పరిరక్షణకు దోహదపడ్డాయి.సభ్యుల సమన్వయం, పాఠశాల సిబ్బంది సహకారం ఈ సేవా కార్యక్రమాలకు ప్రత్యేకతను తీసుకొచ్చాయి. సమాజ సేవ పట్ల అంకితభావంతో .స్టేట్ కాజ్ సి ఎమ్ ఆర్ సెట్భవిష్యత్తులో కూడా మరెన్నోప్రయో జనకరమైన కార్యక్రమాలను కొనసాగించనుంది ఈ కార్యక్రమంలో సీఎంఆర్ సెట్ సభ్యులు, ఏఎంసీ వైస్ చైర్మన్ రేకపల్లి మంగామని, టిడిపి సీనియర్ నాయకులు రేకపల్లి ముత్యాలరావు, ఉప సర్పంచ్ తోట రామకృష్ణ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# మున్సిపాలిటీ పెట్రోల్ బంకులో అదృశ్యమైన కోటి 30 లక్షలు నిగ్గు తేల్చాలి

**- తెదేపా పట్టణ అధ్యక్షుడు చల్లా రాజగోపాల్ యాదవ్**




**డిసెంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** చల్లా రాజగోపాల్ యాదవ్ మంగళవారం స్థానిక నెహ్రూ రోడ్డు లోని టిడిపి కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ గత వైసీపీ పాలనలో ప్రొద్దుటూరు 3 టౌన్ పోలీసు స్టేషను ప్రక్కన మున్సిపాలిటీ ఆధ్వర్యంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేశారని, ప్రస్తుతం అక్కడ పనిచేసె ఓ ఉద్యోగి బదిలీపై వెళ్తూ తెలిపిన వివరాల ప్రకారం దాదాపు 1 కోటి 30 లక్షల రూపాయల మొత్తం మున్సిపల్ ఖజానాకు చేరలేదని, ఈ పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసే సమయంలో ఎమ్మెల్యేగా రాచమల్లు శివప్రసాద్ రెడ్డి వుండేవారని, మున్సిపల్ పాలకవర్గం మొత్తం అప్పుడూ, ఇప్పుడు వైసీపీ దే అని, ఈ తరుణంలో ఈ మొత్తం ఎవరికి చేరిందో తెలిపాలన్నారు. ఇటీవల ఎగ్జిబిషన్ గుత్తేదారు వర్షాల కారణంగా నష్టపోయి ఎగ్జిబిషన్ వేలం మొత్తం చెల్లించేందుకు సమయం కోరితే రిలే దీక్షలు చేసిన వైసీపీ నాయకులు ప్రస్తుతం ఏమి సమాధానం చెబుతారన్నారు. పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి నల్లబోతుల నాగరాజు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి సీజన్ కు ఒక దేవుడిని పూజిస్తారని, ఆయన చేసే ప్రమాణాలకు దేవుళ్లు సైతం భయాందోళనలకు గురయ్యే పరిస్తితి ఏర్పడిందన్నారు. 10వ వార్డు కౌన్సిలర్ గరిశపాటి లక్ష్మీదేవి అవినీతి చిట్టా కూడా తమ వద్ద వుందని తెలిపారు. సుబ్బిరెడ్డి కొట్టాల రామాలయం చందాల ద్వారా వచ్చిన మొత్తంతో గరిశపాటి వడ్డీ వ్యాపారం చేస్తున్నారని ఆరోపించారు. మాజీ ఎమ్మెల్యే రాచమల్లు, మున్సిపల్ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి ఇరువురికి శివాలయం రూముల వేలం పాట విషయంలో గతంలో డబ్బు అందినట్లు మాజీ శివాలయం చైర్మన్ ద్వారా ఇటీవలే తెలిసిందన్నారు. అనంతరం కౌన్సిలర్ వంగనూరు మురళీధర్ రెడ్డి మాట్లాడుతూ వైస్ ఛైర్మన్ పాతకోట బంగారు ముని రెడ్డి ప్రమాణాలు చేయాలని పదేపదే చెబుతున్నారని ఆయన నందం సుబ్బయ్య హత్య విషయంలో ప్రమాణం చేయడానికి సిద్ధమా అని ప్రశ్నించారు. మున్సిపల్ పెట్రోల్ బంక్ స్వలాభం కోసం ఏర్పాటు చేసుకున్నారని, అదేవిధంగా సిరిపురి కాంప్లెక్స్ లో రూములు వారి అనూనయులకే కేటాయించారని విమర్శించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థులను ఓడించి ప్రొద్దుటూరు ప్రజలు వీరికి మరోసారి బుద్ధి చెప్పాలని సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ బ్యాంక్ చైర్మన్ బొగ్గుల వెంకట సుబ్బారెడ్డి, టిడిపి నాయకులు బాబు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా రక్షణకు శక్తి యాప్

**- ప్రతీ ఒక్క మహిళా శక్తి యాప్ డౌన్లోడ్ చేసుకోవాలి**

**- శక్తి టీమ్ -2 ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అమ్మాజీ**



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :**ఆపద సమయంలో మహిళలకు శక్తి యాప్ రక్షణ కవచం వంటిదని ఆమదాలవలస సర్కిల్ శక్తి టీమ్ - 2 ఇంచార్జి ఉమెన్ హెడ్ కానిస్టేబుల్ అమ్మాజీ అన్నారు. ఆమదాలవలస మండలం గేట్ సమీపంలో ఉన్న ఏం.జె.పి. ఏ .పి.బి.సి. డబల్యూ.ఆర్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకుల సమక్షంలో విద్యార్థులకు శక్తి యాప్ పై అవగాహన కల్పించారు .ఈ సందర్భంగా సుమారు 300 మంది విద్యార్థినులతో మహిళలకు శక్తి యాప్ డౌన్లోడింగ్ దాని ఆవశ్యకత గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆన్లైన్ మోసాలు , మాదక ద్రవ్యాలు ,మత్తు పానీయాలు వల్ల.కలిగే అనర్థాల గురించి వివరించారు. శక్తి యాప్ మహిళలకు ఏ విధంగా ఉపయోగపడు తుందో తెలియజేశారు. శక్తి యాప్ లో అందుబాటులోగల టోల్ ఫ్రీ నెంబర్ లు 100/112, 1098, 181, 1091, 1930, 1972,101 ,1073,1363,108 గూర్చి, అత్యవసర పరిస్థితి లోఈ నెంబర్స్ ఎలా వినియోగించుకోవాలి , బాధితులు పోలీస్ రక్షణ ఎలా పొందాలి తదితర అంశాలు గూర్చి వివరించారు. పోక్సో యాక్ట్, బాల్య వివాహాలు, మిస్సింగ్ అయినవారి గూర్చి , మానవ అక్రమ రవాణా తదితర విషయంలు గూర్చితెలిపారు .ఈ కార్యక్రమంలో ,ఉమెన్ హెచ్ సి అమ్మాజీ , పాల్గొని ప్రతి మహిళ చరవాణి లో తప్పనిసరిగా శక్తి యాప్ కలిగి ఉండాలని అవగాహనా కల్పించారు.అనంతరం విద్యార్థులు కి క్రమశిక్షణ తప్పని సరి అని ఎటువంటి వ్యసనాలకి అట్రాక్షన్ కీ లోను కావద్దని సూచించారు.అలా ఎవరైనా గంజాయి, కైని ,గుట్కా వంటివి అమ్మిన,కొన్న లేదా వ్యసనాలకు బానిసైనట్లయితే 1972 హెల్ప్ లైన్ నెంబర్ కి సమాచారం అందించాలని కోరారు. అనంతరం ఆడపిల్లలు ఎవరికైనా ఆపద వస్తే అంటే మగవాళ్ళఅల్లరిచేష్టలు ద్వారా కానీ దుండగుల వల్ల కానీఎటువంటి అగాయిత్యాలకుగురి అయిన సందర్భం లో లేదా ఇతరుల వలన ఇబ్బంది కలిగిన సందర్భం లో,వాళ్ళనుండి తమను తాము ఏవిధంగా కాపాడుకోవాలో సెల్ఫ్ డిఫెన్స్ టెక్నిక్స్ ప్రాక్టికల్ గా చేయించి విద్యార్థులకు నేర్పించారు. ఎలాంటి సమస్య వచ్చిన తక్షణమే ఈ శక్తి పోలీస్ యాప్ ద్వారా కానీ,112 కాల్ ద్వారా గానీ సమాచారం పోలీసులు కి ఇవ్వాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు , అధ్యాపకులు పాల్గొన్నారు.

# జాతీయ మానవ హక్కుల జనరల్ సెక్రెటరీగా నామా శ్రీనివాస్(గోపాలం)



**తాళ్లపూడి, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి న్యూస్ :** జాతీయ మానవ హక్కుల మండలి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ గా మెడికల్ విభాగంలో నామా శ్రీనివాస్ (గోపాలం)నియమితులయ్యారు. ఈ సందర్భంగా సాయిస్ఫూర్తి హాస్పటల్ సీఈవో గూడా విజయరాజు మరియు పార్ట్నర్ లింగంపల్లి సుధీర్ కుమార్ హాస్పటల్ సిబ్బంది గోపాలం కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవారికి వైద్యం అందించడంలో ముందుండే వ్యక్తి గోపాలం అనిఅటువంటి వ్యక్తికి ఈ పదవి రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.రానున్న రోజుల్లో మరిన్ని పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు. అంతేకాకుండా ప్రస్తుతం తన సొంత గ్రామమైన తాడిపూడికి సర్పంచ్ గా సేవలందిస్తున్న గోపాలం ను గ్రామస్తులు అభినందించారు

# అవినీతికి అంతమెప్పుడు?- మురళీమోహన్ రాజు



**డిసెంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** దేశాన్ని పట్టి పీడిస్తున్న పెద్ద సమస్య అవినీతి, దీనికి అంతమెప్పుడని పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు కె.మురళీమోహన్ రాజు పేర్కొన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ప్రొద్దుటూరు రామేశ్వరం లోని ఎస్.పి.సి.ఎన్. మున్సిపల్ ఉన్నత పాఠశాల నందు అంతర్జాతీయ అవినీతి వ్యతిరేక దినోత్సవం సందర్భంగా వకృత్వ పోటీలు నిర్వహించి, పోటీలో గెలుపొందిన విజేతలకు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. ఈసందర్భంగా మురళీమోహన్ రాజు మాట్లాడుతూ అవినీతి ప్రపంచ దేశాలన్ని%శీ%టినీ ప్రభావితం చేస్తున్న ఒక సామాజిక, రాజకీయ, ఆర్థిక సమస్య. ఇది ప్రజాస్వామ్య వ్యవస్థల్ని బలహీనపరుస్తుందని వివరించారు. ప్రధ్యానోపాధ్యాయులు సత్య బాబు మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ, చట్టాల అమలు, పాలనా రంగంలో నిర్ణయాలను ప్రభావితం చేసి, ప్రజాస్వామ్య సంస్థల పునాదుల్ని ఈ అవినీతి బలహీన పరుస్తుందని తెలిపారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు సుబ్బయ్య, వెంకటేశ్వర్లు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రక్తం మరిగిన గ్రామ సింహాలు



**గొర్రెలపై కుక్కల స్వైరా విహారం**

**5 పొట్టేలు మృతి**

**మరో రెండింటికి అస్వస్థత**

**శిరివెళ్ళ :- డిసెంబర్ 9 ప్రజా జ్యోతి - న్యూస్ :** (యర్రగుంట్ల)బీ గ్రామంలి మండల పరిధిలోని యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామంలో గల ఎల్లమ్మ పేటలో గొర్రెల మంద పై కుక్కలు సైరా విహారం చేశాయి. రక్తం మరిగిన గ్రామ సింహాలు బ్రతికి ఉన్న గొర్రెలను చీల్చిచండాడాయి. కుక్కల దాడిలో గొర్రెల కళేబరాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. రక్తం మరిగిన కుక్కలు గొర్రెల కళేబరాన్ని చూసిన యజమాని చాకలి మల్లికార్జున భయాందోళనకు గురిఅయ్యారూ. ఐదు పొట్టేలు మృత్యువాత పడగా రెండు పొట్టేలు అస్వస్థకు గురి అయ్యాయి.రాత్రి సమయంలో పొట్టేళ్ల యజమాని మరియు కుటుంబ సభ్యులు గాఢ నిద్రలో ఉండగా గొర్రెల సంరక్షణ కోసం పటిష్టంగా ఏర్పాటు చేసిన బండలను కుక్కల సైతం ఎగిరి జీవాలపై దాడి చేశాయని యజమాని కన్నీరు మున్నేరుగా విలపించారు.కుక్కల దాడిలో సుమారు లక్ష కు పైగా వాటిల్లిందని కుటుంబ సభ్యులు పేర్కొన్నారు. నష్టపోయిన మల్లికార్జున కు ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని ప్రజలు డిమాండ్ చేశారు.యర్రగుంట్ల మేజర్ పంచాయతీ గ్రామ అధికారులు కుక్కల బెడదను అరికట్టి పాడి, పరిశ్రమ మూగ జీవాలకు రక్షించాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేసిన డిఎస్పి వెంకట్రామయ్య




**పత్తికొండ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి):** రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా పత్తికొండ పోలీస్టేషన్లో పత్తికొండ డిఎస్పి వెంకటరామయ్య ఆధ్వర్యంలో పత్తికొండ పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డిఎస్పి వెంకటరామయ్య రహదారి భద్రతా వారోత్సవాల పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలు నడిపే వారు విధిగా రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలన్నారు. హెల్మెట్ ధరించకపోవడం, ట్రాఫిక్ రూల్స్ పాటించకపోవడం వల్ల ఏటా చాలా మంది వాహనదారులు రోడ్డు ప్రమాదాల్లో మరణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రజల్లో అవగాహన పెంచేందుకు రహదారి భద్రత వారికోత్సవాలు నిర్వహిస్తోందని తెలిపారు. ట్రాఫిక్ రూల్స్‌ను చాలా మంది పాటించడంలేదన్నారు. ద్విచక్రవాహనం నడిపేటపుడు హెల్మెట్, కారు నడిపేటపుడు సీటు బెల్టు తప్పనిసరిగా ధరించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎస్పీ వెంకటరామయ్య, సీఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు నిత్యావసర సరుకులు అందజేత



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**ఇటీవల మొంథా తుఫాన్ కారణంగా కురిసిన అకాల వర్షాలకు నష్టపోయిన చేనేత కార్మికులకు పొందూరు మండలం మల్కాం ( జాడపేట) గ్రామంలో నిత్యావసర వస్తువులను మండల తెలుగుదేశం పార్టీ నేతలు పంపిణీ చేశారు. స్థానిక ఎమ్మెల్యే , రాష్ట్ర పి .యూ.సి చైర్మెన్ కూన రవికుమార్ ఆదేశాల మేరకు గ్రామ సర్పంచ్ జాడ శ్రీనివాస రావు ఆధ్వర్యంలో సుమారు 80 కుటుంబాలకు 50 కేజీ ల బియ్యం బస్తా , పంచదార , ఆయిల్ ప్యాకెట్లు అందజేశారు. ఈ సందర్భంగా టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు చిగిలపల్లి రామ్మోహన్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. కష్టాల్లో ఉన్నవారికి ఆపన్నహస్తం అందించేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , స్తానిక ఎమ్మెల్యే ఎల్లవేళలా ముందుంజలో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల ఉపాధ్యక్షులు బాడాన శేషగిరి , జిల్లా తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బలగ శంకర భాస్కర రావు, కాలేపు శ్రీనివాస రావు , పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కూటమి సర్కార్ బీసీ హాస్టల్ ల విద్యార్థులను మోసగించింది

– ఏఐఎస్ఎ జిల్లా కన్వీనర్ అనిల్



**డిసెంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్ :** రాష్ట్ర ప్రభుత్వం 2026 మార్చి 16 నుంచి ఎస్ ఎస్ సి ఎగ్జామ్స్ షెడ్యులు విడుదల చేసింది. ఇది అందరికి తెలిసిన విషయమే అయితే, బిసి సంక్షేమ శాఖ ఈ ఏడాది నవంబర్ ఒకటిన రాష్ట్రం లోని 26 జిల్లాల పరిధిలోని బిసి హాస్టల్ విద్యార్థులకు వందరోజుల ప్రణాళిక రూపొందించింది. దీనిని అమలులో భాగంలో హాస్టల్ విద్యార్థులకు 3 గ్రేడ్ లుగా విభజించింది. అందులో వై ఎస్ ఆర్ కడపలో 364 మిగతావి ఏ, బి, సి,. గ్రేడ్ల కింద విభజించింది, అయితే హాస్టల్ లకు నెలవారీగా కీలక ప్రశ్నలు జవాబులతో కూడిన స్టడీ మెటీరియల్ ప్రభుత్వం నిలిపివేయడం. విద్యార్థులకు ఆందోళన నెలకొనింది. గతేదాది బిసి హాస్టల్ లోని 7వ తరగతి విద్యార్థులకు మనబడి అని 10 వ తరగతి విద్యార్థులకు పాఠశాల పేరుతో మెటీరియల్ ను మంజూరు చేసింది , గత విద్యా సంవత్సరంలో బిసి హాస్టల్స్ 77.22% ఉత్తీర్ణత శాతం విజయం సాధించింది, కడప జిల్లాలో ఈ శాతం 82.85పైగా వుంది మరి ఈ ఏడాది ఇంకా మెటీరియల్ సరఫరా కాకపోవడంతో ఫలితాలు పై గణనీయంగా పడే ప్రమాదం ఉందని అన్నారు. విద్యార్థుల్లో, తల్లి తండ్రులల్లో ఆందోళన ఉందని సి కేటగిరిలల్లో మరింత ఆందోళన ప్రభావం ఎక్కువ ఉందని వారన్నారు. వెంటనే ప్రభుత్వం విద్యార్థులపై. నిర్లక్ష్యం వీడీ మెటీరియల్ ను త్వరగా పంపాలని లేని పక్షంలో బిసి హాస్టల్ విద్యార్థులతో ఆందోళన లు నిర్వహిస్తామని హెచ్చరించారు.

# సంతకాలకు మాత్రమే పరిమితమయ్యాం సర్వసభ్య సమావేశంలో ఎంపీపీ



**తాళ్లపూడి ,డిసెంబర్ 9 ,ప్రజాజ్యోతి న్యూస్:** తాళ్లపూడి మండల సర్వసభ్య సమావేశం మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఎంపీపీ పోసిరాజు అధ్యక్షతన ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలోనిర్వహించారు. ఈ సమావేశంలో సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యల పై ధ్వజమెత్తారు .ఎంపీపీ పోసిరాజు మాట్లాడుతూ ఎంపీటీసీలు, సర్పంచులు కేవలం సంతకానికి మాత్రమే పరిమితం అయ్యామన్నారు. కొన్ని గ్రామాల్లో సర్పంచ్ ఎంపీటీసీ ఎవరో తెలియని పరిస్థితిలో అధికారులు ఉన్నారన్నారు. ముఖ్యంగా సుమారు రెండు సంవత్సరాల నుంచి ఎంపీటీసీల యొక్క గౌరవ వేతనం రావడంలేదని పలు ఎంపీటీసీ సభ్యులు వాపోయారు. సర్పంచ్ చాంబర్ అధ్యక్షు కొమిరెడ్డి పరుశ రామారావు మాట్లాడుతూ గంతలో గ్రామాల్లో మంజూరైన కొన్ని పుంత రోడ్లు సిసి రోడ్లు కూడా నిర్మాణ పనులు చేపట్టకుండా అర్థాంతరంగా ఆపేసారన్నారు. సర్పంచ్ డాక్టర్ గండి రాంబాబు మాట్లాడుతూ ఎంపీ ఎమ్మెల్యేల వలె ఎంపీటీసీలు కూడా ప్రజల చేత ఎన్నుకోబడిన వారేనని ఎంపీ ఎమ్మెల్యేలకు ఇచ్చే గౌరవ వేతనంలో లేని ఆటంకాలు కింద స్థాయి నాయకులు అయిన ఎంపీటీసీలు కేవలం వైసీపీ సంబంధించిన వారే అనే ఉద్దేశంతో కూటమి ప్రభుత్వం వేతనాలు చెల్లించకుండా కాలయాపన చేస్తుందన్నారు. వేతనాల విషయంలో త్వరలోనే జిల్లా కలెక్టర్ ను కలిసి తమ సమస్యనువివరిస్తామని సభ్యులు తెలిపారు. ఈ కారణాలతో సమావేశం మధ్యంతరంగానిలిచిపోయింది . ఈ సందర్భంగా ఎంపీడీవోమాట్లాడుతూ సభ్యుల వేతనాలపైఉన్నతాధికారులతో మాట్లాడతామనితెలిపారు. సమావేశాన్ని మరల వచ్చే వారంలో నిర్వహిస్తామన్నారు. ఈసమావేశంలో తహసిల్దార్ లక్ష్మీ లావణ్య , వివిధ గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, మరియు మండలంలోని వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు

# వేలేరుపాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక ‘జనవాణి’కి ప్రజల ఉత్సాహభరిత హాజరు.






## ప్రతి ఫిర్యాదుకు తక్షణ పరిష్కారం భరోసా – పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

**డిసెంబర్ 09: (పోలవరం ప్రతినిధి ) :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక ‘జనవాణి’ కార్యక్రమం విశేష స్పందనను సొంతం చేసుకుంది. కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను నేరుగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు తెలియజేశారు. ఎమ్మెల్యే ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదే శాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, “ప్రజల సమస్యలను నేరుగా వినడం, వాటిని వెంటనే పరిష్కార దిశగా తీసుకెళ్లడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి అభ్యర్థనను నమోదు చేసి సంబంధిత అధికారులచేత త్వరితగతిన చర్యలు చేయిస్తాం” అని పేర్కొన్నారు. జనవాణి కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. “ఇక సమస్యల పరిష్కారం కోసం కార్యాల యాలు తిరగాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్యే స్వయంగా ప్రజల మధ్యకు వచ్చి వినడం నిజంగా శ్లాఘనీయం” అని స్థానికులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమం లో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ గణేసుల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, పోడియం తులసి, సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వల క్రాంతి కుమార్, బిజెపి ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, టిడిపి నాయకులు చీమల వెంకటేశ్వర్లు, యాళ్ల శంకరం, కోటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హై రిస్క్ గర్భిణీ స్త్రీలను గుర్తించండి - మాతృ మరణాలు నివారించండి

## డాక్టర్ జి రాజేష్ కుమార్





**బద్వేల్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ మండలం తొట్టిగారిపల్లె ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో ప్రధాన మంత్రి సురక్ష మాతృత్వ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ జి రాజేష్ కుమార్, సంజీవిని ప్రైవేట్ హాస్పిటల్ బద్వేల్ స్త్రీ వ్యాధి నిపుణులు డాక్టర్ శివ లలిత వారు మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ రక్తహీనత లేకుండా, మంచి ఆహారం తీసుకొని సురక్షితంగా కాన్పు కావాలని అదేవిధంగా స్త్రీ వ్యాధి నిపుణులు మరియు వైద్యాధికారులు దగ్గర గర్భవతి సమ యంలో సలహాలు సూచనలు తీసుకుని ఆసుపత్రుల నందు జరుగు రక్త పరీక్షలు, హైపర్ టెన్షన్ డయాబెటిస్ మొదలగు పరీక్షలు అన్నీ కూడా ఉచితముగా గవర్నమెంట్ హాస్పిటల్ నందు అందించబడునని అదేవిధంగా గవర్నమెంట్ హాస్పిటల్ లో కాన్పు జరిగినట్లయితే ఉచిత వైద్యము ఉచిత రక్త పరీక్షలు ఉచిత రవాణా కొరకు 108, మరియు ప్రధానమంత్రి మాతృత్వ వందన యోజన కింద ప్రతి మొదటి కాన్పుకు రెండు విడతలగా 5000 ఐదు వేల రూపాయలు అందించబ డునన్నారు. అనంతరం ఆశా డే జరిపి గ్రామీణ ప్రాంతంలో సీజన్లో వచ్చే జ్వరాలను, స్క్రబ్ టైఫస్ మొదలగు జ్వరాలను గుర్తించి సరైన సమయంలో సరైన వైద్యం అందించాలని ప్రతి జ్వరం కేసును ఆన్లైన్లో నమోదు చేసి ప్రజలకు అవగాహన కల్పించి, అదే విధంగా సంక్రమణ, అసంక్రమణ వ్యాధులైన బీపీ, షుగర్ క్యాన్సర్ లక్షణాలు ఉన్నటువంటి వారిని గుర్తించి పాఠశాల విద్యార్థినీ విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు జరిపి ఏదైనా అంగవైకల్యం ఉన్నటువంటి వారిని గుర్తించి పై అధికారులకు తెలియజేయవలసిన ఆవశ్యకత ఎంత ఉందని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగ య్య మాట్లాడుతూ ప్రతి గర్భిణీ స్త్రీ ప్రతి నెల 9వ తారీకు జరుగు ప్రధానమంత్రి మాతృత్వం అభియాన్ కార్యక్రమంలో పాల్గొని డాక్టర్లు ఇచ్చినటువంటి సలహాలు సూచన పాటించి మంచి పోషక ఆహారాన్ని తీసుకొని రక్తహీనత లేకుండా చూసుకోవాలని అదేవిధంగా అంగన్వాడి సెంటర్లు ఇచ్చినటువంటి పోషకాహారం కూడా ఉపయోగించుకొని రక్తహీనత లేకుండా ఏఎన్ఎం వరకు ఇచ్చు రక్తహీనత మాత్రలు గర్భవతి సంఘంలో 180, 360 క్యాల్షియం మాత్రలు తీసుకోవాలని లింగ నిర్ధారణ చట్టంపై గర్భిణీ స్త్రీలకు ఆరోగ్య విద్య ద్వారా అవగాహన కల్పించి ఆడైనా మగైనా ఇద్దరు సమానమని బేటి బచావో బేటి పడావో కార్యక్రమం పైన గర్భిణీ స్త్రీలకు వివరించడమైనది తధానంతరము గర్భిణీ స్త్రీలందరికి బద్వేల్ సంజీవిని హాస్పిటల్ యజమాన్యం డాక్టర్ వెంకట సుమన్ అల్పాహారము ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాజేష్ కుమార్ డాక్టర్ శివ లలిత కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ చంద్రావతి డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ బి వెంగయ్య మరియు విలేజి హెల్త్ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఏఎన్ఎం ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# అధికారులకు ఘన సన్మానం



**తాళ్లపూడి, డిసెంబర్ 9, ప్రజాజ్యోతి న్యూస్:** తాళ్లపూడి మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ పోసిరాజు మరియు ఎంపీడీవో వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన టీబీవి రమణకు మరియ ఇదే మండలలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న వీరన్న కు డిప్యూటీ ఎంపీడీవో గా పదోన్నతి పొందిన సందర్భంగా మరియు ప్రస్తుతంమండలంలో విధులు నిర్వహిస్తున్న వారికి మరియు వివిధ ప్రాంతాలకు బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శులకు వివిధ గ్రేడ్లలో పదోన్నతి పొందడంతో ఘనంగా సన్మానం ఏర్పాటుచేసిఅభినందనలుతెలియజేశారు. పలువురు మాట్లాడుతూ విధుల పట్ల బాధ్యతగా ఎంతో నిబద్ధతగా వ్యవహరించేవారని అన్నారు. ఈకార్య క్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు

# అయ్యప్పస్వామి భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించిన బిల్లే ప్రభాకర్..



**కంబదూరు డిసెంబర్:9(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండల కేంద్రంలోని అయ్యప్ప స్వామి దేవాలయం లో మంగళవారం బిల్లే ప్రభాకర్, ఆధ్వర్యంలో అయ్యప్ప స్వామి భక్తాదులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని ఐ పర్స్ పల్లి గ్రామానికి చెందిన బిల్లే ప్రభాకర్, అన్నదాన కార్యక్రమం నిర్వహించినందుకు అయ్యప్ప భక్తులు ధన్యవాదాలు తెలిపారు. ఆలయ కమిటీ తరఫున పూలమాలతో సత్కరించి ఆ అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకున్నారు.

# పన్నుల ద్వారానే ప్రగతి సాధ్యం

## మున్సిపల్ కమిషనర్ నరసింహా రెడ్డి



**బద్వేల్ డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి న్యూస్) :** సత్వరమే పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి తోడ్పాటు అందించాలని టాప్ 100 మొండి బకాయిదారుల జాబితా బహిరంగ ప్రదేశాల్లో, కూడళ్ళలో త్వరలో ప్రదర్శిస్తామని కమిషనర్ తెలిపారు. యజమానులు అందుబాటులో లేకపోతే అద్దెదారులకు నోటీసులు ఇస్తామన్నారు పన్నులు చెల్లించడం వల్ల పట్టణంలో రోడ్లు, శానిటేషన్, వీధి దీపాలు వంటి సేవలు మెరుగవు తాయన్నారు ఏళ్ళ తరబడి బకాయిలు ఉన్న పన్ను ఎగవేతదారులు తక్షణమే పన్నులు చెల్లించక పోతే వ్యాపార సముదాయాలు సీజ్ చేస్తామన్నారు తొలుత డిస్ట్రెస్ వారెంట్లు – అనంతరం జప్తు ప్రక్రియ ప్రారంభిస్తామని పన్నుల వసూళ్లకు సిబ్బంది తో 23 టీమ్ లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. సిబ్బంది అలసత్వం వహిస్తే చట్టపరమైన చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ తో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఫ్యాక్షన్ ప్రభావిత, రాజకీయంగా సున్నితమైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలి

**– కడప జిల్లా ఎస్పీ**

**మహిళా భద్రత పై గ్రామాలు, కాలనీలలో, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలి..జి.ఎం.ఎస్.కె ల భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించాలి.. అలాగే గస్తీ ని పెంచాలి**

**పులివెందుల సబ్-డివిజన్ నేర సమీక్షా సమావేశంలో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్.పి శ్రీ షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ దిశా నిర్దేశం**





**డిసెంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఫ్యాక్షన్ ప్రభావిత, రాజకీయంగా సున్నితమైన గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పోలీస్ అధికారులను జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశించారు. రౌడీ షీటర్లు, ట్రబుల్ మాంగర్లు, గతంలో ఎన్నికల నేరాలకు పాల్పడిన వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఉంచాలని జిల్లా ఎస్.పి పోలీస్ అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో పులివెందుల సబ్ డివిజన్ పోలీస్ అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. మహిళా భద్రతపై గ్రామాలు, కాలనీలు, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. స్కూళ్ళు, కాలేజీలలో సోషల్ మీడియా వల్ల కలిగే మహిళలు, బాలికల వేధింపులపై అవగాహన కల్పించాలన్నారు. మహిళా భద్రత పై గ్రామాలు, కాలనీలలో, పాఠశాలలు, కళాశాలల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని ఆదేశించారు. జి.ఎం.ఎస్.కె ల భాగస్వామ్యంతో గ్రామాలలో మరింత విస్తృతంగా అవ గాహన కల్పించాలన్నారు. అలాగే గస్తీ ని పెంచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు నియంత్రించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి షెల్కే నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్.పి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలు జరిగేందుకు కారణాన్ని గుర్తించి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. డ్రంకెన్ డ్రైవ్, అధిక వేగం తో వెళ్లే వాహనాలపై ఆకస్మిక తనిఖీలు నిర్వహించి కేసులు నమోదు చేయాలన్నారు. వాహనాల రికార్డులు తనిఖీ చేసి నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కేసులు నమోదు చేయాలని ఆదేశించారు.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కు వచ్చే ఫిర్యాదుదారుల పట్ల మర్యాదపూర్వకంగా వ్యవహరించి వాస్తవాలను నిర్ధారించుకుని నిర్ణీత వ్యవధిలోగా చట్టపరిధిలో సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.గ్యాంబ్లింగ్, మట్కా, క్రికెట్ బెట్టింగ్ జరగకుండా కఠినంగా వ్యవహరించాలని, దాడులు ఉధృతం చేయాలని ఆదేశించారు.త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో ఫ్యాక్షన్ ప్రభావిత గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి గస్తీని పెంచడంతో పాటు గ్రామ సభలు, పల్లె నిద్ర, గ్రామాల సందర్శన తప్పనిసరిగా నిర్వహించాలని ఆదేశించారు. భూ వివాదాలు, ఆర్థిక పరమైన అంశాల వలన క్రిమినల్ కేసులు నమోదైన ఎడల వాటిని క్షుణ్ణంగా పరిశీలించి సంబంధిత అధికారుల మరియు లీగల్ ప్రొసీజర్ మేరకు కేసు విచారణ త్వరితగతిన నిర్ణీత వ్యవధిలో పూర్తి చేయాలన్నారు. డ్రోన్ కెమెరాల ద్వారా గంజాయి, ఇతర మత్తు పదార్థాలు, బహిరంగ మద్యపానం చేసే వారిపై దాడులు నిర్వహించి కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. శక్తి టీముల బీట్స్ పర్యవేక్షిస్తూ స్కూళ్ళు, కాలేజీలు, ఆఫీస్ లు, వ్యాపార సముదాయాల వద్ద, రద్దీ ప్రాంతాలలో తప్పనిసరిగా పోలీస్ సిబ్బంది బీట్లు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. మహిళలు, బాలికలు వేధింపులకు గురయ్యే ప్రాంతాలలో మ్యాపింగ్ చేయించి ప్రత్యేక శ్రద్ధ తీసుకుని బీట్లు నిర్వహించాలన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్లో మహిళా రిసెప్షనిస్ట్ ల ద్వారా మహిళల సమస్యలపై వచ్చే ఫిర్యాదులను నిర్ణీత వ్యవధిలో పరిష్కారమయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. బి.ఎన్.ఎస్, బి.ఎన్.ఎస్.ఎస్ చట్టాల మేరకు కేసులు విచారణ చేయాలన్నారు. దొంగతనాల నేర చరిత్ర కలిగిన వారి కదలికలపై నిఘా ఉంచాలని, వివిధ రకాలైన, వివిధ ప్రాంతాలలో జరిగే దొంగతనాలను మ్యాపింగ్ చేసి సదరు ప్రాంతాలలో గస్తీ ముమ్మరం చేయాలన్నారు. ఏ.పి పబ్లిక్ సేఫ్టీ యాక్ట్ మేరకు షాపులు, లాడ్జిలు, హోటళ్ళు, వాణిజ్య సముదాయాలు, అపార్ట్ మెంట్లు తదితర జన సమ్మర్థమైన ప్రదేశాల్లో తప్పనిసరిగా సి.సి కెమెరాలు అమర్చుకుని, వాటి పనితీరుపై శ్రద్ధ వహించేలా నిర్వాహకులకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్.పి ఆదేశించారు. ఈ సమావేశంలో పులివెందుల డి.ఎస్.పి మురళి నాయక్, సబ్ డివిజన్ లోని సి.ఐ లు, ఎస్.ఐ లు పాల్గొన్నారు.

# మల్లేశ్వర దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసిన రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు..కాపు రామచంద్రారెడ్డి.

**భారత అభివృద్ధి దాత విగ్రహ ఆవిష్కరణకు పార్టీలకు అతీతంగా ప్రజలు పాల్గొనాలి..కాపు రామచంద్రారెడ్డి.**

**ఈ నెల 12 న జరిగే వాజ్ పేయి విగ్రహావిష్కరణకు తరలిరాండి.**





**కంబదూరు డిసెంబర్:9(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,:** కంబదూరు మండలంలోని అతి పురాతనమైనది, చౌళ రాజులు కాలంనాటి ఏర్పాటు చేసిన శ్రీ కమల మల్లేశ్వర స్వా మి దేవాలయంలో నేడు రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి మహా శివుడికి ప్రత్యేక పూజలు నిర్వహిం చి, దర్శించుకున్నారు.రాష్ట్ర ప్రజల సుభిక్షంగా ఉండాలని, ఆలయంలో ప్రత్యేక పూజలు చేసినట్లు బిజెపి నాయకులు పేర్కొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ హనుమంత రాయుడు,మాజీ సర్పంచ్ శ్రీరాములు,బిజెపి మండల కన్వీనర్ రామన్న, కాపు రామచంద్రారెడ్డి కి పూల మాలలు వేసి దుశ్శాలువాలతో ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి, మాట్లాడుతూ,అనంతపురం జిల్లా కేంద్రంలో,ఈనెల 12వ తేదీన మాజీ ప్రధానమంత్రి,వాజ్ పేయి విగ్రహావిష్కరణకు పార్టీలకు అతీతంగా,నియోజకవర్గ ప్రజలు తరలి రావాలని నియోజకవర్గ ప్రజలకు విజ్ఞప్తి చేశారు .భారతదేశ అభివృద్ధి దాత,ఎన్నో పథకాలు అమలు చేసి,భారతదేశ చరిత్రలో అభివృద్ధికి బాటలు వేసిన మాజీ ప్రధానమంత్రి విగ్రహ ఆవిష్కరణ జిల్లాలో చేయడం,గర్వించదగ్గ విషయమని రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి, పేర్కొన్నారు. అనంతరం రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని చారిత్రాత్మక ప్రసిద్ధిగాంచిన దేవాలయం కమల మల్లేశ్వర స్వామి ఆలయంలో బిజెపి నాయకులు ప్రజలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహిం చిన, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డి .అనంతరం రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కాపు రామచంద్రారెడ్డికి,బిజెపి నాయకులు,ప్రజలు,ఆలయ కమిటీ సభ్యులు ఘన సన్మానం చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి కన్వీనర్ దేవరాజు,ఆలయ కమిటీ చైర్మన్ హనుమంత రాయుడు,మాజీ సర్పంచ్ శ్రీరాములు, బిజెపి మండల కన్వీనర్ రామ న్న, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లిరాజా, తదితరులు పా ల్గొన్నారు.

# బ్యాంకులు ఉత్పత్తి రంగంపై దృష్టి సారించాలి: కలెక్టర్



**బాపట్ల డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లాలో ఉత్పత్తి రంగాల అభివృద్ధికి బ్యాంకులు మరింత చురుకుగా ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి సూచించారు. మంగళవారం కలెక్టరేట్‌లో జరిగిన జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. కలెక్టర్ మాట్లాడుతూ,పొదుపు మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు స్వయం ఉపాధి యూనిట్లకు ప్రోత్సాహక రుణాలు ఇవ్వాలని, సూక్ష్మ-చిన్న-మధ్య తరహా పరిశ్రమలకు ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. మహిళల ఎదుగుదలకే కుటుంబాల అభివృద్ధి బలపడుతుందని, బ్యాంకర్లు మానవతా దృక్పథంతో వ్యవహరించాలని తెలిపారు. జిల్లా ప్రాధాన్యత రంగాలకు రూ.13, 792.66 కోట్లు లక్ష్యంగా పెట్టగా, ఇప్పటివరకు రూ. 8,315 కోట్లు విడుదలైనట్లు కలెక్టర్ తెలిపారు. ప్రాధాన్యత లేని రంగాల్లో లక్ష్యాన్ని మించి 113.62% రుణాల పంపిణీ జరిగిందని చెప్పారు. మొత్తం రూ.15,820 కోట్ల వార్షిక లక్ష్యానికి 67.13% సాధించినట్లు వివరించారు. వ్యవసాయ ఆధారిత బాపట్ల జిల్లాలో వ్యవసాయ రుణాల లక్ష్యం రూ.12,080 కోట్లు కాగా, ఇప్పటివరకు రూ.7,416 కోట్లు ఇవ్వబడినట్లు చెప్పారు.జిల్లాలో ఉన్న 32,479 పొదుపు సంఘాలకు రుణాలు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటివరకు కేవలం 3,979 సంఘాలకు మాత్రమే రూ.604.02 కోట్లు ఇవ్వడం అసంతృప్తికరమని కలెక్టర్ ప్రశ్నించారు. మహిళలు ఎదిగినప్పుడే గ్రామీణ కుటుంబాలకు స్థిర ఉపాధి కలుగుతుందని, ఈ విభాగంలో బ్యాంకులు వేగం పెంచాలని సూచించారు.కౌలు రైతులకు సి.సి.ఆర్.సి కార్డులు జారీకి 8 వేల లక్ష్యం ఉండగా, ఇప్పటివరకు కేవలం 2,254 కార్డులే ఇచ్చినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. రూ.100 కోట్ల రుణాల లక్ష్యానికి కేవలం రూ.13.62 కోట్లు మాత్రమే విడుదల కావడం విచారకరమని తెలిపారు.మత్స్యకారులకు 7,228 కిసాన్ కార్డులు ఇచ్చినప్పుడు, కౌలు రైతుల విషయంలో ఆలస్యం ఎందుకని బ్యాంకర్లను నిలదీశారు. సమావేశంలో ఆర్‌బిఐ ఎల్‌డిఓ అభిషేక్, ఎల్‌డిఎం శివకృష్ణ, నాబార్డ్ డీడీఎం రవికుమార్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ మాధురి, జాతీయ బ్యాంకుల అధికారులు పాల్గొన్నారు

# బద్వేల్ అర్బన్ 2 ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన జయరాములు




**బద్వేల్ డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ అర్బన్ 2 ఎస్సైగా యు వై జయరాములు సోమవారం బాధ్యతలు చేపట్టారు. బదిలీలో భాగంగా కడప ట్రాఫిక్ లో విధులు నిర్వహిస్తున్న ఎస్సై జయరాములు బద్వేల్ అర్బన్ 2 ఎస్సైగా బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బద్వేల్ పట్టణంలో శాంతి భద్రతల పరిరక్షణకు తన వంతు కృషి చేస్తానన్నారు. పట్టణంలో ఎక్కడైనా అసాంఘిక కార్యక్రమాలు, జూదం, అక్రమ మద్యం తదితర వాటిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. నేరాలను అదుపులో ఉంచడానికి తన వంతు కృషి చేస్తానని ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం ఆయనకు పోలీస్ సిబ్బంది అభినందనలు తెలిపారు.

# వేరుశెనగ విత్తనాల పంపిణీకి రైతుల స్పందన



**గుడిబండ, డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి) :** గుడిబండ:రబీ సీజన్‌లో వాణిజ్య పంటల సాగును ప్రోత్సహించేందుకు గుడిబండ మండల వ్యాప్తంగా వేరుశెనగ విత్తన కాయల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించింది. మంగళవారం సిసి గిరి గ్రామంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో తెదేపా ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మంజునాథ్, వ్యవసాయ శాఖ అధికారులతో కలిసి రైతులకు విత్తనాలను అందజేశారు.ఈ సందర్భంగా మంజునాథ్ మాట్లాడుతూ, “రైతుల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. అందుబాటులో ఉన్న విత్తనాలను వినియోగించి అధిక దిగుబడులు సాధించాలి” అని సూచించారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో విత్తనాలు సిద్ధంగా ఉన్నాయని, రైతులు సమయాన్ని వృథా చేయకుండా సాగు ప్రారంభించాలని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.కార్యక్రమంలో సిసి గిరి సచివాలయ వ్యవసాయ అధికారి జ్యోతి, మందలపల్లి పంచాయతీకి చెందిన పలువురు రైతులు పాల్గొన్నారు. మండల వ్యాప్తంగా వేరుశెనగ పంటపై రైతులు ఆసక్తి చూపుతున్నారని అధికారులు వెల్లడించారు.

# మాజీ స్పీకర్ తమ్మినేనిని కలిసిన జిల్లా అధ్యక్షులు ధర్మాన కృష్ణదాస్ ,పరిశీలకులు కుంభ రవిబాబు

**– నియోజకవర్గ , జిల్లా రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా చర్చ**



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :** మాజీ స్పీకర్ ,వైకాపా రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం ను మాజీ డిప్యూటీ సీఎం , జిల్లా పార్టీ అధ్యక్షులు అయినటువంటి ధర్మాన కృష్ణదాస్ ,జిల్లా పరిశీలకులు కుంభ రవిబాబు మర్యాదపూర్వకం కలిశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ , జిల్లా రాజకీయ పరిస్థితులపై విస్తృతంగా చర్చించారు. పార్టీ బలోపేతమే ధ్యేయంగా పలు అంశాలపై ,చేపట్టబోయే ప్రణాళికలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ( పార్లమెంట్ ) కార్యదర్శి కరిమి రాజేశ్వర రావు , యువ నాయకులు చిరంజీవి నాగ్ పాల్గొన్నారు.

# పదవ తరగతి విద్యార్థులకు యూటీఎఫ్ స్టడీ మెటీరియల్ పంపిణీ.



శెట్టూరు మండలంలో పన్నెండు పాఠశాలల్లో పదవ తరగతి చదువుతున్న సుమారు ఆరు వందల మంది విద్యార్థులకు మండల ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యూటీఎఫ్) ఆధ్వర్యంలో 48,000 రూపాయల విలువ చేసే స్టడీ మెటీరియల్ ను విద్యార్థులకు పంపిణీ చెయ్యడం జరిగింది.స్టడీ మెటీరియల్ ను శెట్టూరు మండల తహశీల్దార్ ఈశ్వరమ్మ,మండల విద్యాధికారి శ్రీధర్,శెట్టూరు ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఫిరోజ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ ను ఆవిష్కరించడం జరిగింది.రాష్ట్రంలోనే అత్యంత నిష్ణాతులైన ఉపాధ్యాయులచే తయారు చేయబడిన ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,ప్రతి సంవత్సరం ఈ స్టడీ మెటీరియల్ నుండి 70 - 80 మార్కులకు ప్రశ్నలకు వస్తున్నాయని,పిల్లలు ఈ మెటీరియల్ ను చక్కగా ఉపయోగించుకుని మంచి మార్కులతో పదవ తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తీర్ణత సాధించాలని అభిలాషించారు.ఈ కార్యక్రమంలో శెట్టురు మండల తహశీల్దార్ ఈశ్వరమ్మ,మండల విద్యాధికారి శ్రీధర్,కస్తూర్బా బాలికల పాఠశాల ప్రిన్సిపాల్ లలిత,యూటీఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈశ్వరయ్య,జిల్లా కార్యదర్శి అబ్దుల్ వహబ్,జిల్లా ఆడిట్ కమిటీ మెంబెర్ ఓబులేష్,మండల అధ్యక్షులు రాజన్న,ప్రధాన కార్యదర్శి అజయ్,కోశాధికారి వెంకటేషులు,యూటీఎఫ్ సీనియర్ నాయకులు తిప్పేస్వామి,ఈరన్న,మారెప్ప, తిమ్మరా యుడు,చిరంజీవి,అర్. మహేష్, వెంకటేషులు,మంజునాథ,వన్నప్ప,విరఓబులు మరియు మండలంలోని హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## వేలేరుపాడు ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి'కి ప్రజల ఉత్సాహభరిత హాజరు.

ప్రతి ఫిర్యాదుకు తక్షణ పరిష్కారం భరోసా -పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.





**డిసెంబర్ 09: (ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి ) :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక 'జనవాణి' కార్యక్రమం విశేష స్పందనను సొంతం చేసుకుంది. కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రజలు హాజరై తమ సమస్యలను నేరుగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు తెలియజేశారు.ఎమ్మెల్యే ప్రతి ఫిర్యాదుదారునితో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలను విని, తక్షణ పరిష్కారం కోసం సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ, "ప్రజల సమస్యలను నేరుగా వినడం, వాటిని వెంటనే పరిష్కార దిశగా తీసుకెళ్లడం మా ప్రభుత్వ ప్రధాన లక్ష్యం. ప్రతి అభ్యర్థనను నమోదు చేసి సంబంధిత అధికారులచేత త్వరితగతిన చర్యలు చేయిస్తాం" అని పేర్కొన్నారు.జనవాణి కార్యక్రమం పట్ల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు. "ఇక సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాలు తిరగాల్సిన అవసరం లేదు. ఎమ్మెల్యే స్వయంగా ప్రజల మధ్యకు వచ్చి వినడం నిజంగా శ్లాఘనీయం" అని స్థానికులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గడ్డమనగు రవికుమార్, మండల ప్రెసిడెంట్ గణేసుల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, దేవిరెడ్డి సుధాకర్ రెడ్డి, పోడియం తులసి, సోషల్ మీడియా ఇంచార్జ్ కొవ్వల క్రాంతి కుమార్, బిజెపి ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, టిడిపి నాయకులు చీమల వెంకటేశ్వర్లు, యాళ్ల శంకరం, కోటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు, మహిళలు, యువత, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.


## దల్లవలస గ్రామంలో పర్యటించిన పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ జాతీయ అధ్యక్షులు మాధవరావు

– ఆహ్వానించిన జిల్లా అధ్యక్షులు అచ్యుత రావు



**పొందూరు , ప్రజాజ్యోతి న్యూస్ :**పొందూరు లో నిర్వహించిన పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పబ్లిక్ ఫర్ సోషల్ జస్టిస్ ఫౌండర్ , జాతీయ అధ్యక్షులు దగ్గుపాటి మాధవరావు సమావేశం అనంతరం మండలం దల్లవలస గ్రామంలో పర్యటించారు. జిల్లా అధ్యక్షులు అచ్యుత రావు ఆహ్వానం మేరకు గ్రామానికి చేరుకుని అతని స్వగృహానికి వెళ్లారు. దీంతో ఆయనను అచ్యుతరావు తన కుటుంబ సభ్యులతో సాదరంగా ఆహ్వానించారు. అనంతరం పుష్పగుచ్చం అందజేసి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు.

## దళిత నాయకులు సమక్షంలో ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జి.నాగరాజు కు ప్రత్యేక సన్మానం.



**కళ్యాణదుర్గం : డిసెంబర్ 8,( ప్రజా జ్యోతి),డివిజన్ ఇంఛార్జి శివశంకర్. :** నేడు కుందుర్పి మండలంలోని వైఎస్సార్సీపీ దళిత నాయకులు అందరూ కలిసి నూతనంగా ఎన్నుకోబడిన వైసీపీ స్టేట్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ జి.నాగరాజు గారిని పూలమాలవేసి, దుశ్శావాలతో ఘనంగా సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారికి,జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి గారికి,కళ్యాణదుర్గం సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్యకి,మండల నాయకుల ఆదేశాలు మేరకు కలిగులిమి జి.నాగరాజు గారిని స్టేట్ ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ గా నియమించినందుకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా కుందుర్పి మండల వైసిపి దళిత నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో దళిత నాయకులు కృష్ణాపురం బాబు,అన్వేష్,తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

# వేలేరుపాడు మండలంలో రూ. 5.50 కోట్ల వ్యయంతో కొత్త రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన.





పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు.

**డిసెంబర్..9(ప్రజాజ్యోతి పోలవరం ప్రతినిధి) :** పోలవరం నియోజకవర్గం వేలేరుపాడు మండల పరిధిలో మొత్తం రూ. 5 కోట్ల 50 లక్షల అంచనా వ్యయంతో చేపడుతున్న శాశ్వత రహదారి నిర్మాణ పనులకు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,"మండలంలోని గ్రామాలకు సమగ్ర రవాణా సౌకర్యాలు కల్పించేందుకు నాణ్యమైన రహదారి నిర్మాణ పనులకు ప్రాధాన్యతనిస్తున్నాం. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. ప్రతి రహదారి పనిని వేగంగా, నాణ్యతతో పూర్తి చేయాల్సిందిగా సంబంధిత శాఖకు ఆదేశించాం" అని పేర్కొన్నారు. శంకుస్థాపన చేసిన రహదారి మార్గాలువినాయకపురం – రెడ్డిగూడెం క్రాస్ రోడ్, రెడ్డిగూడెం క్రాస్ రోడ్ – కోయిదా రోడ్, వసంతవాడ – రుద్రం కోట రోడ్, రుద్రంకోట – వేలేరుపాడు రోడ్, కుక్కునూరు అశ్వరావుపేట – రెడ్డిగూడెం క్రాస్ రోడ్. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గణేసుల ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి పోట్ల మోహన్ దొర, దేవి రెడ్డి సుధాకర్ రెడ్డి, పోడియం తులసి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ కొవ్వల క్రాంతి కుమార్, రాయల రవికుమార్, మంచర్ల సమ్మయ్య, సోడే కళ్యాణ్, టీం లోకేష్ అధ్యక్షులు బుడిపుటీ సురేష్, సావిలి ఆనందరావు, టిడిపి సీనియర్ నాయకులు చీమల వెంకటేశ్వర్లు, యాళ్ల శంకరం, కొర్రి కౌశిక్, బిజెపి ప్రధాన కార్యదర్శి సారే బాబ్జి, అలాగే వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, వీర మహిళలు పాల్గొన్నారు.

# విజయవంతమైన కోటి సంతకాల సేకరణ

– ప్రజల అభిప్రాయాలతో కూటమిప్రభుత్వం పై స్పష్టమైన వ్యతిరేకత

– కోటి సంతకాలతో ప్రభుత్వం కళ్ళు తెరిపించిన ప్రజలు : మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం







**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్:**చంద్రబాబు నాయుడు ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రవేట్ పరం చేయాలనే ఆలోచనకు వ్యతిరేకంగా వైకాపా అధినేత , మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశానుసారం చేపట్టిన కోటి సంతకాల సేకరణ విజయవంతం అయిందని మాజీ స్పీకర్ , రాష్ట్ర రాజకీయ వ్యవహారాల కమిటీ సభ్యులు తమ్మినేని సీతారాం అన్నారు.పాతపట్నం నియోజకవర్గం ఎల్ ఎన్ పేట మండలంలో మాజీ ఎమ్మెల్యే రెడ్డి శాంతి ఆధ్వర్యంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ ప్రతులను జిల్లా కార్యాలయానికి పంపే సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా తమ్మినేని సీతారాం మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు అధికారం చేపట్టాక వైద్య విద్య విద్యార్థులకు అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రభుత్వ వైద్యాన్ని ప్రైవేటీకరణ చేస్తూ కార్పొరేట్ లతో సామాన్య , పేద , మధ్య తరగతి వర్గాలను దోపిడీకి గురిచేస్తున్నారన్నారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టాక ఒక్కసారిగా రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాల ఏర్పాటుకు శ్రీకారం చుట్టారన్నారు. వీటిలో 5 మెడికల్ కాలేజీలను గత వైకాపా ప్రభుత్వ హయంలోనే ప్రారంభించడం జరిగిందన్నారు. పేద విద్యార్థులకు ప్రజలకు మెడికల్ విద్యను , వైద్యాన్ని చేరువ చేయాలనే సంకల్పంతో వైఎస్ జగన్మోహన్ రెడ్డి సంకల్పించిన కార్యక్రమానికి చంద్రబాబు ప్రభుత్వం తూట్లు పొడిస్తుందన్నారు. అనాలోచిత,స్వార్థపూరిత నిర్ణయాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు .ప్రజా వ్యతిరేక విధానమైన మెడికల్ కళాశాల ప్రవేటీ కరణపై తమ అభిప్రాయాలను ప్రజలు కోటి సంతకాల కార్యక్రమం ద్వారా స్పష్టంగా తెలియజేశారన్నారు. కోటి సంతకాలతో కూటమి ప్రభుత్వానికి ప్రజలు బుద్ధి చెప్పేందుకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పార్టీ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

## మలేరియా వ్యాధి మనతో మొదలవుతుంది పోస్టర్ ఆవిష్కరణ

డెంగు పై పోరాటానికి కదలిరండిసీజనల్ వ్యాధులపై నిఘా ఉంచాలి
సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య



**లక్కిరెడ్డిపల్లి డిసెంబర్ 09 ప్రజా జ్యోతి :** అన్నమయ్య జిల్లా లక్కిరెడ్డిపల్లి మండలం సీజనల్(కాలానుగుణ )వ్యాధులపై ఎప్పటికప్పుడు క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలని లక్కీరెడ్డి పల్లి మలేరియా సబ్ యూనిట్ అధికారి జి.జయరామయ్య అన్నారు. స్థానిక సి. హెచ్. సి లో లక్కీరెడ్డి పల్లి మలేరియా సబ్ యూనిట్ పరిధిలో గల 06 పి. హెచ్. సి ల హెల్త్ అసిస్టెంట్ లతో సీసనల్ వ్యాధుల నియంత్రణ పై సమీక్ష సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సబ్ యూనిట్ అధికారి జి. జయరామయ్య మాట్లాడుచు పురుష ఆరోగకార్యకర్తలు ప్రతీ రోజు తమకు కేటాయించిన గ్రామాలను సందర్శించి లార్వా మరియు జ్వరాల సర్వే లను నిర్దేశించిన ఫార్మేట్ ప్రకారం నిర్వహించాలని, జ్వరపు కేసులను గుర్తించి వారి నుండి రక్త నమూనాలను సేకరించాలని, గ్రామాల్లోకి అపరిశుభ్ర పారిశుధ్య వాతావరణం ఉంటే అనగా డ్రైనేజ్ బ్లాక్, దిబ్బలు, ట్యాంక్ క్లీనింగ్ వంటివి కూడా అంటువ్యాధులు ప్రభలే అవకాశం ఉంది కావున అటువంటి పరిస్థితి ఉంటే పంచాయతీ రాజ్ శాఖ వారి నోటిస్ కు తీసుకు పోవాలి. ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడం కోసం లైన్ డిపార్ట్మెంట్ల యొక్క సహాయం తీసుకొని ఔటబ్రేక్స్ రాకుండా చేయవలసిన భాద్యత మనందరి పైన ఉందని చేసిన పనికి డాకుమెంటేషన్ ఉంచుకోవాలని తెలిపారు. డెంగీ, మలేరియా పాజిటివ్ కేసులు వస్తే రెస్పాన్స్ టీమ్ సిద్ధంగా ఉండాలని హెచ్చరిక చేశారు.ఫ్రైడే డ్రైడే నిక్కచ్చిగా అమలు చెయాలని సూచనలు చేశారు. అనంతరం రికార్డులు పరిశీలించి హెల్త్ అసిస్టెంట్ లకు తగు సూచనలు చేశారు.ఈ కార్యక్రమం లో గాలివీడు, నూలివీడు, వీరబల్లి, దేవలం పల్లి, కోణంపేట రామాపురం పి. హెచ్. సి ల పరిధిలో పనిచేసే పురుష ఆరోగ్య కార్యకర్తలుపాల్గొన్నారు.

## పిల్లల పోషణ, ఎదుగుదల మరియు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడంలో ఐసిడిఎస్ శాఖ పాత్ర కీలకం.

జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





**రాయచోటి,డిసెంబర్ 09 ప్రజా జ్యోతి :** పిల్లల పోషణ, ఎదుగుదల మరియు ఆరోగ్య ఫలితాలను మెరుగుపరచడానికి ఐసిడిఎస్ శాఖ అధికారులు మరియు సిబ్బంది కృషి చేయాలనిసిడి పిఓ, సూపర్వైజర్లను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ సమావేశ మందిరంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలోని బాల సంజీవిని టి హెచ్ ఆర్ డిస్ట్రిబ్యూషన్, గ్రోత్ రిపోర్ట్ పోషన్ ట్రాకర్, పిఇఎస్ హాజరు, బిఎస్ కిట్, తదితర అంశాలపై సిడిపిఓలు, సూపర్వైజర్లతో జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సమావేశాల్లో ఎక్కువ శాతం విద్యా, ఆరోగ్యం, స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ఎక్కువ శాతం బడ్జెట్ కేటాయించడం జరుగుతోందన్నారు. ఈ అంశాన్ని బట్టి ప్రభుత్వాలు స్త్రీ శిశు సంక్షేమ శాఖకు ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత ఇస్తుందో తెలుసుకోవాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా గర్భిణీ స్త్రీలకు, పాలిచ్చే తల్లులకు ఎన్నో వేల కోట్ల రూపాయలతో పోషక విలువలతో కూడిన ఆహార పదార్థాలు అందజేయడం జరుగుతుందన్నారు. అంగన్వాడీ కేంద్రాల ద్వారా పిల్లలకు అందించే ఆహారం వల్ల దేశ అభివృద్ధికి ఎంతగానో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. ఐసిడిఎస్ సిబ్బంది కిట్స్ పంపిణీ చేయడం మాత్రమే కాకుండా ఫలితాల ఆధారిత పనితీరుపై దృష్టి సారించాలని కిట్స్ పంపిణీ తర్వాత హిమోగ్లోబిన్ పెరిగిందా లేదా, హైట్ గ్రోత్,వెయిట్ గ్రోత్ వచ్చాయా లేదా అనే విషయాన్ని గమనించి వారికి కావాల్సిన సలహాలు సూచనలు అందివ్వాలని అన్నారు. గర్భిణీలలో హిమోగ్లోబిన్ తగ్గుదలలో పీలేరు, బొమ్మను చెరువు, వైకోట, కలకడ కేంద్రాలలో ఎక్కువగా ఉన్నాయని పురోగతి సాధించాలని అన్నారు. ఈ అంశంపై ఐ సి డి ఎస్ పి డి ప్రతిరోజు మానిటరింగ్ చేయాలని ఆదేశించారు. అండర్ వెయిట్ లో వాల్మీకిపురం చిట్వేల్ బి కొత్తకోట తదితర ప్రాంతాలు వెనుకబడి ఉన్నాయని వాటిలో పురోగతి సాధించాలని అన్నారు. రాష్ట్రంలో స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమాలు అన్నింటిలో మెరుగైన ఫలితాలు సాధించి, మెరుగైన స్థానాన్ని సాధించేందుకు కృషి చేయాలని సూచించారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ పిడి హైమవతి,జిల్లా లోని సిడిపిఓలు, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తుంది- భూమాత సంరక్షణ కార్యక్రమంలో ఏఓ ఎస్ సరిత




**నందవరం డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి):** వ్యవసాయ శాఖ మండల వ్యవసాయ అధికారిణి ఎస్ సరిత ఆధ్వర్యంలో హాలహర్వి గ్రామం లో పొలం పిలుస్తుంది, భూమాత సంరక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగినది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేల మానవునికి ప్రకృతి ప్రసాదించిన గొప్ప సహజ సంపద వాతావరణంలో వచ్చే మార్పులను గమనిస్తూ సహజ వనరులైన నేల నీరు గాలి మరియు భూసారాన్ని కాపాడుకుంటూ నాణ్యమైన అధిక దిగుబడును సాధించాలి. దీనిలో భాగంగా రైతులు అవగాహనతో పంట కోసిన తర్వాత మిగిలిన పంట అవశేషాలైనా మిగిలిపోయిన మొక్క భాగాలు అనగా వరి చెత్త,పత్తి కట్టే, కందికట్టే, మిరప కట్టే మిగిలిన అవశేషాలు భూసార పరిరక్షణకు మరియు సేంద్రియ వ్యవసాయానికి బాగా ఉపయోగపడతాయి.పంట అవశేషాలు ను కాల్చటం వలన కలిగే అనార్ధాలు,వాతావరణం కలుషితం అవుతుంది, కాల్చటం వలన విష వాయులైన కార్బన్డయాక్సైడ్,మీథేన్, నైట్రాస్ ఆక్సిడె వలన వాతావరణం లో వేడి పెరుగుతుంది అలాగే భూతాపం పెరుగుతుంది. ఒక టన్ను ఎండు గడ్డి కాల్చటం వలన 3 కేజీల ధూళి,60 కేజీల కార్బన్ మోనాక్సైడ్,1460కేజీ ల కార్బన్డయాక్సైడ్ విడుదల అవుతుయి.కాల్చడం వలన నేల ఉష్ణోగ్రతలు పెరిగి మొక్కలకు ఉపయోగపడే అతి విలువైన బాక్టీరియా మరియు సిలింద్రాలు నాశనం అవుతాయి. నేలలో తేమశాతం తగ్గిపోయి పంట దిగుబడి పైన ప్రభావం పడుతుంది.పంట అవశేషాలను కాల్చడం వలన నేల ఆరోగ్యం దెబ్బతిని భూసారం తగ్గిపోతుంది.పంట అవశేషాలు సద్వినియోగం వలన లాభాలు. పంట అవశేషాలు నేలలో కలియ దున్నడం వలన విలువైన సేంద్రియ పదార్థం నేలకు అందుతుంది. నేల భౌతిక మరియు రసాయన స్థితిగతులు మెరుగవుతాయి. పోషకాలు లోపలి పొరలోనికి కొట్టుకొని పోకుండా కాపాడుతుంది.నేల ఉదజని సూచికను తటస్థంగా ఉంచుతుంది. మరియు క్షార గుణాన్ని తగ్గించవచ్చు,పంట అవశేషాలతో నేలను కప్పి ఉంచడం వలన తేమ శాతం పెరుగుతుంది.నేలలు సేంద్రీయ కర్బనం నత్రజని,భాస్వరం, పొటాషియం తదితర పోషకాల లభ్యత పెరుగుతుంది.నేలలో సూక్ష్మ జీవులు వృద్ధి చెందుతుంది అని తెలియ జేశారు.పొలం పిలుస్తుంది లో భాగంగా మొక్క జొన్న పంట లను పరిశీలించడం జరిగింది కత్తెర పురుగు ఉధృతి ఎక్కువగా ఉండటం వలన నివారణ చర్యలు తెలియ జేశాము.

### మొక్క జొన్న లో కత్తెర పురుగు నివారణ చర్యలు

వేసవి దుక్కులు లోతుగా దున్నడం వలన గుడ్లు,కోశ స్థ దశలను భూమి పైకి తెచ్చి సూర్యకాంతితో నశించేలా చేయాలి. పంట మార్పిడి చేయాలి,పొలం చుట్టూరా ఆకర్షక పంటలను వేయాలి, లింగాకర్షణ బుట్టలు ఎకరాకు 4 నుండి 5 వరకు పెట్టాలి, జీవ నియంత్రణ చర్యలలో భాగంగా బావేరియా బసానీయ వంటి బయోపెస్టీసైడ్ ను ఉపయోగించాలి. రసాయనిక చర్యలలో భాగంగా క్లోరోపైరీఫాస్ లేదా క్వినల్ ఫాస్ ఎకరాకు 500%ఎశ్రీ% పిచికారి చేయాలి. ఇమామేక్టిన్ బెంజియేట్ ఎకరాకు 100%స్త్రఎ% మరియు 1లీటర్ వేపనూనె తో కలిపి పిచికారీ చేయాలి కార్యక్రమం లో భాగంగా మండలం మీద పీఎం కిసాన్ ఈ - కేవైసీ పెండింగ్ లో ఉన్న 98 రైతులు చేయించుకోవాలి అని తెలియజేశారు.ఈ కార్యక్రమం లో రైతులు మరియు వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రెడ్లదిన్నెలో ఆర్జీయం పశువైద్య శిబిరం రైతులకు నిపుణుల సేవలు అందించిన వైద్య బృందం..!





### గరకోశ వ్యాధులపై ప్రత్యేక చికిత్స రెడ్లదిన్నె గ్రామంలో ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ..!

**దుత్తలూరు డిసెంబర్ 9(ప్రజా జ్యోతి న్యూస్):** దుత్తలూరు మండల పశువైద్య శాఖ ఆధ్వర్యంలో విజయవంతమైన శిబిరందుత్తలూరు మండలం రెడ్లదిన్నె గ్రామంలో మంగళవారం రాష్ట్రీయ గోకుల్ మిషన్ (ఆర్జీయం) ఆధ్వర్యంలో గరకోశ వ్యాధుల చికిత్సా శిబిరం ఘనంగా నిర్వహించారు. గ్రామ సర్పంచ్ ఉండేలా నాగమ్మ అధ్యక్షతన జరిగిన ఈ శిబిరంలో పశువుల ఆరోగ్య పరిరక్షణ, గరకోశ సంబంధిత వ్యాధుల నిర్ధారణ, చికిత్స, మరియు అవగాహనపై నిపుణులు రైతులకు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ఈ ఓ కోవూరు నుండి డా. ఈ. శ్రీనివాసరావు, దుత్తలూరు ఏడి డా. కె. సురేష్ బాబు, నందిపాడు విఎస్ డా. మధు, గండిపాలెం విఎస్ డా. ఎస్.వి. రాఘవేంద్ర పాల్గొని పశువులను పరీక్షించి అవసరమైన చికిత్స అందించారు. దుత్తలూరు మండల పశువైద్య సిబ్బంది మరియు గ్రామస్థులు శిబిరంలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. రైతులకు పశుసంరక్షణలో శాస్త్రీయ పద్ధతుల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, గర్భధాణ సమస్యలు నివారించడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు. గ్రామ ప్రజలు ఈ శిబిరం వల్ల ఎంతో ప్రయోజనం కలిగిందని అభినందించారు.

# పదోన్నతి పొందిన ఐదుగురు డిప్యూటీ ఎంపిడివోలకు బాపట్లలో ఘన సన్మానం



**బాపట్ల డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల మండలంలో గ్రేడ్-1 పంచాయతీ కార్యదర్శులుగా విధులు నిర్వహిస్తూ ఇటీవల డిప్యూటీ ఎంపిడివో హెూదాకు పదోన్నతి పొందిన ఐదుగురు అధికారులను మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. బి.వి. జనార్ధన రాజు, పల్నాటి శ్రీరాములు, బి. సుధాకర్, జున్ను మరియమ్మ, షేక్ అబ్దుల్ ఖాదర్ జిలానీ పదోన్నతి పొందిన అధికారుల్లో ఉన్నారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంపీపీ చిన్నపోతుల హరిబాబు మాట్లాడుతూ, సుదీర్ఘ కాలంగా పంచాయతీ శాఖలో ప్రజలతో నేరుగా పనిచేసి, గ్రామాల అభివృద్ధిలో విశేష సేవలు అందించిన మా పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం ఇచ్చిన పదోన్నతులు ఎంతో గౌరవకరమైనవి. వీరు కొత్త హెూదాలలోనూ పేదలకు మరింత చేరువై, సేవ భావనను మరింత బలపరుస్తారని విశ్వసిస్తున్నాం అని పేర్కొన్నారు. ఎంపిడీవో బాబు రావు మాట్లాడుతూ,గ్రామీణ పరిపాలనలో కీలక స్థానం కలిగిన పంచాయతీ కార్యదర్శులు తమ అంకితభావం, క్రమశిక్షణతో ప్రతిష్టత సాధించి పదోన్నతి పొందడం అభినందనీయమైన విషయం అన్నారు. పదోన్నతి పొందిన వారు కొత్త బాధ్యతల్లో మరింత ప్రతిభ కనబరుస్తారనే అభిలాషను వ్యక్తం చేశారు. సన్మాన కార్యక్రమానికి అధ్యక్షత వహించిన డిప్యూటీ ఎంపిడీవో జి. రామకృష?, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ మోహన్ రావు, వెలుగు ఏపీఎం సురేష్, పంచాయతీ కార్యదర్శులు, ఎంపిడీవో కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.కార్యక్రమం ముగింపు సందర్భంగా సత్కరించబడిన ఐదుగురు అధికారులు తన పై అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు

# అఖిల భారత రెడ్డి సంఘంలో దువ్వూరు మండలంలోని వారికీ పలువురికి పదవులు


జిల్లా కార్యదర్శిగా భూమిరెడ్డిపల్లి వెంకట శివారెడ్డి


మండల యువజన అధ్యక్షులుగా జక్కు ప్రదీప్ కుమార్ రెడ్డి

**దువ్వూరు,డిసెంబరు 09 ( ప్రజా జ్యోతి )** అఖిల భారత రెడ్డి సంఘము వైయస్సార్ జిల్లా కార్యదర్శిగా భూమిరెడ్డి పల్లె వెంకట శివారెడ్డి, దువ్వూరు మండల యువజన విభాగం అధ్యక్షులుగా జక్కు ప్రదీప్ కుమార్ రెడ్డి లను నియమించినట్లు జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి మంగళవారం తెలిపారు.ఈ సందర్భంగా రెడ్డి సంఘం జిల్లా అధ్యక్షులు మంచాల రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర అధ్యక్షులు నారుపల్లె జగన్ మోహన్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి మురుకూటి రామ భూపాల్ రెడ్డి, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పొన్నపురెడ్డి శకుంతలా రెడ్డి ఆదేశాల మేరకు వైయస్సార్ జిల్లాలో పదవులు నియామకం జరిగినట్లు తెలిపారు. అందులో భాగంగా దువ్వూరు మండలం చల్లబసాయపల్లె గ్రామానికి చెందిన వెంకట శివారెడ్డిని జిల్లా కార్యదర్శిగా, మాచనపల్లె గ్రామానికి చెందిన ప్రదీప్ కుమార్ రెడ్డి ని మండల యువజన విభాగం అధ్యక్షులుగా ప్రకటించినట్లు తెలిపారు.వివిధ పదవులు పొందిన వారికి అఖిల భారత రెడ్డి సంఘము తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు అని తెలిపారు.మీ నాయకత్వంలో రెడ్డి యువత, మహిళాలు ఐక్యంగా ముందుకు సాగి, సమాజాభివృద్ధి దిశగా మరింత కృషి చేస్తారని మనస్ఫూర్తిగా ఆశిస్తున్నాము.రెడ్డి సమాజం ఐక్యమే మన బలం మీ సేవా ప్రయాణం విజయవంతం కావాలని హృదయపూర్వకంగా కోరుకుంటున్నాము అని తెలిపారు.

# వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు మెంబర్ గా శ్రీనివాస్ యాదవ్



**కాకినాడ జిల్లా డిసెంబర్ 9( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్):** డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆత్రేయపురం మండలం వాడపల్లి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానం ట్రస్ట్ బోర్డు సభ్యులుగా కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్ నియమితుల య్యారు. కాకినాడ జిల్లా టీడీపీ బిసి సెల్ ప్రధాన కార్యదర్శిగా, అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం నియోజకవర్గ టిడిపి పరిశీలకులుగా వ్యవహరిస్తున్న కొల్లుబోయిన శ్రీనివాస్ యాదవ్‌కు టిడిపి అధినేత, సీఎం చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ ఆదేశాల మేరకు ఈ బాధ్యతలు అప్పగించారు.?సేవా తత్పరతే గుర్తింపుపార్టీలో ఎన్నో కీలక పదవులు చేపట్టిన శ్రీనివాస్ యాదవ్.. నిత్యం ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, సేవా కార్యక్రమాల్లోనూ ముందుంటారని పేరుంది. హిందూ ధర్మం పట్ల ఆయనకున్న అంకితభావం, ఆలయాల అభివృద్ధిపై ఆయనకున్న శ్రద్ధను గుర్తించి ప్రభుత్వం ఈ పదవిని కట్టబెట్టింది.?అభివృద్ధే లక్ష్యంఈ సందర్భంగా శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ "కలియుగ ప్రత్యక్ష దైవం అయినా వాడపల్లి వెంకన్న ఆలయ సేవలో భాగస్వామినవ్వడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన వసతులు కల్పించడంలోనూ, ఆలయ అభివృద్ధి, సంప్రదాయాల పరిరక్షణలోనూ నా వంతు కృషి చేస్తాను" అని తెలిపారు.?వెల్లువలా అభినందనలు:నూతన బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాస్ యాదవ్‌ను పలువురు టీడీపీ రాష్ట్ర మరియు జిల్లా నాయకులు, కార్యకర్తలు కలిసి పూలమాలలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు.

# విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల నూతన కార్యవర్గాన్ని సన్మానించిన బద్దిరెడ్డి గోవింద్



**కాకినాడ జిల్లా డిసెంబర్ 9( రాజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ):**ఏలేశ్వరంలో నూతనంగా ఎన్నికకాబడిన శ్రీ విఘ్నేశ్వర భవన నిర్మాణ కార్మికుల సంఘం కార్యవర్గం సభ్యులు వైసీపీ రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి బదిరెడ్డి సతీష్ గోవింద్ బాబుని మర్యాదపూర్వకంగా కలిసారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నిక కాబడిన అధ్యక్షుడు గెద్దా అప్పన్న,ఉపాధ్యక్షుడు ధనేడి చిన్నాలను శాలువా,పూలమాలతో సన్మానించారు.నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.సంఘ అభ్యున్నతికి పాటుపడాలని ఈ సందర్భంగా వారికి సూచించారు.ఈ కార్యక్రమంలో ఏలేశ్వరం నగర పంచాయతీ వైసిపి నాయకులు పేకల జాన్,జువ్విన వీర్రాజు,గొడుగు నాగేంద్ర,గుండుబిల్లి చక్రం,ఆకుల అనంద్,దత్తి రాజా తదితరులు పాల్గొన్నారు.

# యర్రవరంలో ఉన్న నల్లల తమ్మయ్య చెరువుని ఆధునికరించాలని రైతులు ఆవేద



**కాకినాడ జిల్లా డిసెంబర్ 9( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం,ఏలేశ్వరం మండలం యర్రవరంలో గల నల్లల తమ్మయ్య చెరువు పల్లపు,మెరక,నీటి సరఫరా అయ్యే కుచాలు శిధిలావస్థకు గురి అవుతున్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.సుమారు 654 ఎకరాల వ్యవసాయ పంట పొలాలకు ఈ చెరువు ద్వారా సాగు నీరందేదని తెలిపారు.రాను రాను ఈ చెరువు పొర్లు,పల్లపు,మెరక కుచాలు శిధిలమవుతున్నా సంబంధిత నీటి పారుదల శాఖ అధికారులు పరిశీలించకపోవడం దురదృష్టకరమని రైతులు వాపోతున్నారు.ఈ సందర్భంగా రైతు మైరాల కనకారావు మాట్లాడుతూ పర్యవేక్షణ లోపంతో నల్లల తమ్మయ్య చెరువు ఆక్రమణలకు గురవుతుందని, తెలిపారు.వర్షాకాలంలో పంటలు మునిగిపోవడం,నీటి ఎద్దడి సమయంలో చెరువులో నీళ్లు లేకపోవడం ఈ సమస్యల వల్లే జరుగుతున్నాయని ఆవేదన చెందారు.యర్రవరం నుండి పేరవరం గ్రామానికి రైతులు రాకపోకలు జరిపేందుకు ఈ చెరువు వద్ద చెక్ డ్యామ్ కడితే రెండు గ్రామాలు రైతులకు వీలుగా ఉంటుందని అన్నారు.చెరువులో పెరుగుతున్న గుర్రపు డెక్కను తొలగించి మరమ్మతులు చేపట్టి రైతులకు నీరు అందించే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కోరారు.

# ఎఫ్రాయిము గ్లోబల్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు ఆర్థిక సహాయం



**తాళ్లపూడి ,డిసెంబర్ 9, ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామంలోని ఇందిరమ్మ కాలనీ లో నివసిస్తున్న నిరుపేద మహిళ అయినా దేగపాటి పోచమ్మ పేగు వ్యాధితో మరియు జాన్ పేటకు చెందిన కండెల్లి వెంకట్రావు కంటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలుసుకునిడాక్టర్ బిషప్ విలియమ్స్, డాక్టర్ గెద్దం మనష్షే బాబు లు ఎఫ్రాయం గ్లోబల్ ఛారిటబుల్ ట్రస్ట్ తరఫున ఇరువురికి ఆర్థిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ గెద్దం మధు బాబు, బిషప్ జోసెఫ్, రాహుల్ బాబు, పాస్టర్ బంగార్రాజు, పాస్టర్ సంతోష్ బాబు, పిట్టా శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# సామర్లకోట ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన ఎం రాజా



**కాకినాడ జిల్లా డిసెంబర్ 9( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్ ) :** కాకినాడ జిల్లా సామర్లకోట నూతన ఎస్సైగా ఎం రాజా బాధ్యతలు స్వీకరించారు.అనంతరం జిల్లా ఎస్పి జి బిందు మాధవ్ ని ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా పలువురు ఆయనకు శుభాకాంక్షలు తెలియచేసారు.ఈ సందరరేగా ఎస్సై ఎం రాజా మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణే తన ధ్యేయమని అన్నారు.ప్రజలకు సేవ చేసేందుకు 24 గంటల పాటు పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నానని పేర్కొన్నారు.ఫ్రెండ్లీ పోలీసింగ్ అమలు చేయటంతో పాటు చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి పట్ల కఠినంగా వ్యవహరిస్తానన్నారు.ప్రజలు పోలీస్ శాఖకు సహకారం అందించాలని,ఎలాంటి సమస్యలు ఉన్న నేరుగా పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని పేర్కొన్నారు.

# ఉత్తరకంచిలో ఏవో జోకా అమృత ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం







**కాకినాడ జిల్లా డిసెంబర్ 9 ( ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ఉత్తర కంచి గ్రామంలో రైతు సేవా కేంద్రం నందు మండల వ్యవసాయ శాఖాధికారిణి జోకా అమ ృత ఆధ్వర్యంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఏవో జోకా అమ ృత పలు విషయాలపై రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందరరేగా ఆమె మాట్లాడుతూ రైతులందరూ విత్తన శుద్ధి చేసుకుని విత్తనం మరియు నేల ద్వారా సంక్రమించే తెగుళ్ల,పురుగుల నుండి ఏవిధంగా అప్రమత్తం అవ్వాలో రైతులకు వివరించారు.అదే విధంగా గత సీజన్లో పండించిన పంట అవశేషాలను కాల్చి వేయకుండా వాటిని నేలలో కలియ దున్నడం వలన నేలకొంది పోషకాలు గురించి వివరించారు.మరియు కోతలు అనంతరం రైతులు నేలను ఖాళీగా ఉంచకుండా సంవత్సరం పొడువునా పచ్చదనం ఉండాలంటే ఏదో ఒక పంట వేసి ఉంచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కె మణికంఠ,గ్రామ సర్పంచ్ మంతెన వెంకటరమణ, సుబ్బారెడ్డి సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు,కూటమి నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా తిరువీధి కార్యక్రమం

**- భారీ ఎత్తున అన్న సమారాధన కార్యక్రమం**



**ఆమదాలవలస , ప్రజా జ్యోతి న్యూస్ :**ఆముదాలవలస భవాని దీక్ష 41 రోజు మండల దీక్ష ముగించుకుని భవానీలు వైభవంగా తిరువీధి మహోత్సవం నిర్వహించారు. గ్రామ దేవత అయినటువంటి శ్రీ పాలపోలమ్మ ఆలయం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా ఆమదాలవలస స్వామి కళ్యాణ మండపం ఎదురుగా ప్రశాంతి నగర్ లో ఉన్నటువంటి శ్రీ విజయ దుర్గ ఆలయం దగ్గర వరకు మాల ధారణ గురు భవాని దూసి హాయ్ గ్రేవ్ రావు గురు భవాని , సాయి భవాని ,పేడాడ రాజేంద్ర భవాని ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆముదాలవలస , సరుబుజ్జిలి, శ్రీకాకుళం, ఆముదాలవలస మున్సిపాలిటీ పరిధి నుంచి వందలాది మంది భవాని భక్తులు ఈ తిరువీధి కార్యక్రమంలో పాల్గొన్నారు.అనంతరం సుమారుగా 600 మంది వరకు భవాని భక్తులు, అయ్యప్ప భక్తులు జై శ్రీమన్నారాయణ వెంకటరమణ భక్తులు లకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

# మా కుటుంబాన్ని ఆదుకోండి మనుబోలు మురళీ కుటుంబం వేడుకోలు

## రోడ్డు ప్రమాదంలో వెన్నెముక విరగడంతో మంచానికే పరిమితమైన మురళి...

## ఇప్పటి వరకు దాదాపు ?3 లక్షల వరకు ఖర్చు



**దువ్వూరు, డిసెంబర్ 09 (ప్రజా జ్యోతి)** కడప జిల్లా దువ్వూరు మండలం దువ్వూరు గ్రామానికి చెందిన మనుబోలు మురళీ, అతని భార్య మనుబోలు వెంకటలక్ష్మి దంపతులు ఇద్దరు చిన్న పిల్లలతో జీవనోపాధి కోసం మొక్కల నర్సరీతో పాటు చిన్నపాటి గాజుల వ్యాపారం చేసుకుంటూ కుటుంబాన్ని నెట్టుకొస్తున్నారు. రోజువారీ కూలీతో సమానంగా పనిచేస్తూ, ఏదోలా పొట్ట పోసుకుంటున్న కుటుంబానికి అక్టోబర్ 10 వ తేదీన జరిగిన రోడ్డు ప్రమాదం భారీ కుదుపు తీసుకువచ్చింది.మైదుకూరు నుండి దువ్వూరు ప్రయాణంలో జరిగిన ప్రమాదంమైదుకూరులో పని ముగించుకుని దువ్వూరుకు తిరిగి వస్తుండగా, వారు ప్రయాణిస్తున్న ఆటో వెనుక భాగానికి వేగంగా వచ్చిన కారు ఢీకొట్టింది. ప్రమాద తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ మురళి అప్పట్లో స్వల్ప గాయాలతో బయటపడ్డాడు.అయితే కొద్ది గంటల తర్వాత వెన్ను భాగంలో తీవ్రమైన నొప్పి వచ్చే సరికి పరిస్థితి ఆందోళనకరంగా మారింది.ఈ ఘటన చాపాడు మండలం ద్వారకనగర్ గ్రామ సమీపంలో చోటుచేసుకోగా,చాపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే మురళిని అంబులెన్స్ లో ప్రొద్దుటూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.ప్రభుత్వ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతూ చివరకు ప్రైవేట్ దవాఖానలోనే చికిత్స ప్రొద్దుటూరులో చికిత్స చేయలేమని తెలిపిన వైద్యులు,మురళిని కడప రిమ్స్కు పంపించారు. అక్కడ వైద్యులు పరిశీలించిన తర్వాత "వెన్నెముక విరిగిందో వెంటనే ప్రత్యేక చికిత్స అవసరం" అని చెప్పారు.సరైన చికిత్స కోసం మురళిని కుటుంబ సభ్యులు కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడ వైద్యుల స్పందన సరిగా లేకపోవడంతో మరియు అక్కడ సరైన వసతులు లేవని చెప్పడంతో తిరిగి కడప పట్టణంలోని ప్రైవేట్ హొలిస్టిక్ ఆసుపత్రిలో చేరవలసి వచ్చింది.ఇలా ప్రభుత్వ ఆసుపత్రుల మధ్య తిరుగుతూనే విలువైన సమయం వ ృథా కాగా, చివరకు ప్రైవేట్ ఆసుపత్రిలో వెన్నెముక చికిత్స, స్కానింగ్లు, శస్త్రచికిత్సా పరీక్షలు, ఔషధాలు, మంచం ఛార్జీలు కలిపి ఇప్పటి వరకు దాదాపు ?3 లక్షల వరకు ఖర్చు అయింది. ఇంకా పూర్తిస్థాయి కోలుకునేందుకు మరికొన్ని నెలలు పడుతుందని వైద్యులు చెప్పారు.

ఆదాయం ఆగిపోయి% అప్పులు మాత్రం పేరుకుపోంయమురళి పనిచేసే స్థితిలో లేకపోవడంతో వారి కుటుంబ ఆర్థిక పరిస్థితి మరింత క్షీణించింది. ఒక వైపు చిన్నపాటి వ్యాపారం నిలిచిపోవడం, మరో వైపు పిల్లల చదువులు, ఇంటి అవసరాలుఇవన్నీ భారంగా మారాయి.తమకు ఇప్పుడున్నదంతా మనస్సుతో చేసిన అప్పులు మాత్రమే అని, "డబ్బు లేకపోతే చికిత్స ఎలా చేయాలి?" అని కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతం అవుతున్నారు.

# అధికారులు తో ఎమ్మెల్యే నరేంద్ర వర్మ విస్తృత సమీక్ష





**బాపట్ల డిసెంబర్ 9 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతిని) :** బాపట్ల పట్టణ మున్సిపల్ కార్యాలయ ప్రాంగణంలోని బాపట్ల నియోజకవర్గ విజన్ యాక్షన్ ప్లాన్ యూనిట్ -- సీవీఏపీ - 4) కార్యాలయంలో బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మంగళవారం విస్త ృత సమీక్ష నిర్వహించారు. బాపట్ల మండలం, పట్టణ ప్రాంతాల్లో జరుగుతున్న అభివృద్ధి%--వెలేరే కార్యక్రమాల పురోగతిని పరిశీలిస్తూ తహసీల్దార్, పట్టణ మున్సిపల్ కమిషనర్, వి.ఆర్.ఓలు, సంబంధిత శాఖాధికారులతో ఎమ్మెల్యే సవివం ంగా సమావేశం నిర్వహించారు. సమావేశంలో ప్రజలకు ప్రత్యక్షంగా చేరే సేవలు, సంక్షేమ పథకాల అమలు, భూమి సంబంధిత సమస్యలు, పట్టణ అభివ ృద్ధి పనులు, డ్రైనేజ్-- రోడ్లులైటింగ్ వంటి మౌలిక వసతుల పురోగతిపై అధికారులతో ఎమ్మెల్యే చర్చించారు. అదనంగా ప్రతి విభాగం సమయపాలన, ఫీల్డ్ పర్యవేక్షణ, ప్రజలకు అందుతున్న సేవల నాణ్యతపై పక్కా బాధ్యత తీసుకోవాలని సూచించారు.అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అందించే ప్రయోజనాలు ఎలాంటి ఆలస్యం లేకుండా చేరేలా చూడాలని ఎమ్మెల్యే ఆదేశించారు. ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్న సేవ సంకల్పం--సత్వరసేవ సిద్ధాంతంతో అధికారులు పనిచేయాలి. ప్రజల సమస్యలను విని వెంటనే పరిష్కరించడమే ప్రాధాన్యం అని ఆయన చెప్పారు. మున్సిపల్ పరిధిలో జరుగుతున్న రోడ్లు, కాలువలు, శుద్ధి కార్యక్ర ్మాలు, స్ట్రీట్లైట్ల మరమ్మ తులు, కొత్త పనుల ప్రణాళికలపై కమిషనర్ నుండి వివరాలు తీసుకున్నారు. పనుల్లో నాణ్యత, వేగం, పారదర్శకతపై రాజీ ఉండకూడదని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. తహసీల్దార్ మరియు వి.ఆర్.ఓలకు ప్రజలు ఎదుర్కొంటున్న భూ రికార్డు, పాస్బుక్, సర్వే సమస్యలను ప్రాధాన్యంగా పరిష్కరించమని ఆదేశించారు. ప్రతి గ్రామంలో భూ సమస్యలపై నెలకు ఒకసారి ప్రత్యేక శిబిరాలు నిర్వహించి నివేదిక ఇవ్వాలి అని సూచించారు. బాపట్ల నియోజకవర్గ అభివ ృద్ధి దిశగా రూపొందించిన విజన్ యాక్షన్ ప్లాన్ ప్రకారం శాఖలు అనుసరించాల్సిన కార్యాచరణపై మార్గదర్శకాలు ఇచ్చారు. ప్రతి విభాగం తమ పనిని సమయానికి పూర్తి చేస్తేనే బాపట్ల సమగ్ర అభివ ృద్ధి సాధ్యం అని ఆయన పేర్కొన్నారు.సమావేశంలో అధికారులు సూచనలు స్వీకరించి, నిరీ?త గడువుల్లో పనులు పూర్తి చేస్తామని ఎమ్మెల్యే కి హామీ ఇచ్చారు.

# లయోలా డిగ్రీ కాలేజ్, పులివెందులలో "పోలీస్ కళా-జాగృతి బృందం" నాటక ప్రదర్శన




**డిసెంబర్ 9 డాక్టర్ ప్రతాప్ ప్రజా జ్యోతి కడప స్టాఫ్ రిపోర్టర్:** జిల్లా ఎస్పీ నచికేత్ విశ్వనాథ్ ఐ.పి.ఎస్ ఆదేశాల మేరకు మంగళవారం సాయంత్రం లయోలా డిగ్రీ కాలేజ్ పులివెందులలో "పోలీస్ కళా-జాగ ృతి బ ృందం" ఇన్చార్జ్ జి.నరసరామ్ వారి టీమ్ చే 'ఓయువతా... మేలుకో'' నాటక ప్రదర్శన ద్వారా విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పులివెందుల ఏ.ఎస్.ఐ వర్మ మాట్లాడుతూ నేటి సమాజంలో యువత "డ్రగ్స్"కు దూరంగా ఉండి భవిష్యత్తును కాపాడుకోవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా వుంటూ మీ తల్లిదండ్రులు మీపై పెట్టుకున్న ఆశలను నేరవేర్చాలని హితువు పలికారు. మత్తు పదార్థాలు వాడిన, అమ్మిన, ఆశ్రయం కల్పించిన దానికి తగిన శిక్షలు గురించి తెలియజేశారు. మత్తు పదార్థాల ఆచూకీ తెలిసిన వెంటనే టోల్ ఫ్రీ నంబర్ 1972కి కాల్ చేసి తెలియజేయాలన్నారు. కాలేజ్ ప్రిన్సిపాల్ జోజిరెడ్డి మాట్లాడుతూ మత్తు పదార్థాల వాడకం వల్ల ప్రజలకు వచ్చే ఆరోగ్య సమస్యలు, సమాజంలోని రుగ్మతలు వాటివలన కలిగే అనర్థాల గురించి వివరించారు. అలాగే నార్కోటిక్స్ ఏ.ఎస్.ఐ. మల్లయ్య మాట్లాడుతూ "యువతా మేలుకో-మత్తు నుండి తేరుకో, డ్రగ్స్ వద్దు- జీవితం ముద్దు, మత్తు పదార్థాలకు దూరంగా ఉందాం- భవిష్యత్తును కాపాడుకుందాం అని నినాదాలు చేయించారు."పోలీసు కళా-జాగ ృతి బ ృందం" ప్రదర్శన విద్యార్థులను విశేషంగా అలరించింది. ఈకార్యక్రమంలో ఎస్బి హెచ్సి మస్తాన్, బ ృంద సభ్యులు సుశీల, మేషక్ బాబు, ఉదయ్ కుమార్, శ్రీరామ్ కుమార్, మధుసూదన్, కరుణాకర్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ వన చిన్నప్ప, అధ్యాపకులు సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికలకు, సిద్ధం అవుతున్నాం

## వైసీపీ రచ్చబండ కార్యక్రమంలో

## - మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లె రఘు రామిరెడ్డి



**దువ్వూరు,డిసెంబరు 09 (ప్రజా జ్యోతి )** దువ్వూరు మండల కేంద్రంలో మంగళవారం సివివి కళ్యాణ మండపంలో మాజీ శాసన సభ్యులు శెట్టిపల్లె రఘు రామిరెడ్డి రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతు రాబోయే ఎన్నికలకు సిద్ధం అవుతున్నామని,ప్రతి గ్రామంలో కార్యకర్తలతో కమిటీల ఏర్పాటుకు కసరత్తు చేస్తున్నామని,గత వైసిపి ప్రభుత్వంలో పూర్తిస్థాయిలో వైసిపి కార్యకర్తలకు న్యాయం చేయలేకపోయామని,ఈ మూడేళ్లు పార్టీ కోసం పనిచేసిన వారికే ప్రాధాన్యత ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ కానాల జయచంద్ర రెడ్డి, వైసీపీ మండల కన్వీనర్ ఇరంగం రెడ్డి శంకర్ రెడ్డి మరియు వైసీపీ మండల నాయకులు,కా ర్యకర్తలు,అభిమానులు,ప్రజలు పాల్గొన్నారు.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com